




తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ

fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

22-5-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 111, పేజీలు : 12 వెల : 6.50






స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి కేవలం 6 పోర్టులు కడితే, ఆంధ్రప్రదేశ్ చరిత్రలో నవశకానికి నాంది పలుకుతూ అధికారంలోకి వచ్చిన కేవలం 4 ఏళ్లలోపే 4 క్రొత్త పోర్టుల నిర్మాణానికి శ్రీకారం చుట్టిన జగనన్న ప్రభుత్వం..

ఇప్పటికే రామాయపట్నంలో శరవేగంగా జరుగుతున్న పనులు..

మూలపేట పోర్టు పనులు కూడా ఇప్పటికే ప్రారంభం.. చురుగ్గా సాగుతున్న కాకినాడ గేట్‌వే పోర్టు పనులు..

మరి **నేడు** బందరు ప్రజల చిరకాల వాంఛను నెరవేరుస్తూ..

# మచిలీపట్నం పోర్టు

## నిర్మాణ పనుల ప్రారంభోత్సవం..

## .. ఇక మారనున్న కృష్ణా జిల్లా ముఖచిత్రం

పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో రూ. 5,156 కోట్ల వ్యయంతో చేపట్టనున్న మచిలీపట్నం పోర్టు నిర్మాణ పనులను కృష్ణా జిల్లా మచిలీపట్నం మండలం మంగినపూడిలో **నేడు** ప్రారంభించనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ.వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి..




### మచిలీపట్నం పోర్టు నేపథ్యం..

- తూర్పుతీరంలో ఆంగ్లేయులతో పాటు డచ్, పోర్చుగీస్ వారికి సైతం వ్యాపార కేంద్రంగా విలసిల్లిన మచిలీపట్నం..
- జగనన్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదే పోర్టు నిర్మాణానికి 4 ఫిబ్రవరి, 2020న మచిలీపట్నం పోర్టు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ పేరుతో ప్రత్యేక సంస్థ ఏర్పాటు.. రూ. 5,156 కోట్లతో పోర్టు నిర్మాణానికి పరిపాలన అనుమతుల మంజూరు..
- 28 ఫిబ్రవరి, 2023 న పోర్టు నిర్మాణానికి కీలకమైన పర్యావరణ అనుమతులు, 13 ఏప్రిల్, 2023న కాలుష్య నియంత్రణ మండలి అనుమతులు మంజూరు.. 2023 మార్చి నెలలో భూసేకరణ పూర్తి.. 22 మే, 2023న పోర్టు నిర్మాణ పనుల ప్రారంభం..

### మచిలీపట్నం పోర్టు విశేషాలు..

- భూ సేకరణ, ఇతర పోర్టు అనుబంధ పనులతో కలిపి మొత్తం ప్రాజెక్టు వ్యయం రూ. 5,155.73 కోట్లు..
- వార్షిక సామర్థ్యం - 35.12 మిలియన్ టన్నులు..
- బెర్తుల సంఖ్య - 4
- భూ సేకరణ - 1,923 ఎకరాలు..
- ఎన్‌హెచ్ -216 ను అనుసంధానం చేస్తూ 6.5 కి.మీ నాలుగు లేన్ల రహదారి..
- పెడన రైల్వే స్టేషన్ నుండి పోర్టు వరకు 7.5 కి.మీ రైల్వే లైన్ నిర్మాణం..
- బందరు కెనాల్ నుండి 11 కి.మీ పైపు లైన్ ద్వారా 0.5 MLD (మిలియన్ లీటర్స్ పర్ డే) నీటి సరఫరా..
- పెడన 220 KV సబ్ స్టేషన్ నుండి 15 MVA (మెగా వోల్ట్ యాంప్) విద్యుత్ సరఫరా..

### మారనున్న సముద్ర తీర ప్రాంత ముఖచిత్రం..

- పటిష్టమైన మారిటైమ్ మౌలిక సదుపాయాలు.. 974 కి.మీల తీరంతో దేశంలోనే 2వ అతిపెద్ద సముద్ర తీరం గల రాష్ట్రం.. ఇప్పటికే ఉన్న 6 పోర్టులు, కొత్తగా నిర్మిస్తున్న 4 పోర్టులతో ఆగ్నేయాసియాకు ముఖ ద్వారంగా ఆంధ్రప్రదేశ్..
- ఇప్పటికే ఉన్న విశాఖపట్నం మేజర్ పోర్టు, 5 నాన్ మేజర్ పోర్టుల ద్వారా ఏటా 320 మిలియన్ టన్నుల వార్షిక సామర్థ్యంతో కార్గో రవాణా సదుపాయాలు.. కొత్తగా నిర్మిస్తున్న పోర్టుల ద్వారా 2025-26 నాటికి అదనంగా మరో 110 మిలియన్ టన్నుల రవాణా సామర్థ్యం అందుబాటులోకి..
- పారిశ్రామికాభివృద్ధి, వాణిజ్య కార్యకలాపాలకు ఊతమిచ్చేలా కొత్తగా నిర్మిస్తున్న మచిలీపట్నం పోర్టు సమీపంలో పోర్టు ఆధారిత పరిశ్రమల ఏర్పాటుకు 4,000 ఎకరాల సాల్ట్ భూముల గుర్తింపు..
- తీర ప్రాంతం మరియు పోర్టు పరిసర ప్రాంతాల పారిశ్రామికీకరణ దిశగా అడుగులు.. పోర్టు అనుసంధానిత లాజిస్టిక్స్ ఏర్పాటు ద్వారా రైతులు వ్యవసాయ ఉత్పత్తులను ఎగుమతి చేసుకునే సౌలభ్యం..
- మత్స్యకారులకు లబ్ధి చేకూర్చే విధంగా ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలతో 10 ఫిషింగ్ హార్బర్లు, 6 ఫిష్ ల్యాండింగ్ సెంటర్ల నిర్మాణం.. ప్రతి 50 కి.మీ.ల పొడవునా ఒక పోర్టు లేక ఒక ఫిషింగ్ హార్బర్ ఏర్పాటు దిశగా అడుగులు..
- 2035 నాటికి రాష్ట్రంలో 20 బిలియన్ డాలర్లకు చేరనున్న **"బ్లూ ఎకానమీ"**..
- దేశంలోని అతి పెద్ద పోర్టుల్లో ఒకటిగా రాష్ట్ర ఆర్థికాభివృద్ధిలో కీలకంగా మారనున్న మచిలీపట్నం పోర్టు..

**సుదీర్ఘ తీర ప్రాంతం కలిగిన రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి కోసం, పోర్టు ఆధారిత అభివృద్ధికి పెద్ద పీట వేస్తూ ఇప్పటికే ఉన్న 6 పోర్టులతో పాటు కేవలం 4 ఏళ్లలోనే మరో 4 పోర్టుల నిర్మాణానికి శ్రీకారం చుట్టిన జగనన్న ప్రభుత్వం..**

రాష్ట్రానికి ప్రకృతి ప్రసాదించిన అతి పెద్ద సముద్ర తీర ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు సమగ్ర ప్రణాళికతో ముందుకెళ్తున్న జగనన్న ప్రభుత్వం...

శ్రీ. గుడివాడ అమర్ నాథ్,
పరిశ్రమలు, మౌలిక వసతులు, పెట్టుబడులు, వాణిజ్యం మరియు ఐటీ శాఖా మాత్యులు

Note: రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ.వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి 22 మే, 2023 నాడు ఉదయం 9 గం.లకు కృష్ణా జిల్లా మచిలీపట్నం మండలం మంగినపూడిలో "మచిలీపట్నం పోర్టు నిర్మాణ పనులను" ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రముఖ న్యూస్ ఛానళ్లలో లైవ్ లో వీక్షించవచ్చు.

జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం



హిరోషిమా జి-7 సదస్సులో అమెరికా అధ్యక్షుడు జోబైడెన్‌తో ప్రధాని మోడీ భేటీ దృశ్యం

# చిక్కులే తెస్తోంది!

ఎన్నడూ చూడని విధంగా టికెట్లకోసం ఇంత డిమాండ్ ఏర్పడిందని, ప్రధాని మోడీకి ఉన్న ప్రతిష్టను ఈ సంఘటన స్పష్టంచేసిందన్నారు. వీరందరికీ టిక్కెట్లు తాము సమకూర్చలేమని, మోడీ పాల్గొనే కార్యక్రమం ఆస్ట్రేలియా సిఇఒలు, బిజినెస్ లీడర్లతో ముఖాముఖి ఉంటుందని, భారతీయ సంతతికి చెందినప్రముఖులు పౌరులతో సిడ్నీలో మంగళవారం పాల్గొంటారు. ఈవేదిక సామర్థ్యం మొత్తం 20 వేలు మాత్రమే అయితే తమకు 90వేలకుపైగా టికెట్లు కావాలని రిక్వెస్టులు వచ్చాయని స్పష్టంచేసారు. ఇప్పటికే టికెట్లు కావాలన్న విజ్ఞప్తులు అందుతూనే ఉన్నాయన్నారు. తన భారతీపర్యటనలో గుజరాత్‌లోని నరేంద్రమోడీ ఈస్టేడియంకు తానుపాల్గొన్న కార్యక్రమానికి 90వేలమందికిపైగా హాజరు అయ్యారని భారతీ యుల అభిమానానికి ఇదొ నిదర్శనం అన్నారు. అలాగే అక్కడే ఉన్న జోబైడెన్ మాట్లాడుతూ మీతో నాకు పెద్ద సమస్య వచ్చిపడిందని ఛలోక్తి విసురుతూ మీ ఆటోగ్రాఫ్ నేనుకూడా తీసుకో వాల్సిందే అంటూ చమత్కరించారు. వచ్చేనెలలో జోబైడెన్, జిల్‌బైడెన్ దంపతులు ఆధ్వర్యంలో అమెరికా శ్వేతసౌధంలో ప్రధానిమోడీకి అధికారిక విందును ఏర్పాటుచేసారు. దేశంలోప్రతి ఒక్కరు హాజరుకావాలని మిమ్మల్ని చూడాలని తపిస్తున్నారు. అంతమందికి తాను టికెట్లు ఏర్పాటు చేయలేను. సినిమా స్టార్లనుంచి బంధువుల వరకూ ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ఉవ్విళ్లూరుతున్నారు. మీరు బాగా పాపులర్‌నేత అయిపోయారు అంటూ అమెరికా అధ్యక్షుడు బైడెన్ మోడీని ప్రశంసించారు. ప్రధానిగారు మీరు ప్రతి అంశంపైనా మీ ప్రభావంచూపించారు. క్వాడ్‌లో మనం చేస్తున్న కృషితోపాటు వాతావరణ మార్పులపైనా మార్పులుతెచ్చారు. ఇండోపసిఫిక్‌లో మీప్రభావం కనిపించింది. మీధోరణి, మీ విధానంలో ఒక విభిన్నశైలి ఉంది అని బైడెన్ మోడీని ప్రశంసించారు. జపాన్ పర్యటనను ముగించుకున్న ప్రధానిమోడీ పపువా న్యూగినియాచేరుకున్నారు. అక్కడ ప్రధాని జేమ్స్ మరాపే ఎయిర్‌పోర్ట్‌లో స్వాగతం పలికారు. సాధారణంగా సూర్యాస్తమయం తర్వాత ఏ విదేశీ నేతకు అధికారిక స్వాగతం చెప్పరు. కానీ మోడీకి వాటన్నింటినీ పక్కనపెట్టి దేశప్రధాని వస్తున్నారు. పపువా న్యూగునియాలో ప్రధాని 14 దేశాల ప్రతినిధులతో జరిగే సదస్సులో పాల్గొంటారు. ఫోరమ్‌ఫర్ ఇండియ ఆసిఫిక్ ఐలాండ్స్ కోఆపరేషన్(ఫిపిక్) సదస్సులో ప్రధాని కీలక ప్రసంగంచేస్తారు. పోర్ట్ మోర్స్‌బీలో ఈ సదస్సు జరుగుతుంది. ఈ సదస్సు సందర్భంగానే 14 దేశాధినేతలు ఒకేసారి కలుసుకునే అవకాశం ఏర్పడుతోంది. ప్రధానిమోడీచేసే ప్రతి విదేశీ పర్య టనలోనూ భారతీయ సంస్కృతి ప్రతిబింబించేలా చూసుకుంటారు. జపాన్‌పర్యటన సందర్భంగా హిరోషిమాలో మహాత్మాగాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించిన మోడీ పపువన్యూగునియాలో తిరుక్కురల్ అనే తమిళభాషను అక్కడి స్థానిక భాష టాక్‌పిసిన్‌లో తర్జుమాచేసిన పుస్తకాన్ని ఆవిష్కరిస్తారు. ఇక మోడీ మంగళవారం పాల్గొనే సిడ్నీలోని పారామాట్టా సబర్బ్‌ను అధికారికంగానే ఆస్ట్రేలియ ప్రభుత్వం లిటిల్ ఇండియాగా నామకరణంచేసింది.

# ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి చర్యలు

క్రమం తప్పకుండా సమీక్ష జరుగాల్సివుండగా 2013 తరువాత కాలంలో రాష్ట్రంలో ఎస్సీ,ఎస్టీల అభ్యున్నత,వారి హక్కులకు సంబంధించి ఎస్సీ,ఎస్టీలపై వేధింపుల నిరోధక చట్టం అమలుపై రాష్ట్ర స్థాయి హైపవర్ విజిలెన్స్,మానిటరింగ్ కమిటీ సమావేశం జరుగని విషయాన్ని ప్రస్తావిస్తూ మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఈ సమావేశాన్ని నిర్వహించామన్నారు. గత ప్రభుత్వం చట్టం అమలులో గత ప్రభుత్వం దృష్టి పెట్టకపోగా,అత్యంత దుర్మార్గంగా వ్యవహరించిందన్నారు. ఉన్నత స్థాయిలో ఎన్నడు ఎస్సీ,ఎస్టీల సంక్షేమంపైన దృష్టి పెట్టలేదన్నారు.మన ప్రభుత్వం ఆ శోచనీయ పరిస్థితులు లేకుండా తీసుకుంటున్న చర్యలు మంచిఫలితాలను ఇచ్చిందన్నారు.ఇప్పుడు మనం ప్రత్యేక దృష్టి పెడుతున్నామన్నారు. మనం ప్రతి ఏటా తప్పని సరిగా హైపవర్, విజిలెన్స్, మానిటరింగ్ సమావేశాన్ని నిర్వహిస్తామన్నారు.ఆ విధంగా మనం ప్రతి ఏటా పరిస్థితులను సమీక్షించుకుందామన్నామన్నారు,ఎస్సీ,ఎస్టీ చట్టం కింద నమోదైన కేసుల్లో దర్యాప్తు ప్రగతిపై ఎప్పటికప్పుడు సమీక్ష చేయాలని సిఐడీలోని ఎస్సీ,ఎస్టీ యాక్ట్ పరిధిలోని కేసుల దర్యాప్తు ఏంటి స్పందించి చర్యలు తీసుకుంటున్నామన్నారు.దర్యాప్తుకు సంబంధించి ఎస్‌ఒపి పంపాలన్నారు. దర్యాప్తులో ఈ ప్రక్రియను అనుసరిస్తున్నారా,లేదా అన్నదానిపై సమీక్ష చేయాల్సివుందన్నారు.లోటు పాట్లును మూడు నెలల్లో సరిదిద్దుకుంటూ ముందుకు వెళ్లాలన్నారు. అణగారిన వర్గాలకు పోలీసులు దగ్గరయ్యే విధంగా చర్యలు ఉండాలన్నారు. ఇప్పటికే గ్రామ సచివాలయాలను వారంలో ఒక సారి కలెక్టర్లు సందర్శించడాన్ని తప్పని సరి చేసామన్నారు.ఇకపై వారానికి ఒక సారి జిల్లా కలెక్టరు, జిల్లా ఎస్పీలు కలిసి ఎస్సీ,ఎస్సీ కాలనీల్లోకి వెళ్లాలన్నారు. తద్వారా పోలీసులు అణగారిన వర్గాల సమస్యలను అర్ధం చేసుకోవడంతో పాటు వారికి దగ్గరవుతారన్నారు. ఎస్సీ,ఎస్టీ కేసుల్లో అత్యాచారాలు,హత్యకు గురైన కుటుంబాలకు ఉద్యోగావకాశాలు,రూ.10లక్షల వరకు నష్ట పరిహారం అందిస్తామన్నారు.జిల్లా స్థాయిలో హైపవర్ విజిలెన్స్,మానిటరింగ్ కమిటీలు మూడు నెలలకు ఒకసారి సమావేశం కావాలన్నారు.ఎస్సీ,ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం పరిధిలో కేసులపై జరిగే సమీక్షలో పాల్గొనాలన్నారు.ఎస్సీ,ఎస్టీ చట్టం అమలుకు సంబంధించి కమిటీలో ఉన్న సభ్యులు తమ సలహాలు,సూచనలపై తీసుకోవాల్సిన చర్యలపై అధికారులు మేధోమథనం చేయాలన్నారు.తదుపరి దీనిపై కార్యచరణకు దిగాలన్నారు.దళితుల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.36,605 కోట్లు వ్యయం చేసినట్లు సీఎం తెలిపారు.ప్రకాశం,కృష్ణజిల్లాల్లో లిడ్‌క్యాప్, పాదరక్షల తయారీ యూనిట్లలో ఆసక్తి కలిగిన ఎస్సీ నిరుద్యోగ యువతకు అవకాశం కల్పించేటట్లు సీఎం స్పష్టం చేసారు.ఎస్సీ నిరుద్యోగులకు బ్యాంకింగ్ ఉద్యోగాల కోసం తిరుపతి, సివిల్ సర్వీసులకు వెళ్ళే వారి కోసం విశాఖలో, గ్రూప్-1,గ్రూప్-2 ఉద్యోగాల కోసం విజయవాడలోను శిక్షణ ఇస్తున్నట్లు వివరించారు.ప్రభుత్వం ఎస్సీ,ఎస్టీ వర్గాలకు అందిస్తున్న సహకారానికి సంబంధించిన ప్రతి దళిత,ఆదివాసీ లబ్ధిదారునికి తెలియచేయాలన్న సీఎం ఆదేశాలను అనుగుణంగా ప్రభుత్వం చర్యలు చేపడుతుంది.దళిత,ఆదివాసీ వర్గాలకు వ్యతిరేకంగా నేరాలకు పాల్పడే వారెవ్వరైనప్పటికీ ఉపేక్షించేది లేదని తెల్చిచెప్పారు.ఎస్టీ,ఎస్సీ చట్టానికి సంబంధించి రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా పోలీసుశాఖ కఠిన నిర్ణయాలు తీసుకుందన్నారు.తప్పుచేసిన వారు తమ వారైనా సరే.సంబంధిత పోలీసు అధికారులపై ఆ శాఖ అత్యంత కఠినంగా చర్యలు తీసుకుందన్నారు.అణగారిన వర్గాలు పోలీసులు దగ్గరయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అధికారులతో కమిటీ సభ్యులు సమావేశమై,వీటిపై మరోసారిచర్చించాలన్నారు. ప్రత్యేక కోర్టులపైనా,ప్రత్యేకంగా న్యాయవాదుల నియామకం పైనా, బాధితులకు అందాల్సిన సహాయంపైన దృష్టి పెట్టాలన్నారు.అణగారిన వర్గాలకు మంచి జరగాలన్నారు. ఎస్సీ,ఎస్టీ వర్గాలకు చెందిన విద్యార్థులకు ఉన్నత విద్యావకాశాల్లో కీలక ప్రాధాన్యతను ఇస్తున్నారు.

# పడకేసిన పారిశుద్ధ్యం!

వేతనాలు చెల్లిస్తున్నారు. మిగిలిన వారిని ఇంజనీరింగ్ విభాగంలో వర్క్ ఇన్స్‌పెక్టర్లు, పార్కుల్లో కాపలా దారులుగా, పాఠశాలల్లో అటెండర్లుగా నియమించారు. అధికారులు, ప్రజాప్రతినిధుల ఇళ్లలో పనులకు కొందరు కార్యాలయంలో రెవెన్యూ, శానిటరీ, టౌన్‌ప్లానింగ్ విభాగాల్లో సహాయకులుగా కొందరు, అధికారులు ఏర్పాటు చేసుకున్న అద్దె వాహనాలకు డ్రైవర్లుగా మరికొందరు ఉంటూ అసలు పనుల జోలికే వెళ్లడం లేదు. విధులకు హాజరయ్యే కార్మికుల మస్టర్‌లో కూడా మతలబుచేసి రానివారికి హాజరు వేసి ఆ డబ్బులను పర్యవేక్షకులు జేబుల్లో వేసుకుంటున్నా రనే ప్రచారం జరుగుతుంది. ఇటీవల రిగిన కౌన్సిల్ సమావేశంలో కార్పొరేటర్లు, పారిశుధ్య పనులపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అంతకు ముందు సమావేశంలో ఏ కార్మికుడు ఎక్కడ పనిచేస్తున్నాడో వివరాలు చెప్పాలని కోరినా అధికారులు సమాచారం బహిరంగ పరచడంలేదు. ఉన్నవారి చేత సక్రమంగా పనులు చేయించకుండా ప్రతిపాదించడం విశేషం. పోస్టుల నియామకంలో డబ్బులు చేతులు మారుతున్నాయనే విమర్శలున్నాయి.



రాజీవ్‌గాంధీ 32వ వర్ధంతి సందర్భంగా ఢిల్లీలోని వీర్‌భూమి వద్ద నివాళులర్పిస్తున్న సోనియా గాంధీ

# హెచ్‌యుటి భారీ కుట్ర!

మారణహోమానికి పాల్పడిన ఐసిస్ తరహాలో దేశంలోని అనేకచోట్ల ముఖ్యంగా హైదరాబాద్‌లో వరుస పేలుళ్లకు పాల్పడేందుకు కుట్ర పన్నిన విషయాన్ని వెలుగులోకి తెచ్చారు. కాగా హెచ్‌యుటి ఉగ్రవాద కుట్రలో మలేషియాకు పారిపోయిన ముంబాయికి చెందిన కరుడుగట్టిన ఛాందసవాదిని, పలు ఉగ్ర కేసుల్లో నిందితుడుగా వున్న జాకీర్ నాయక్ వ్యవహారం పైనా మధ్యప్రదేశ్ ఎటిఎస్, తెలంగాణ సిట్ సెల్ విచారణ చేపట్టింది. హిందూ మతం నుంచి ముస్లిం లోకి మారి తన పేరును సలీంగా మార్చుకున్న తన కుమారుడు వైద్య అలియాస్ సలీం, కోడలు గురించి అతని తండ్రి ముంబాయిలో మీడియాకు వెల్లడించిన విషయాలను ఈ సందర్భంగా ఇరు రాష్ట్రాల పోలీసులు పరిశీలించసాగారు. తన కుమారుడు, కోడలు జన్మతా హిందువులు అయినా 2013లోనే మత మార్పిడి ద్వారా ముస్లింలుగా మారారని, తాను ఎంత చెప్పినా వినకపోవడంతో ఇద్దరిని ఇంటి నుంచి గెంటి వేశానని సలీం తండ్రి చెప్పడం సంచలనం రేపింది.

# రాజధానిపేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారం

## అమరావతిలో వేలకోట్లు వెనకేసుకున్న ఘనత టిడిపిదే : మంత్రి ఆదిమూలపు

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు:** రాష్ట్రాన్ని కబళించ టానికి పచ్చరాబందులు వస్తున్నాయని, వాటి వలన ప్రజలకు నష్టం వాటిల్లుతుందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్రపురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. ఆదివారం యర్రగొండపాలెం మండలంలోని గుర్రపుశాల పంచాయతీ గంగుపల్లి గ్రామంలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయనపాల్గొని ప్రతిగడపకు వెళ్ళి వైఎస్సార్సీ ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి వ్యక్తిగతంగా తమ కుటుంబానికి చేకూరిన లబ్ధిగురించి ఆయన వివరించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తుండంతో టిడిపి అధినేత చంద్రబాబు, ఆయన తనయుడు లోకేష్, బాబు దత్తపుత్రుడు పవన్‌కల్యాణ్ రాష్ట్రంపై పడ్డారని జగనన్నపై అనవసరపు ఆరోపణలు చేసుకుంటూ తిరుగుతున్నారని, వీరికి తోడుగా కొన్ని పత్రికలు, మీడియా ప్రభుత్వంపై అబద్ధపు రాతలు వ్రాసుకుంటూ ప్రచారం చేస్తున్నాయని ఆయన అన్నారు. రాష్ట్రం కొత్తగా ఏర్పడిన తరుణంలో 2014లో వచ్చిన ఎన్నికల్లో ఎన్నో వాగ్దానాలు చేసి ప్రజలను నమ్మించారని, అధికారంలోకి వచ్చిన తరువాత తెలుగుదేశంపార్టీ నాయకులు తాము చేసిన వాగ్దానాలను విస్మరించి రాష్ట్రాన్ని దోచుకున్నారని ఆయన విమర్శించారు. అమరావతిని బూచిగా చూపించి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసి వేలకోట్లు వెనకేసుకున్నారన్నారు. ఆ తరువాత మరోసారి గద్దె ఎక్కేందుకు ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో అక్కా,చెల్లెమ్మలకు పసుపు కుంకుమ పథకం ప్రవేశపెట్టి మొండిచేయి చూపారని, టీడీపీ గమనించి రాష్ట్ర ప్రజలు 2019లో జరిగిన ఎన్నికల్లో టీడీపీని అడ్రస్ లేకుండా చేశారన్నారు. అందుకే వైఎస్‌ఆర్ కాంగ్రెస్‌పార్టీని భారీ మెజార్టీతో గెలిపించారని ఆయన అన్నారు. రాష్ట్రంలో సుదూర పాదయాత్ర చేసిన జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు చేసిన వాగ్దానాలు ఆయన అధికారంలోకి వచ్చిన 6నెలల్లోనే 90శాతం అమలు చేశారని ఆయన అన్నారు. అనంతరం విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన గుర్రపుశాల పంచాయతీ కార్యదర్శి ఎలక శ్రీనును సస్పెండ్ చేయాలని మార్కాపురం సబ్ కలెక్టర్ సేథు మాదవన్‌ను ఆదేశించారు. అంతే కాకుండా 14మంది వాలంటీర్లు ఉండగా కేవలం 7మంది మాత్రమే కార్యక్రమానికి హాజరు కావడంపై ఆయన మండిపడ్డారు.

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:21/05/23

DAY - SINGAM SERIES Dr No:187
1st Prize Rs.100000/- 972381
2nd Prize Rs.7000/- 32896
3rd Prize Rs.3500/-
09867 37444 57731 62837 78688
83896 86525 89952 95894 98576
4th Prize Rs.200/-
1551 2137 2745 5257 7671 8007 8185
9394 9671 9850
5th Prize Rs.100/-
0657 2223 2545 3625 4040 5145 5391
6094 6743 7306
6th Prize Rs.50/-
0181 1603 3303 5022 5972 7387 8951
0211 1724 3442 5113 6108 7433 9129
0383 1758 3463 5247 6155 7458 9188
0426 1936 3725 5316 6156 7463 9235
0726 1947 3740 5331 6387 7470 9247
0744 2047 3802 5343 6473 7545 9531
0782 2090 3925 5384 6517 7996 9602
0803 2155 4004 5421 6526 8064 9638
0852 2163 4304 5486 6748 8085 9708
0909 2495 4486 5525 6842 8141 9936
0927 2556 4618 5643 6857 8365
1035 2796 4709 5698 6973 8562
1332 2858 4844 5783 7001 8596
1379 3052 4946 5931 7196 8899
1446 3060 4987 5948 7206 8913

DAY - KUIL SERIES Dr No:187
1st Prize Rs.100000/- 897573
2nd Prize Rs.7000/- 35293
3rd Prize Rs.3500/-
16616 36204 45222 62359 62518
73477 74037 86040 95072 95662
4th Prize Rs.200/-
3163 4174 4322 5171 6726 7079 7485
8150 9218 9250
5th Prize Rs.100/-
2059 2442 3256 6383 6781 6836 7036
7481 9287 9301
6th Prize Rs.50/-
0267 1663 3192 4251 6226 7585 9008
0270 2014 3243 4349 6312 7661 9139
0535 2025 3315 4351 6542 7669 9256
0669 2182 3375 4433 6741 7710 9283
0793 2187 3386 4481 6742 7934 9557
0973 2279 3438 4740 6752 7991 9576
1111 2446 3471 4768 6978 8242 9628
1184 2465 3609 5011 7001 8287 9766
1230 2534 3635 5105 7074 8647 9859
1240 2736 3665 5285 7304 8699 9880
1292 2829 3673 5346 7333 8763
1428 2851 3839 5431 7338 8863
1438 3017 3968 5844 7401 8891
1624 3026 3971 6091 7432 8944
1628 3049 3983 6176 7448 8969

ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:21/05/23

DAY - ROSA SERIES Dr No:187
1st Prize Rs.100000/- 528685
2nd Prize Rs.7000/- 28866
3rd Prize Rs.3500/-
09300 09892 35939 37871 76470
82906 86699 87254 90537 98222
4th Prize Rs.200/-
1387 4961 5340 5552 6127 7548 7694
8024 9802 9829
5th Prize Rs.100/-
0455 2642 3571 3619 3789 3856 4824
4830 4928 7771
6th Prize Rs.50/-
0230 0992 2854 4510 5911 7362 9402
0250 1175 2877 4529 6360 7414 9430
0287 1227 3178 4538 6473 7425 9449
0290 1239 3195 4656 6527 7948 9616
0301 1373 3226 4787 6537 8076 9625
0405 1461 3474 5037 6649 8235 9691
0431 1471 3511 5098 6661 8313 9767
0506 1480 3645 5188 6901 8398 9855
0605 1711 3706 5290 7000 8605 9947
0650 1776 3743 5311 7001 8632 9965
0662 1797 3837 5323 7104 8639
0794 1833 3912 5505 7126 8983
0809 2123 4164 5627 7140 8993
0931 2460 4396 5645 7158 9102
0953 2501 4401 5687 7246 9199

DAY - DEAR SERIES Dr No:187
1st Prize Rs.100000/- 177926
2nd Prize Rs.7000/- 66117
3rd Prize Rs.3500/-
05157 19064 35290 59066 59068
59623 87598 93689 95196 99557
4th Prize Rs.200/-
0126 2214 4698 5740 5860 7388 7923
8766 9278 9819
5th Prize Rs.100/-
0228 0375 2912 2983 3670 7538 7558
7804 9188 9203
6th Prize Rs.50/-
0131 1459 2645 3972 5020 6862 8498
0186 1553 2693 4109 5254 7055 8572
0330 1745 2975 4277 5303 7237 8751
0414 1775 3162 4324 5324 7261 8945
0499 1929 3206 4329 5377 7380 9156
0658 2032 3308 4379 5415 7420 9368
0710 2062 3365 4487 5632 7470 9408
0738 2121 3468 4560 5686 7542 9737
0780 2338 3583 4568 5855 7607 9788
0860 2395 3609 4588 5892 7623 9893
0898 2415 3652 4643 5962 7653
1154 2435 3764 4746 5968 7702
1286 2439 3890 4782 6119 8001
1308 2512 3940 4854 6363 8236
1345 2640 3961 4913 6584 8319

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:21/05/23

DAY - THANGAM SERIES Dr No:187
1st Prize Rs.100000/- 313797
2nd Prize Rs.7000/- 11231
3rd Prize Rs.3500/-
12856 26849 37106 41350 61619
64845 74264 75336 84694 92302
4th Prize Rs.200/-
1225 2321 4063 4168 5057 5514 5652
9329 9332 9749
5th Prize Rs.100/-
1341 3038 4169 4408 4652 5351 6407
6654 6751 7428
6th Prize Rs.50/-
0114 1458 2563 3927 6135 8114 9351
0156 1630 2573 4260 6236 8139 9368
0259 1712 2678 4355 6544 8203 9432
0630 1854 2797 4453 6812 8343 9456
0677 1865 2892 4476 6966 8356 9526
0739 1951 3026 4630 6971 8388 9683
0790 1996 3210 4826 6982 8459 9748
0866 2044 3235 4943 7492 8521 9950
0928 2088 3267 5083 7539 8580 9957
0973 2314 3446 5208 7652 8609 9992
0986 2330 3547 5292 7702 8646
0988 2414 3639 5451 7788 8791
1075 2501 3667 5557 7880 9177
1216 2507 3879 5585 7900 9180
1242 2544 3881 5759 7933 9267

DAY - VAIRAM SERIES Dr No:46
1st Prize Rs.50000/- 827364
2nd Prize Rs.7000/- 71857
3rd Prize Rs.3500/-
20460 24022 41690 43089 44794
45968 71667 87253 87418 93596
4th Prize Rs.200/-
1270 1613 2105 3513 3901 4255 4893
5212 5272 7657
5th Prize Rs.100/-
0736 2052 4477 5551 5701 7539 8199
8636 8732 8924
6th Prize Rs.50/-
0032 1427 2933 5127 6118 7618 9011
0221 1453 2942 5151 6152 7673 9063
0467 1472 3429 5170 6323 7699 9120
0473 1819 3463 5201 6503 7717 9130
0544 1889 3643 5230 6615 7838 9171
0583 1939 3786 5249 6661 7896 9279
0851 1976 3876 5454 6724 8004 9443
0871 2065 3972 5486 6743 8078 9617
0883 2114 4013 5669 6903 8205 9751
0915 2211 4118 5765 6916 8536 9997
0990 2246 4356 5800 7015 8771
1135 2380 4387 5819 7362 8835
1142 2404 4714 5936 7433 8886
1358 2791 4961 6004 7496 8901
1423 2813 5007 6023 7570 8925

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:21/05/23

DAY - NALLANERAM SERIES Dr No:187
1st Prize Rs.50000/- 689285
2nd Prize Rs.7000/- 58207
3rd Prize Rs.3500/-
03990 04090 11224 14148 22242
22691 23614 70118 93676 94309
4th Prize Rs.200/-
0107 0563 1059 1452 4870 5968 7375
8727 8833 9112
5th Prize Rs.100/-
0088 2473 2923 3994 4132 5830 5883
7535 8343 9494
6th Prize Rs.50/-
0082 1316 2948 4502 6094 7300 8779
0104 1384 2993 4843 6154 7320 8831
0204 1445 3117 4903 6237 7322 8949
0301 1472 3182 4924 6279 7355 9020
0338 1814 3428 5055 6415 7625 9035
0373 1887 3443 5344 6500 7693 9417
0483 1979 3641 5366 6627 7964 9444
0486 2114 3646 5497 6712 8057 9866
0534 2123 3718 5523 6810 8133 9890
0592 2340 3739 5602 6961 8215 9892
0702 2523 3755 5664 7065 8401
0788 2575 3916 5695 7082 8415
0880 2748 4011 5861 7225 8427
1104 2788 4089 5870 7234 8614
1278 2935 4348 5981 7261 8656

DAY - MANI SERIES Dr No:46
1st Prize Rs.50000/- 439309
2nd Prize Rs.7000/- 75668
3rd Prize Rs.3500/-
35654 35949 38343 43321 44324
50268 65110 70649 93338 94024
4th Prize Rs.200/-
0218 1401 4534 4711 5646 6240 6319
7289 8638 9688
5th Prize Rs.100/-
1555 2175 3310 4403 5725 6668 8490
9575 9679 9712
6th Prize Rs.50/-
0022 2239 3370 4320 5799 7320 8636
0042 2313 3437 4450 5847 7448 8807
0150 2372 3579 4588 5945 7650 9025
0226 2410 3607 4604 6001 7763 9029
0436 2431 3663 4813 6104 7851 9322
0740 2474 3806 5009 6114 7976 9346
0805 2508 3885 5171 6182 7977 9626
0850 2559 3930 5179 6220 8112 9668
1440 2611 3951 5205 6258 8204 9941
1577 2715 3960 5320 6359 8232 9974
1694 2942 4010 5384 6427 8319
1710 2991 4056 5443 6496 8396
1861 3048 4141 5533 6828 8480
2087 3143 4145 5705 6984 8494
2139 3189 4249 5772 7091 8575

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:21/05/23

DAY - KUMARAN SERIES Dr No:187
1st Prize Rs.50000/- 245744
2nd Prize Rs.7000/- 28903
3rd Prize Rs.3500/-
09862 30860 30898 33897 38660
44691 48028 52047 53257 58223
4th Prize Rs.200/-
1142 2388 3246 4607 4638 4817 4992
5286 7031 9083
5th Prize Rs.100/-
0377 0658 0964 2282 3418 3498 4116
4485 6475 7952
6th Prize Rs.50/-
0191 1556 3103 4743 6085 7061 8818
0199 1621 3108 5349 6164 7077 8884
0339 1656 3143 5395 6215 7170 9017
0356 1997 3191 5464 6220 7258 9073
0584 2070 3548 5474 6271 7335 9299
0794 2091 3647 5494 6486 7410 9368
1001 2239 3676 5549 6487 7650 9575
1016 2311 3922 5567 6520 7756 9690
1068 2506 3941 5603 6528 8158 9824
1084 2546 3995 5678 6608 8336 9948
1196 2553 4036 5681 6662 8460
1229 2922 4383 5743 6727 8463
1342 2937 4573 5794 6752 8515
1347 3052 4622 5987 6795 8564
1406 3092 4681 6038 6896 8578

DAY - VISHNU SERIES Dr No:187
1st Prize Rs.50000/- 147120
2nd Prize Rs.7000/- 64435
3rd Prize Rs.3500/-
07595 08379 16868 28610 34946
50907 54876 72505 95987 97585
4th Prize Rs.200/-
0170 0375 0775 1249 1505 3535 4951
7265 8867 9474
5th Prize Rs.100/-
0673 1908 1987 5117 5424 7292 8508
8530 9046 9262
6th Prize Rs.50/-
0022 1366 3152 4506 5902 7325 8702
0041 1411 3188 4585 5913 7460 8799
0254 1431 3209 4841 6033 7483 8805
0295 1602 3253 5047 6189 7628 8969
0318 1832 3339 5171 6384 7757 9003
0418 1919 3425 5217 6392 7904 9084
0475 2149 3517 5236 6429 7969 9108
0513 2534 3588 5318 6596 7977 9375
0550 2596 3593 5482 6760 7985 9685
0734 2597 3688 5588 6787 8179 9761
0773 2604 3708 5669 6800 8186
0849 2671 3887 5747 6827 8272
0874 2711 4181 5817 7097 8466
1034 2863 4285 5861 7171 8540
1126 3090 4295 5871 7244 8637

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:21/05/23

SWARNALAXMI SERIES Dr No:187
1st Prize Rs.50000/- 281321
2nd Prize Rs.7000/- 79678
3rd Prize Rs.3500/-
13600 24725 35605 46412 57342
57510 68321 79207 81534 92420
4th Prize Rs.200/-
0324 1074 1491 1945 2015 3064 5478
5971 6092 6316
5th Prize Rs.100/-
0447 0795 1820 2631 3503 5770 6043
6840 7610 8589
6th Prize Rs.50/-
0032 1302 3020 4297 5623 7512 8902
0179 1319 3058 4588 5656 7644 8909
0271 1326 3130 4614 5688 7957 9124
0281 1351 3229 4674 5842 7983 9138
0510 1446 3526 4780 5942 8116 9162
0535 1561 3712 4909 6033 8127 9213
0729 1683 3757 4935 6144 8166 9508
0909 1869 3777 5022 6554 8326 9590
0932 2097 3784 5100 6790 8356 9634
0972 2174 3808 5340 6830 8484 9868
0974 2371 3917 5361 6913 8561
1006 2384 4060 5398 7106 8620
1085 2419 4063 5553 7124 8711
1107 2778 4116 5584 7444 8719
1208 2811 4237 5619 7498 8747

DAY - LION SERIES Dr No:46
1st Prize Rs.50000/- 523547
2nd Prize Rs.7000/- 67635
3rd Prize Rs.3500/-
12562 23136 23837 34617 45727
56763 67844 78634 89500 91266
4th Prize Rs.200/-
0516 0897 1120 2830 3814 5149 5659
6652 7524 9068
5th Prize Rs.100/-
0054 0577 0686 2081 2283 3628 4377
5086 6069 6766
6th Prize Rs.50/-
0080 1662 2925 4446 5744 7240 9329
0251 1747 2928 4522 5941 7282 9391
0275 1833 3092 4606 5995 7375 9511
0337 2114 3367 4630 6241 7624 9562
0367 2186 3454 4761 6503 7695 9629
0444 2252 3614 4782 6532 8012 9655
0454 2354 3750 4841 6649 8159 9720
0802 2538 3918 4887 6660 8180 9823
1176 2555 3943 4980 6702 8309 9882
1286 2578 3946 4997 6719 8348 9963
1321 2660 4031 5375 6780 8609
1511 2690 4046 5539 6884 8697
1514 2701 4118 5563 6897 8782
1561 2796 4126 5663 7040 8855
1609 2896 4365 5693 7215 8876

# హైదరాబాద్‌లో ఆదిమానవుని ఆనవాళ్లు

## తాబేలుగుండు కింద కనిపించిన ఆధారాలు

**హైదరాబాద్, మే 21,ప్రభాతవార్త:** సహజసిద్ధంగా ఏర్పడిన అలనాటి అద్భుత శిలాసౌందర్యానికి హైదరాబాద్ పెట్టింది పేరు. నగరంలోని చారిత్రక శిలలకు ఒక్కోదానికి ఒక్కో పేరుటుంది. వాటిని కాపాడుకునేందుకు గత దశాబ్దాలుగా కొందరు కృషి చేస్తున్నారు. అందులో భాగంగానే చరిత్రకారులు శివనాగిరెడ్డి, హరగోపాల్ ఆదివారం జూబ్లీహిల్స్‌ప్రాంతంలోని తాబేలుగుండు ప్రాంతంలో పరిశీలిస్తుండగా రాతియుగపునాటి ఆనవాళ్లు బయటపడ్డాయి. సంపన్నుల ఆవాసాలకు నెలవైన హైదరాబాద్ జూబ్లీహిల్స్ ప్రాంతంలోని బిఎన్ఆర్ హిల్స్‌లో గల తాబేలుగుండు ప్రాంతాన్ని పరిశీలిస్తున్న పురావస్తు శాఖాధికారులకు అక్కడ అనుకోకుండా ఆదిమానవుల కాలంనాటి పనిముట్లు దొరికాయి. ఈతాబేలు గుండు అనేది దాదాపు 20మంది ఆదిమానవులకు తాత్కాలిక ఆవాసంగా ఉపయోగపడి ఉండవచ్చునని చరిత్రకారులు భావిస్తున్నారు. తాబేలు గుండు కింద దొరికిన రాతి గొడ్డళ్లు పాతరాతియుగపు గొడ్డళ్లకంటే ఆధునికంగా ఉన్నాయన్నారు. వీటిలో పెద్దది 12 సెంటీమీటర్ల పొడవు, 7.2 సెంటీమీటర్ల వెడల్పు ఉందని పేర్కొన్నారు. చూడటానికి సాధారణ రాళ్లలాగే కనిపిస్తున్న ఈశిలాయుధాలు కొత్తరాతి యుగాల నాటివని కొత్తరాతియుగపు మానవుల సాంకేతిక నైపుణ్యానికి ఇవి అద్దం పడుతున్నాయన్నారు. ఆదిమానవులు ఆహార సేకరణలో భాగంగా వీటిని గొడ్డళ్లుగా ఉపయోగించి ఉంటారని భావిస్తున్నారు. తాజాగా బయటపడ్డ రాతి ఆయుధాల ఆధారంగా హైదరాబాద్ మహానగరంలో మరిన్ని పరిశోధనలు జరగాల్సి ఉంటుందని పురావస్తుశాఖ అధికారులు పేర్కొంటున్నారు.

# సిఎం జగన్ శంకుస్థాపన

యితే 80వేల టన్నుల బరువుతో వచ్చే భారీ ఓడలు సైతం సురక్షితంగా మచిలీపట్టణం పోర్టుకు రాగలుగుతాయి. బందరు పోర్టుకు ఈనెల22న తపసిగూడెంలో సిఎం జగన్ శంకుస్థాపన చేయనుండటంతో ఈ ప్రాంతంలో సందడి వాతావరణం నెలకుంది. బందరు పోర్టు మచిలీపట్టణం ప్రజల సుదీర్ఘకాల స్వప్నం. గతంలో ఈ పోర్టు నిర్మాణానికి ఆయా ప్రభుత్వాల పరంగా ప్రయత్నాలు జరిగాయి. ముఖ్యంగా దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరెడ్డికి అప్పటి శాసనసభ్యుడు పేర్నినాని పలు పర్యాయాలు చేసిన విజ్ఞప్తి, పోర్టు నిర్మాణానికి ఆ నాటికి వరకు చోటు చేసుకున్న పరిస్థితులను వివరించారు. పోర్టు అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని దివంగత రాజశేఖరరెడ్డి భారీగా నిధులు కేటాయించారు. అంతేకాకుండా 2008 ఏప్రిల్ 23వ తేదిన వైఎస్ శంకుస్థాపన చేసారు. 2009 సెప్టెంబరులో ఆయన ఆకాల మృత్యువాత పడటంతో పోర్టు పనులు ముందుకు సాగలేదు. దివంగత కొణిజేటి రోశయ్య హయాంలో నిర్మాణానికి టెండరు ఖారారు చేసినా అనివార్యకారణాల వలన ఆ పనులు ముందుకు సాగలేదు. ఈ దశలో సిఎం జగన్ పోర్టు నిర్మాణానికి కీలకహామీనిచ్చి సోమవారం శంకుస్థాపన చేస్తున్నారు. 30నెలల్లో నిర్మాణం పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. ఆదివారం పోర్టు శంకుస్థాపన పనులకు పూర్వరంగ చర్యలను మాజీ మంత్రులు పేర్నినాని, కొడాలి నాని, ముఖ్యమంత్రి కార్యనిర్వాహక వ్యవహారాల ఇన్‌చార్జి, ఎంఎల్‌సీ తలశిల రఘురామ్, జిల్లా కలెక్టరు పి.రాజాబాబుతో కలిసి పర్యవేక్షించారు.

# 10 గ్రాములు 70 వేలా!

ఎక్కువగా అత్యధిక విలువలున్న కరెన్సీనోట్లతోనే భద్రపరుచుకుంటారన్నది జగమెరిగిన సత్యం. ఈకోణంనుంచి ఆలోచించే ఆర్థికశాఖ చేపట్టిన బహుళ కసరత్తుల్లోభాగంగా నగదు చెలామణిలో కొరతలు లేకుండా ఆర్బీఐ ఈ చర్యలుచేపడుతోంది. దీనివల్ల లక్షలకోట్లవరకూ మూలుగుతున్న నల్లధనం ఒక్కసారిగా వ్యవస్థలోకి అందుబాటులోకి వస్తుంది. బ్యాంకుల్లో డిపాజిట్లు కూడా పెరిగే ఛాన్స్ ఉంటుంది. వ్యవస్థలో నగదు చెలామణి కొరతలేకుండా ఉండేందుకు ఇదొక మంచి కార్యాచరణగానే ఆర్థికరంగ నిపుణులు చెపుతున్నారు. అయితే సోషల్‌మీడియాలో ఈ మార్పిడిపై పలు రకాలుగా రావడంతో ఎస్‌బిఐ స్పందించింది. రెండువేల నోట్లను ఒకరోజు 20వేలకు మించకుండా డిపాజిట్‌చేసుకోవచ్చు. ఎలాంటి రిక్విజిషన్ ఫారాలు, ఆధార్ వంటి గుర్తింపుకార్డులు కూడా అవసరం లేదు. బ్యాంకర్లు కూడా వీటిపై విస్తృత ప్రచారంచేయాల్సిన అవసరం ఎంతో ఉంది. ఎస్‌బిఐ ఈదిశగా ముందు అవగాహన పెంచే కార్యక్రమం చేపట్టడంవల్ల కస్టమర్లలో కొంతమేర ఆందోళన తగ్గింది. నోట్ల చెలామణి కూడా చేసుకోవచ్చు. అయితే అది సెప్టెంబరు 30వరకే అమలులో ఉంటుంది. ఆ తర్వాత ఇక 2000 నోట్లు మార్కెట్‌లో ఎక్కడా కనిపించవు. ఇపుడు కరెన్సీ నోట్ల ఉపసంహారణ వల్ల చెలామణి ఉన్న నోట్లలో 89శాతం కరెన్సీ చివరిదశకు వస్తోంది. 2016 నుంచి ఇప్పటివరకూ నాలుగైదేళ్లపాటు మాత్రమే ఈనోట్లు చెలామణి అయ్యాయి. కరెన్సీ నోట్ల చెలామణి 2018 మార్చి 31 నాటికి 6.73 లక్షలుంటే 2023 మార్చి 31 నాటికి 3.62 లక్షలకు తగ్గిపోయింది. అంటే ఈ అత్యధిక విలువలున్న నోట్లను రోజువారి కార్యకలాపాల్లో అత్యంత తక్కువగా మాత్రమే వినియోగిస్తున్నట్లు స్పష్టం అవుతోంది. ఏది ఏమైనా రెండువేల నోట్ల రూపంలో భద్రపరుచుకున్న మొత్తాలన్నీ ఇపుడు ఆర్‌బిఐ పుణ్యమా అని బ్యాంకర్లకు డిపాజిట్ల రూపంలో కూడా పెరుగుతాయి. అంతేకాకుండా చిన్న విలువలున్న నోట్లకు ఇపుడు భారీ డిమాండ్ ఏర్పడింది. రెండువేల నోట్లస్థానంలో అంతేమొత్తం విలువలున్న చిన్న విలువలనోట్లు ఇపుడు బ్యాంకులు సిద్ధంచేసుకోవాలి. వాటిపై ఆంక్షలు విధిస్తూ బ్యాంకులు తమ డిపాజిట్లు పెంచుకునేందుకు ఈ చిన్నవిలువల నోట్లకు కృత్రిమ కొరతను సృష్టించినా ఆశ్చర్యపోనవసరం లేదని కరెన్సీ మార్కెట్‌నిపుణులు అంచనావేస్తున్నారు.

## వారం - వర్జ్యం

**22-5-2023 సోమవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
జ్యేష్ఠ మాసం, శుక్ల పక్షం, కార్తె కృత్తిక
తదియ రా.09-50; మృగశిర ఉ.09-42
వర్జ్యం 06-44 ల 08-27
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** మానసిక ప్రశాంతత లభిస్తుంది. వృథా ఖర్చులను నియంత్రిస్తారు.

**వృషభం:** ముఖ్యమైన పనుల్లో ప్రతికూలత లుంటాయి. ఆర్థిక ఇబ్బందులు.

**మిథునం:** భోజన సౌఖ్యం. ఆరోగ్య సమస్యలు తీరి ఊరట లభిస్తుంది.

**కర్కాటకం:** వాహన ప్రాప్తి. వ్యాపారులకు లాభాలుంటాయి. ఉద్యోగులకు పదోన్నతి.

**సింహం:** గృహ సౌఖ్యం. శారీరక, మానసిక వత్తిడికి లోనవుతారు.

**కన్య:** విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. కుటుంబ సమస్యలు తీరుతాయి.

**తుల:** శుభ కార్యాలకు హాజరవుతారు. విద్యార్థులకు పరీక్షల్లో విజయం లభిస్తుంది.

**వృశ్చికం:** శారీరక శ్రమ చేయాల్సి వస్తుంది. కుటుంబంలో ప్రశాంతత ఏర్పడుతుంది.

**ధనుస్సు:** ఉద్యోగాభివృద్ధి సంతృప్తికరం. వృద్ధుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తారు.

**మకరం:** భాగస్వామ్య వ్యాపారులకు బాగుంటుంది. ఉద్యోగులకు పనివత్తిడి.

**కుంభం:** ఉత్సాహంగా గడుస్తుంది. కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది.

**మీనం:** ఉద్యోగులకు పై అధికారుల వత్తిడి ఉంటుంది. వ్యాపారులకు పోటీ అధికం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
22-5-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 111, పేజీలు : 12 వెల : 6.50

స్టేడియంలో తొక్కిసలాట 12 మంది మృతి 5లో

కార్ రేసింగ్‌లో కాల్పులు: మెక్సికోలో 10 మంది మృతి

# ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి చర్యలు

## గ్రూప్ 1, 2 ఉద్యోగాలకోసం విజయవాడ, తిరుపతి, విశాఖలో శిక్షణ సంస్థలు

## ఉపాధి కల్పనకు ప్రత్యేక ప్రణాళిక: సిఎం జగన్



**విజయవాడ.మే21,ప్రభాతవార్త ప్రతినిధి:** ఎస్సీ.ఎస్టీల సంక్షేమంతో పాటుగా వారికి వర్తించే అన్నిహక్కులకు అనుగుణంగా అమలు చేయాలని సిఎం జగన్మోహనరెడ్డి కీలకాదేశాలను అధికార యంత్రాంగానికి ఇచ్చారు.ఈ అంశానికి సంబంధించి సిఎం జగన్మోహనరెడ్డి అధికారుల పలు మార్గదర్శకాలు ఇవ్వడంతో పాటుగా ఎస్సీ, ఎస్టీ వర్గాల ప్రయోజనాలపై దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులకు నిర్దేశించారు. వారి హక్కులను కాలరాయడానికి ప్రయత్నించే అరాచకశక్తులను అత్యంత కఠినంగా అణచివేస్తామని స్పష్టం చేసారు.ఎస్టీ,ఎస్సీ వర్గాల హక్కుల పరిరక్షణ కోసం ప్రభుత్వం పూర్తి స్థాయి కార్యచరణ చేపట్టింది. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు పూర్తి స్థాయి జీవన భద్రత కోసం అన్ని విధాలుగా చర్యలు చేపడుతుంది. వారికి సామాజిక భద్రత, విద్యా, ఉపాధుల కల్పనలో ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టింది.

ఇదే సందర్భంలో దళితుల సంక్షేమానికి రూ.40 వేలను ప్రభుత్వం కేటాయించింది. ఎస్సీ ఎస్టీ అత్యాచారం. హత్యకు గురైన వారి కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తున్నామన్నారు.గడిచిన ఆరేళ్లతో పోలిస్తే రాష్ట్రంలో గత మూడేళ్లలో ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టపరిధిలో 22శాతం వరకుకేసులు తగ్గాయన్నారు.గడిచిన ఆరేళ్లలో పోలిస్తే ఇవి చాలా తక్కువనన్నారు. ఎస్సీ,ఎస్టీలపై వేధింపుల నిరోధక చట్టం అమలుపై రాష్ట్ర స్థాయి (స్టేట్‌లెవల్) హైపవర్ విజిలెన్స్,మానిటరింగ్ కమిటీ సమావేశాల నిర్దేశిత వ్యవధిని పెట్టుకుని నిర్వహించాల్సి వుందన్నారు. ఈ సమావేశాల నిర్ణయాలు కచ్చితంగా అమలు చేయాలన్నారు. ఎస్సీలకు, ఎస్టీలకు అన్యాయం జరుగుతుంటే చూస్తూ ఉరుకునే స్థితిలో ప్రభుత్వం లేదన్నారు.కింది వర్గాలపట్ల గత ప్రభుత్వం చులకనగా వ్యవహరించిందన్నారు. అయితే తమ ప్రభుత్వం బలహీన, బడుగు వర్గాలను ఎవ్వరెన్ని అడ్డంకులు సృష్టించిన ఆదుకుంటుందన్నారు. వారి పట్ల ఎవ్వరైనా నిర్లక్ష్యంగా వ్యవహరించిన సహించమన్నారు. చట్టానికి ఎవ్వరు అతీతులు కారనే దృక్పథానికి అనుగుణంగా నియమ,నిబంధనలను ప్రకారం చర్యలు తీసుకుంటున్నారన్నారు. ఎస్సీలపై హద్దులు మీరి ప్రవర్తించడమే కాకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఎస్సై, సీఐలపై తీవ్రస్థాయిలో చర్యలు తీసుకున్నామన్నారు. వేధింపులకు గురైన కేసుల్లో బాధితులకు ఆర్థిక సహాయాన్ని ఎప్పటికప్పుడు అందిస్తున్నామన్నారు.

గత ప్రభుత్వాలు ఎస్సీ,ఎస్టీల ఆత్మగౌరవానికి భంగం కలిగించే రీతిలో వ్యవహరించాయన్నారు, వారి కనీస హక్కులకు భంగం కలుగుతున్నా, నిమ్మకు నీరెత్తిన రీతిలో వ్యవహరించాయన్నారు. ఎస్సీ, ఎస్టీ చట్టం అమలుపై ≫2



పపువాన్యూగినియా ఎయిర్‌పోర్ట్‌లో ప్రధాని మోడీకి స్వాగతం పలుకుతూ పాదాభివందనం చేస్తున్న ఆదేశ ప్రధాని జేమ్స్ మరాపే

# మీరాక మాకు పెద్ద చిక్కులే తెస్తోంది!

## ప్రధాని మోడీతో అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ ఛలోక్తులు

**న్యూఢిల్లీ, మే 21:** జి7 దేశాల సదస్సులో పాల్గొన్న మోడీ అక్కడే ఆస్ట్రేలియా ప్రధాని ఆంటోని అల్బనీస్ ఆధ్వర్యంలో క్వాడ్‌నేతల సమావేశం జరిగింది. ప్రధానితోపాటు జపాన్‌ప్రధాని పుకుషిమా, ఆస్ట్రేలియానుంచి ఆల్బనీస్, అమెరికానుంచి జోబైడెన్‌లు ఈసదస్సులో పాల్గొన్నారు ఈసందర్భంగానే ఆస్ట్రేలియా ప్రధానిచేసిన వ్యాఖ్యలు ఇతర దేశాల నేతలను విస్తుపోయేలాచేసాయి. ప్రధాని మోడీ సదస్సులో పాల్గొనేందుకు వస్తున్నారని తెలిసి దేశంలోని అనేకమంది ప్రముఖులు, విభిన్న రంగాల నిపుణులు మొత్తం హాజరయ్యేందుకు టికెట్లకోసం తహతహలాడుతున్నారని, గతంలో ≫2

# నేడు బందరు పోర్టుకు సిఎం జగన్ శంకుస్థాపన

**విజయవాడ,మే21,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణా జిల్లా మచిలీపట్టణంలో సిఎం జగన్ నేడు పర్యటిస్తున్నారు.ఆయన జిల్లా కేంద్రం మచిలీపట్టణం (బందరులో) పోర్టు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తారు.ఉదయం 8.30గంటల ప్రాంతంలో తాడేపల్లిలోని తన నివాసగృహం నుంచి బయలుదేరి బందరు మండలంలోని తపసిపూడి గ్రామం చేరుకుంటారు. అక్కడ పోర్టు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు. తరువాత ఆయన జెడ్పీ సెంటర్‌లోని భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభాప్రాంగణానికి చేరుకుంటారు. అక్కడ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతారు. మచిలీపట్టణం పోర్టు నిర్మాణానికి భూమి పూజ మొదలైన నాటి నుంచి 30 నెలల్లో ఓడరేవు నిర్మాణం పూర్తి చేయాలని ప్రభుత్వం పోర్టు నిర్మాణ బాధ్యతలను చేపట్టిన మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్‌ను ప్రభుత్వం ఆదేశించిందని మచిలీపట్టణం శాసనసభ్యుడు, మాజీ ఎంఎల్ఎ పేర్ని వెంకట్రామయ్య(నాని) ఆదివారం మీడియాతో తెలిపారు. మచిలీపట్టణం పోర్టు నిర్మాణ మొదటి దశలో వివిధ పనులకు రూ.5,155,73 కోట్లు పెట్టుబడి అవసరమని అంచనా వేసారు.

పోర్టు నిర్మాణాన్ని విడుతల వారిగా చేయాలని ప్రభుత్వం బావిస్తోందని వివరించారు.మొదటి విడుతగా 4 బెర్తుల నిర్మాణం జరుగుతుంది. ఇందులో ఒకటి మల్టీ పర్పస్ బెర్తుగా రెండు జనరల్ కార్గోబెర్తుల నిర్మాణం జరుగుతుంది. ఇందులో ఒకటి మల్టీ పర్పస్‌బెర్త్‌గా రెండు జనరల్ కార్గో బెర్తులు,ఒక బెర్తు బొగ్గు ఎగుమతి కోసం కేటాయిస్తారు. ఈ పోర్టు నిర్మాణం పూర్త ≫2




# 10 గ్రాములు 70 వేలా!

## 2వేల నోట్ల ఉపసంహరణతో పసిడికి పెరుగుతున్న డిమాండ్

### రియల్ ఎస్టేట్, ఈక్విటీ మార్కెట్లవైపు కూడా దృష్టి

### నల్లధనం వెలికితీతకే నోట్ల రద్దు అంటున్న సంపన్నులు

**న్యూఢిల్లీ, మే 21:** భారత రిజర్వుబ్యాంకు 2000 కరెన్సీ నోట్లను చెలామణి నుంచి ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటించిన వెంటనే బ్యాంకులకు డిపాజిట్ల తాకిడి పెరిగింది. ఆర్థికవ్యవస్థలోకి నగదు చెలామణిని పెంచేందుకు చేపట్టిన చర్యగానే ఈ నోట్లరద్దును భావించే అవకాశం ఏర్పడుతోంది. దీనివల్ల ఆర్థిక వ్యవస్థల్లోకి నగదు ప్రవేశం పెరిగి లావాదేవీలకు మరింత ఎక్కువ ఆస్కారం కలుగుతుంది. అంతేకాకుండా ధనవంతులు తమ వద్దభద్రంగా దాచుకున్న కోట్లకొద్దీ సొమ్ములు ఎక్కువగా అత్యధిక విలువలున్న కరెన్సీ నోట్లరూపంలోనే భద్రపరుచుకుంటుంటారు. ఇపుడు సెప్టెంబరు 30వ తేదీకి మాత్రమే గడువు విధించడంతో వాటన్నింటినీ ముందు మార్పిడి చేసుకోవడం లేదా ఉన్న నోట్లతో విలువైన ఆస్తులు కొనుగోలుచేయడం ముమ్మరంచేసారు. అత్యధికంగా బంగారం కొనుగోలుకు మొగ్గుచూపిస్తున్నారు.



దేశవ్యాప్తంగా హైదరాబాద్‌లో బంగారం ధరలు సుమారు 59 వేలకు దరిదాపుల్లో ఉన్నాయి. ఈ నోట్లమార్పిడి విధానం అటు బ్యాంకులకు కొంత వెళు తుంటే మరికొంత బంగారం మార్కెట్‌వైపు మళ్లుతోంది. ఆపై వ్యాపారులు కూడా తాము దిగుమతిచేసుకునే బంగారానికి, ఆభరణాల తయారీ మార్కెట్‌లో వీటిని మార్పిడిచేసుకునే వెసులుబాటు ఉంటుంది. 2016లో ప్రవేశపెట్టిన ఈ రెండువేల నోట్లు ఆనాటి 500 కరెన్సీ, వెయ్యి రూపాయల నోట్లరద్దుకు ప్రత్యామ్నాయంగా వచ్చాయి. అయితే లావాదేవీల పరంగా రెండు వేల కరెన్సీ నోట్లు వినియోగం తక్కువగానే ఉన్నట్లుగా ఆర్బీఐ గుర్తించింది. ఈ క్రమంలోనే ఈనోట్లను రద్దుచేసి ప్రత్యామ్నాయ చిన్న విలువలున్న కరెన్సీలు ప్రస్తుతం అమలులో ఉన్నందున వాటినే కొనసాగించేందుకు నిర్ణయించింది. పైకి క్లీన్ కరెన్సీ వ్యవస్థ అన్నట్లు చెపుతున్నా వాస్తవానికి నల్లధనం వెలికి తీతకే ఈ చర్యలుచేపట్టిందని నిష్కర్షగా చెప్పవచ్చని ఆర్థికరంగ నిపుణులు పేర్కొంటున్నారు.

ఈ నోట్లమార్పిడి, డిపాజిట్లవ్యవహారం తెరపైకి రావడంతో ఎక్కువగా ఇపుడు బంగారం కొనుగోలుకు ఆసక్తిచూపిస్తున్నారు. రానురాను తులం బంగారం 70వేలకు వెళ్లినా ఆశ్చర్యం లేదన్నట్లుగా ఈ కొనుగోళ్లు ఉన్నాయి. మరికొందరు అయితే రియల్ ఎస్టేట్, ఈక్విటీ మార్కెట్లలో పెట్టుబడులకు ఉపక్రమిస్తున్నట్లు సమాచారం. ఒకప్పుడు మోడీ ప్రభుత్వం ఆదాయపు పన్ను చెల్లింపులకోసం ప్రకటించిన హెచ్చరికలు, బినామీ చట్టానికి తెచ్చిన సవరణలు వంటి వాటితోపాటు ఇపుడు కొత్తగా ఆర్బీఐ పరంగా తీసుకువస్తున్న నోట్ల చెలామణి ఉపసంహరణలు కూడా ప్రత్యేకించి నల్లధనం వెలికితీతకేనని చెప్పనవసరంలేదు. సంపన్నుల ఇళ్లల్లో ≫2

# నేటి విచారణకు రాలేనన్న అవినాష్

## వివేకా హత్య కేసు

**హైదరాబాద్, మే 21, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్య కేసులో సహ నిందితుడుగా వున్న కడప ఎంపి అవినాష్ రెడ్డి సోమవారం నాటి సిబిఐ విచారణకు రావడం లేదు. ఈ మేరకు అవినాష్ రెడ్డి ఆదివారం నాడు సిబిఐకి లేఖ రాశారు. కర్నూలులోని విశ్వభారతి ఆసుపత్రిలో తన తల్లి లక్ష్మమ్మ అనారోగ్యంతో ఆసుపత్రిలో వున్నందున, ఆమెతో పాటు తాను ఆసుపత్రిలోనే వుండాల్సి వుందని, ఈ క్రమంలో సోమవారం నాటి విచారణకు రావడం లేదని ఆ యన సిబిఐకి లేఖ రాశారు.

తన తల్లి ఆసుపత్రి నుంచి డిశ్చార్జి అయ్యాక విచారణకు వస్తానని ఆయన తెలిపారు. కాగా అవినాష్ రెడ్డిని ఈ నెల 15వ తేదీన విచారణకు రావాలని సిబిఐ కోరగా స్వల్ప వ్యవధిలో పిలిస్తే ఎలా అని గైర్హాజర్ అవడం తెలిసిందే. దీని తరువాత 19వ తేదీన మరోసారి రావాలని సిబిఐ కోరగా తన తల్లి అనారోగ్యం పాలవడంతో గైర్హాజర్ అయ్యారు. దీంతో ఈ నెల 22వ తేదీన విచారణకు రావాలని మరోసారి సిబిఐ కోరగా తన తల్లి ఇంకా ఆసుపత్రిలోనే వున్నందున రాలేక పోతున్నానని తెలి పారు. కాగా అవినాష్ రెడ్డి లేఖపై సిబిఐ ఎలా స్పందిస్తుందనేది చూడాల్సి వుంది.



# ఒంగోలులో పడకేసిన పారిశుద్ధ్యం!

## ప్రతి నెల రెండు కోట్ల రూపాయల ప్రజాధనం ఆవిరి

### అధికారులు, నేతల ఇళ్లల్లో సేవలు చేస్తూ తరిస్తున్న కార్మికులు

### రికార్డుల్లో సేవలు పదిలం.. కార్యాచరణ శూన్యం

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు:** ఒంగోలు నగరంలోని పారిశుధ్య సమస్యలు తీరడం లేదు. పారిశుధ్యం, పార్కుల నిర్వహణ లాంటి సేవా పనుల కోసం నగర పాలక సంస్థ నెలకు రూ.2కోట్లు ఖర్చు పెడుతుంది. దీని కోసం నయమించిన 910 మంది కార్మికుల్లో ఎవరు ఏ పని చేస్తున్నారో ఎవరికి అంతుబట్టదు. ప్రజాప్రతినిధులు, అధికార పార్టీ నాయకుల సిఫార్సుల మేరకు ఒప్పంద ఉద్యోగాల్లో చురిన వారిలో కొంతమంది పలుగు, పార పట్టుకొని పారిశుధ్య పనులు చేయడానికి ఇష్టపడటం లేదు. వారంతా పనిచేసే కార్మికులపై పర్యవేక్షకులుగా కాలం వెళ్లబుచ్చుతున్నారు. దాదాపు 80 మంది కార్మికులు అధికారులు, ప్రజాప్రతినిధుల ఇళ్లల్లో పనులు చేస్తూ నెలవారీ ప్రభుత్వ వేతనాలు పొందుతున్నారు. మరికొందరు అధికారులు మెహర్బాని పొంది కార్యాలయాల్లో సహాయకులు, డ్రైవర్లుగా పనిచేస్తున్నారు. ఇలా ప్రజాధనం హారతి కర్పూరంగా కరిగిపోతున్నాయి. ప్రజలకు సరైన సేవలు అదటం లేదు. ఒక రోజు మురుగుకాలువ శుభ్రం చేస్తేమళ్లీ దాని ముఖం చూసేది దాదాపు పది రోజుల తరువాతే. వీధులు, రోడ్లు చిమ్మడానికి ఓ సమయమంటూ లేదు. ఏదైనా సభలు, సమావేశాలు, వీవీఐపీల పర్యటన ఉంటే షెడ్యూల్ ప్రకారం చేయాల్సిన పని ఆ వారంలో జరగదు. శివారు కాలనీలు, సందు గొందుల్లో పారిశుధ్య పనులకు అంత ప్రాధాన్యం ఇవ్వడం లేదు.

ఫాగింగ్ మలాథియాన్ ఆయిల్ స్ప్రేయింగ్ పనులు ఆయా ప్రాంతాల కార్పొరేటర్లు వెంటపడి అడిగినప్పుడే జరుగుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. నిబంధనల ప్రకారం ప్రతి 500 జనాభాకు ఓ పారిశుధ్య కార్మికుడు అవసరం, అదే విధంగా కాలువలు, రోడ్ల పొడవు వెడల్పులు కూడా పరిగణలోకి తీసుకొని నియమిస్తారు. 2011 లెక్కల ప్రకారం నగర జనాభా 2.51 లక్షలు, ఇప్పుడు మూడు లక్షలు ఉంటారని అంచనా, ఆ విధంగా 600 మంది కార్మికులు అవసరం. ఇతరత్రా పనులకు అవసరం కనుక మరో 310 మందిని వీధుల్లోకి తీసుకున్నారు. ఆప్కాస్ ద్వారానెలకు రూ.2 కోట్లు వేతనాలు రూపంలో చెల్లిస్తున్నారు. ఒక్కో ఉద్యోగికి వేతనంగా రూ.18వేల నుంచి రూ.25వేల వరకు లభిస్తోంది. ఇవి కాక కోవిడ్ సమయంలో 75 మందిని విధుల్లోకి తీసుకొని వారికి మున్సిపల్ జనరల్ ఫండ్ నుంచి ≫2

అసోంలో ఇక టీచర్లకు డ్రెస్ కోడ్ జీన్స్, లెగ్గింగ్స్, టీషర్టులపై నిషేధం 5లో



ప్రముఖ సంగీత దర్శకుడు 'రాజ్' కన్నుమూత

- 'తెర'లో

# హైదరాబాద్‌లో పేలుళ్లకు హెచ్‌యుటి భారీ కుట్ర!

**హైదరాబాద్, మే 21, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన హిజ్బ్ ఉత్ తహ్రీర్ (హెచ్‌యుటి) అనే ఉగ్రవాద సంస్థకు చెందిన ఉగ్రవాదుల కార్యకలాపాలలో కొత్త కోణం వెలుగు చూసింది. ఈ నెల తొమ్మిదవ తేదీన ఈ సంస్థ ఉగ్ర కుట్రను మధ్యప్రదేశ్ పోలీసులతో పాటు తెలంగాణ కౌంటర్ ఇంటెలిజెన్స్ పోలీసులు రట్టు చేయడం తెలిసిందే. ఈ సందర్భంగా మొదట ఐదుగురిని ఆ తరువాత మరొకడిని, అనంతరం మరో ఇద్దరిని, ఆ తరువాత మరో ముగ్గురిని అరెస్టు చేయడం తెలిసిందే. ఈ సంస్థకు సంబంధించి తాజాగా మరిన్ని కుట్రలు వెలుగు చూశాయి. మధ్యప్రదేశ్ ఎటిఎస్, తెలంగాణ సిఐ సెల్ పోలీసులు వీటిని తాజాగా చేధించారు. హైదరాబా ద్‌లో ఈ సంస్థ పేలుళ్లకు కుట్ర పన్నిందని తాజాగా తేలింది.

ఇందులో భాగంగా హైదరాబాద్‌కు చెందిన యువకులను మొదట భారీగా భర్తీ చేసుకుని, వారికి ఛాందసవాదం నూరిపోయడం, ఆతరువాత వారికి సాంకేతిక అం శాలలో శిక్షణ ఇవ్వడం, చివరగా పేలుళ్లకు ఎలా పాల్పడాలి...? అనే విషయమై తర్ఫీదును ఇవ్వడం చేసినట్లు తేలింది. ఈ సంస్థకు చెందిన 22 మంది ఇప్పటి వరకు పట్టుబడడం తెలిసిందే. ఇందులో హైదరాబాద్‌లోపట్టుబడ్డ వారు 11 మంది వున్నారు. ఇదే సమయంలో సలీం, సల్మాన్ అనే ఇద్దరు కీలక ఉగ్రవాదుల ఆచూకీ ఇంకా పట్టుబడలేదు. హైదరాబాద్‌లో హెచ్‌యుటి తరపున కొత్తగా యువకులను చేర్పించడంలో వీరిద్దరి పాత్ర కీలకంగా వుందని పోలీసులు తేల్చారు. వీరిద్దరు మొహదీపట్నం లో ఓచోట రివాల్వర్ వినియోగంలో శిక్షణ పొందినట్లు తేలింది. ఓ ప్రైవేటు సంస్థలో వీరిద్దరు శిక్షణ పొందిన విషయం ఆలస్యంగా వెలుగు చూసింది. ఆ సంస్థ వీరిద్దరి వివరాలు కావాలని, ఆధార్ కార్డులు ఇవ్వాలని కోరడంతో శిక్షణ మానేసినట్లు తేలింది. దీని తరువాత సలీం, సల్మాన్‌లు మరికొందరు యువకులతో కలిసి వికారాబాద్ అడవులు, సిద్ధిపేట్ అడవుల్లో ఆయుధాల వినియోగంపై శిక్షణ పొందినట్లు తేలింది. వీరిద్దరి సె ల్‌ఫోన్లు స్విచాఫ్ చేయడంతో వీరి కోసం గాలింపు ముమ్మరం చేశారు. హైదరాబాద్‌లో కొత్తవారి చేత పేలుళ్లకు పాల్పడేందుకు వీరిద్దరు పథకం పన్నినట్లు తేలింది. ఈ క్రమంలోనే యువతను ఆకర్షించేందుకు యూట్యూబ్‌ను కూడా ప్రారంభించినట్లు పోలీసుల విచారణలో తేలిం ది. వీరిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను రంగంలోదించారు. వీరిద్దరు పట్టుబడితే మరిన్ని విషయాలు వెలుగుచూసే వీలుంది.

ఇదిలావుండగా హెచ్‌యుటి కుట్రలకు సంబంధించినకేసులో హైదరాబాద్‌లోని ఓ మెడికల్ కాలేజిలో హెచ్‌ఓడిగావున్న సలీం కీలకంగా వున్నట్లు తేలింది. ఇతను జన్మతా హిందువు అయినప్పటికీ మత మార్పిడి ద్వారా ముస్లింలోకి మారి ఆనక ఉగ్రవాదిగా మారిపోవడంపై పోలీసులు షాక్‌కు గురయ్యారు. ఇతను అనేక మంది యు వకులను మతమార్పిడి ద్వారా ముస్లిం మతంలోకి మార్చడంతో పాటు వీరిని ఉగ్రవాదులుగా తీర్చి దిద్దినట్లు తేలింది. యూరప్ దేశాల్లో ≫2

మహిళా మంత్రుల్లేని సిద్దరామయ్య కేబినెట్ 5లో

వార్త

జరిగిన దానికై వెనక్కి చూడక, జరుగబోయే దానికై ముందుకు నడువు.

-మాస్కినా

# 'అణు' ముప్పులేని ప్రపంచానికి జి7 పిలుపు

అణుబాంబులతో దద్దరిల్లి సుమారు 2.10 లక్షలమంది ప్రాణాలను హరించిన నగరంలో ఇపుడు అగ్రరాజ్యాల కూటమి భేటీ అవుతోంది. జపాన్‌లోని హీరోషిమా నగరంలో ఏర్పడిన ఈ కూటమి సదస్సుకు అమెరికా, కెనడా, ఫ్రాన్స్,జర్మనీ, ఇటలీ, జపాన్, బ్రిటన్‌దేశాలు హాజరవుతుంటే ప్రత్యేక అతిథిగా భారత్‌హాజరవుతోంది. గడచిన ఏడాదికాలంగా దేశంపై దండయాత్రసాగిస్తూ అతలాకుతలం అవుతున్నా మొక్కవోని ధైర్యంతో ఎదుర్కొంటున్న ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీసైతం ఈ సదస్సులో అగ్రనేతలను కలుసుకుంటారు.వారి మద్దతు ఇప్పటికే కూడగట్టినా మరింతగా ఆయుధ సహకారం కోరేందుకు రష్యాను మరింతగా ఏకాకి చేయాలన్న లక్ష్యంతోను ఈ దేశాల అగ్రనేతలందరినీ కలుసుకుని మద్దతును కూడగట్టేప్రయత్నం చేస్తున్నారు. హీరోషిమా నగరంలో ఈ సదస్సు నిర్వహణకు సైతం ప్రత్యేకకారణాలు లేకపోలేదు. ఒకప్పుడు అమెరికా ప్రయోగించిన లిటిల్‌బాయ్, ఫ్యాట్‌మాన్ అణుబాంబులు సృష్టించిన విధ్వంసంనుంచి కోలుకుని ఇపుడు అత్యంత ఆధునికనగరంగా భాసిల్లుతున్న నగరంలో సదస్సుకు అతిథ్యం ఇచ్చేందుకు జపాన్ ముందుకు వచ్చింది. ఆనాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూనే అణుయుద్ధంలేని ప్రపంచాన్ని సృష్టించాలన్న ప్రత్యేక సందేశం ఇచ్చేందుకుగాను ఈ సదస్సును ఇక్కడే నిర్వహించాలని నిర్ణయించారు. అణుక్షిపణుల పరీక్షలు, అణ్వాయుధ సంపత్తినిపోగుచేసుకుంటున్న చైనా, ఉత్తర కొరియా దేశాలకు ఈ వేదికగా హెచ్చరికలుసైతం చేయాలని జి7 కూటమి నిర్ణయించింది.ఇప్పటికే ఉత్తరకొరియా పలుపర్యాయాలు అణుక్షిపణుల పరీక్షలు నిర్వహించడంతోపాటు పలు క్షిపణుల తయారీని కూడా చేపట్టిన సంగతి తెలిసిందే. అలాగే తైవాన్‌పై సైనికచర్యను వెంటనే ఉపసంహరించుకుని ఆదేశ హోదాను, స్వేచ్ఛా వాణిజ్యాన్ని గౌరవించాలనికూడా చైనాకు అల్టిమేటమ్ ఇచ్చాయి. ఉక్రెయిన్‌పై యుద్ధాన్ని ఇప్పటికైనా విరమించుకోవాలని హిరోషిమా సదస్సుద్వారానే ప్రపంచం అణుయుద్ధం ముప్పులేని ప్రపంచంగా తీర్చిదిద్దేందుకు కృషి జరగాలన్న పిలుపును ఇవ్వాలన్న అజెండాతో ఈ సమావేశాలు ప్రారంభం అయ్యాయి. డిజిటలైజేషన్, కరెన్సీ మార్పిడి వ్యవహారాలతోపాటు అంతర్జాతీయ వాణిజ్య ఒప్పందాలు, ద్వైపాక్షిక భేటీలు కూడా కొనసాగనున్న జి7 దేశాల కూటమి సదస్సు ఇపుడు హీరోషిమా వేదికపై అత్యంతప్రత్యేకతను సంతరించుకుంది.రష్యాపై అమెరికా, ఇతర దేశాలు విధించిన ఆంక్షలు, యుద్ధం కారణంగా యూరోపియన్ యూనియన్ విధించిన ఆంక్షలు, పరిమి తులపైన కూడా ఈసదస్సులో నేతలు సమీక్షించారు. సమీక్షించనున్నారు. విదేశీ పెట్టుబడులు, వాణిజ్యంతో పాటు ఆధునిక టెక్నాలజీ, డిజిటైజేషన్ వంటివాటి వినియోగం మరింతపెంచేందుకు ఇపుడిపుడే సంపన్నదేశాలు కృషిచేస్తున్నాయి. వాటిని మరింతగా బలోపేతం చేసుకుని కట్టుదిట్టమైన భద్రత వ్యవస్థలతో అమలుకు భారత్ స్ఫూర్తిదాయకం కానున్నది. ఇపుడు ప్రపంచ వ్యాప్తంగా విరివిగా వినియోగంలోనికి వచ్చిన కృత్రిమమేధను బాధ్యతాయుత వినియోగంపైనా ఈ సదస్సులో తీర్మానం చేయనున్నట్లు తెలుస్తోంది. యూరోపియన్ యూనియన్ దేశాలు ఇప్పటికే ఈ కృత్రిమమేథ వ్యవస్థలు, చాట్‌జిపిటి వంటి సందేశాత్మక సంస్థలు యాప్‌ల వినియోగంపై పరిమితులు విధించిన సంగతి తెలిసిందే. ప్రపంచ వ్యాప్తంగా సాంకేతికపరిజ్ఞానం ఆధునిక పుంతలు తొక్కుతున్న తరుణంలో చాట్‌జిపిటి, కృత్రిమమేధ ఇపుడు ప్రధాన వనరులుగా మారిపోయాయి. ఇతర దేశాల ఆర్థిక వ్యవస్థల్లోని విధివిధానాలకు అనుగుణంగా డిజిటల్ ఆర్థికవ్యవస్థలను కూడా సృష్టించుకునే దిశగా ఈ జి7 సంపన్న దేశాలు హిరోషిమా వేదికగా చర్చిస్తున్నాయి. వీటన్నింటితోపాటుగానే ఇపుడు ప్రపంచాన్ని పట్టిపీడిస్తున్న ఉగ్రవాదంపైనా సమైక్య కృషి అవసరమన్న భారత్ వాదనను మరోసారి ఇదేవేదికపై ప్రస్తావించనున్నది. చైనా చొరబాట్లు, ఇతర చిన్నదేశాలపై ఆధిపత్యం, పెత్తనం వంటి వాటిని విమర్శించడంతో పాటు చైనా, రష్యాలకు ఈ వేదికపైనుంచి హెచ్చరికలు జారీచేయాలన్నదే ప్రధాన లక్ష్యంగా కనిపిస్తోంది. విద్వేషదూషణలు, ఆన్‌లైన్ వేధింపులు వంటి వాటిని కూడా నిర్మూలించేందుకు అంతర్జాతీయ స్థాయిలో పరస్పర సహకారం కూడా తీసుకునే దిశగా ఈ జి7 దేశాల సదస్సులో ప్రధాన అజెండాఅంశాలుగా నిలుస్తున్నాయి. గడచిన రెండుదశాబ్దాలుగా భారత్ ఈ సదస్సుకు ప్రత్యేక అతిథిగా హాజరవుతోంది. ఈ ఏడాదే జి20 దేశాల సదస్సును ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న భారత్‌కు ఈ జి7 దేశాధినేతలు కూడా వస్తున్నారు. ఆసియా పసిఫిక్ ప్రాంతంలో చైనా దూకుడు,అంతర్జాతీయ జలరవాణా పరంగా అగ్రరాజ్యాలకు ఎదురవుతున్న సమస్యలు వంటి వాటివి చర్చించే ఈ వేదికపై ప్రపంచ దేశాలకు అవసరం అయ్యే పలుకీలక అంశాలను కూడా ప్రస్తావించే అవకాశం ఉంది. అలాగే కీలక సరఫరాల పరంగా రష్యాపై ఈయూ దేశాలు విపరీతంగా ఆధారపడకూడదని కూడా నిర్ణయించాయి. దక్షిణచైనా సముద్రంలో చైనా చేపట్టిన మిలిటరీ విన్యాసాలను కూడా ఈ సంపన్నదేశాల కూటమి తీవ్రంగా వ్యతిరేకించింది. తైవాన్ జలసంధిమార్గంలో శాంతి సామరస్య వాతావరణం కొనసాగితేనే ప్రపంచభద్రతకు ఎలాంటి ముప్పు ఉండదని ఈ వేదికపై నుంచి చైనాకు అగ్రదేశాలు పిలుపునిచ్చాయి. మొత్తంగా చూస్తే ఆనాటి విధ్వంసానికి గురయి లక్షలమంది ప్రాణాలను బలిగొన్న హీరోషిమా నగరంలో జి7 సదస్సు నిర్వహించడం ఇపుడు చారిత్రక సదస్సుగా పరిగణించవచ్చునడంలో ఎలాంటి సందేహంలేదు.

ప్రమాదాన్ని ముందుగా ఊహిస్తే దానిని సగం అధిగమించినట్లే.



థామస్ ఫుల్లర్

బంగారు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని, ఈ రోజు మనం ప్రజల్ని విద్యావంతుల్ని చేయాలి.



జాన్ ఎఫ్. కెనడీ

## ప్రజావాక్కు



### రైతులను తక్షణమే ఆదుకోవాలి!

గత ఏప్రిల్ మాసంలో కురిసిన అకాల వర్షాలకు రాష్ట్రవ్యాప్తంగా రైతులుతీవ్రంగా నష్టపోయారు. పంటల బీమా విషయంలో అనేక లోపాలు ఉన్నట్లు పత్రికల్లో కథనాలు వస్తున్నాయి. రాష్ట్ర వ్యవసాయశాఖా మంత్రి గారు పంట నష్టం వివరాలు తీసుకుని ఈ నెలాఖరులోపు రైతులకు పరిహారం అందిస్తామని చెబుతున్నారు.అయితే గత మార్చినెలలో కురిసిన అకాల వర్షాలకు జరిగిన పంటనష్టం అంచనాలే ఇంతవరకు పూర్తికాలేదు. మంత్రిగారుఆ విషయం మరిచినట్లున్నారు. రైతులను ఆదుకోవడం లో ప్రభుత్వంలో చిత్తశుద్ధి లోపించింది. ప్రతి సమస్యకు కోర్టు వాయిదాల్లో ఏదో ఒక తేదీ చెప్పడం, ఆ తర్వాత ఆ వూసే మరిచిపోవడం ఆనవాయితీగా మారింది. రైతు భరోసా కేంద్రాలు అమూల్ పాల సేకరణ కార్యక్రమానికి పరిమితమయ్యాయి. ఇంతకన్నా సిగ్గుచేటు ఏముంది?.

-ఉప్పలపాటి రాజా, ఏలూరుజిల్లా

### జిఓ 111 ఎత్తివేత దురదృష్టకరం

జిఓ111ను ఎత్తివేస్తూ తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడందురదృష్టకరం. హైదరాబాద్ మహానగర ప్రజలకు మంచి నీరుఅందించే ఉద్దేశ్యంతో జంట జలాశయాలైన హిమాయత్ సాగర్, ఉస్మాన్‌సాగర్‌లు కలుషితం కాకుండా పర్యావరణాన్ని దృష్టిలోఉంచుకొని గతంలో కొన్నిషరతులతో అప్పటి సర్కారు 111 జిఓను అమల్లోకి తెచ్చింది. ప్రస్తుత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతోజలాశయాలు పర్యావరణం కలుషితమయ్యే ప్రమాదం ఉంటుంది. వ్యవసాయ భూములు, నివాస భూములుగా మారుతాయి.ఆ పరిధిలో ఉన్న 84 గ్రామాల రైతులు పంట సాగుకుదూరమయ్యే అవకాశంఉంటుంది. ఈఅంశంపై న్యాయస్థానాల్లో ఎన్నోకేసులున్నప్పటికీ సర్కారునిర్ణయం గమనార్హం.

-తలారిగణేష్, వెల్లంకి, యాదాద్రిజిల్లా

### అర్హులైన వలంటీర్లకు అవార్డులేవి?

రాష్ట్రప్రభుత్వంగత మూడుసంవత్సరాలనుండి ఉత్తమ గ్రామ, వార్డు, సచివాలయ వలంటీర్లకు సేవామిత్ర, సేవారత్న, సేవా ప్రజ అవార్డులను ప్రదానం చేస్తోంది. ఈ యేడాది కూడా రాష్ట్రవ్యాప్తంగా మొత్తం2,33,719 మంది గ్రామ, వార్డు, సచివాలయ వలంటీర్లను నగదు పురస్కారాలతో సత్కరించే వలంటీర్లకువందనం అనే కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించారు.అయితే ఎంతో ప్రతిష్టాత్మకంగా 10 రోజులపాటు పండుగ వాతావరణంలో అందిస్తోన్న ఈ అవార్డులు చాలా మంది అర్హులైన వలంటీర్లకు అందలేదు.

-బట్టా రామకృష్ణ, నెల్లూరుజిల్లా

### మంచినీళ్ల వ్యాపారం

రాష్ట్రంలోమినరల్‌వాటర్ పేరిటకోట్లరూపాయల అక్రమ వ్యాపారం మూడుపువ్వులు ఆరు కాయలుగా సాగుతుంది. పల్లెలు, పట్టణాలు, నగరాలలో గుర్తింపు లేని వాటర్ ప్లాంట్‌లు పుట్టగొడుగుల్లా పుట్టుకు వచ్చి ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నాయి. అనుమతులు లేకుండా నీళ్ల వ్యాపారం నడుస్తుంది. అధికారులు కూడా మామూళ్లకి ఆశపడి ఈ వాటర్ ప్లాంట్‌లవైపు చూడడం లేదు. ఒక్కో వాటర్ క్యాన్‌కి రూ.20 నుండి రూ.30 వరకు వసూలు చేయడం జరుగుతుంది. మినరల్ నీళ్ల తాగడం వల్ల కీళ్ల నొప్పులు,అనారోగ్యం బారిన పడుతున్నారు. వాటర్ క్యాన్‌లనుశుభ్రం చేయకపోవడం వల్ల అడుగుభాగంలో నాచు లాంటి పచ్చని పదార్థం పేరుకుపోయి ఆ నీళ్ల ప్రజలు తాగడానికి వాడడం వలన విరోచనాలు కావడం జరుగుతుంది. అనుమతి లేని వాటర్ ప్లాంట్‌లను అధికారులు తక్షణమే సీజ్ చేసి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### సిబిఐ దర్యాప్తు ఎందుకు?

వివేకానంద రెడ్డి హత్య తర్వాత రక్తపుమరకలు ఎవరు తుడిచారోఅందరికీతెలుసు అనిరాష్ట్రప్రభుత్వ సలహాదారు మీడియా ముందుకు వచ్చారు. నిజమే హత్యను గుండెపోటుగా చెప్పడం నారాసుర రక్తచరిత్రకథనాలు రాయించడం, కేంద్రహోంమంత్రికి తప్పుడు ఫిర్యాదు ఇవ్వడం ఇవన్నీ కూడా రాష్ట్ర ప్రజలకు ముఖ్యంగా పులివెందుల ప్రజలకు తెలుసు. పాలకులకు పూర్తి వివరాలు తెలుసు. అయినా కేసు దర్యాప్తు సిబిఐకి ఎందుకు వెళ్లింది.మరలఆదర్యాప్తు పక్కరాష్ట్రంనుంచి ఎందుకు చేయాల్సి వచ్చిందో మాత్రం ప్రజలకు తెలియదు. సిబిఐ వారు దర్యాప్తు చేపట్టిన నాడే పత్రికల్లో హత్యకు సంబంధించిన సమాచారం తెలిసినవారు ఇవ్వవలసిందిగా పత్రికల్లో ప్రకటన ద్వారా కోరారు. మరి ఆనాడు సజ్జల రక్తపు మరకలతో సహా ఆయనకు తెలిసిన సమాచారం సిబిఐకి ఎందుకు ఇవ్వలేదు.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### బోగీల సంఖ్య పెంచాలి

ఉన్నత తరగతి ప్రజలు ప్రయాణించే రైళ్లు ఎక్కువగా అన్ని మార్గాల్లో ప్రవేశపెడుతున్నారు.ప్యాసింజర్ రైళ్లను రద్దుచేసి అవే రైళ్లను ఎక్స్‌ప్రెస్ రైళ్లుగామార్చి సాధారణ బోగీలను తగ్గించడంతో పేద ప్రజలు రైళ్లలో ప్రయాణించడం కష్టదాయకంగాఉంది. సామాన్య ప్రజలుప్రయాణం చేసే ప్యాసింజర్ రైళ్ల సంఖ్య పెంపుతోపాటు సుదూర ప్రాంతాలకు వెళ్లే రైళ్లలో సాధారణ బోగీలు, పరిశుభ్రంగా ఉండే మూత్రశాలలు ఏర్పాటు చేయాలి.

-ఆళవందార్ వేణుమాధవ్, హైదరాబాద్

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# సమ్మె రాజ్యాంగబద్ధమైన హక్కేనా?

అంతర్జాతీయ సమాజం ఒత్తిళ్లతో బ్రిటిష్ ఇండియాలో ఆనాటి పాలకులు సైతం ఆదరించినఉద్యోగుల సమ్మె హక్కుపట్ల ప్రభుత్వ వైఖరి రోజురోజూ అత్యంత దురదృష్టకరంగా పరిణమిస్తోందని బుద్ధిజీవులు అనుకుంటున్నారు. నిజానికి రాజరికం, ప్రజాస్వామ్య వ్యవస్థల మిశ్రమంగా నేటికీ కొనసాగుతున్న బ్రిటన్ కూడా కార్మికుల, ఉద్యోగుల సమ్మె హక్కుని ఆదరిస్తూనే ఉంది. రాజ్యాంగ నిబంధనలననుసరించి తమ సమస్యలు పరిష్కరించుకోవడానికి తెలంగాణ రాష్ట్ర ఉద్యోగులు ప్రయత్నిస్తున్న ప్రతిసారీ ప్రభుత్వం విభిన్నవ్యూహాలూ, ఎత్తులూ, ఎత్తుగడలతో సమ్మె ఏదైనా,ఎవరు చేసినా అంతిమంగా దానిపై ప్రతిపక్ష ప్రేరేపిత తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి నిరోధక, ప్రభుత్వ వ్యతిరేక సమ్మెగా ముద్రవేస్తూ దానిని అణచివేసే ప్రయత్నం చేస్తున్నదని ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న ఆరోపణల్లో నిజానిజాలెలా ఉన్నా ఉద్యోగులు సమస్యల విషవలయంలో చిక్కుకుని విలవిల్లాడినప్పుడే అనివార్యంగా సమ్మెలవైపు వెళ్తారనేది మాత్రం పచ్చినిజం.



నీలం సంపత్

సమ్మె హక్కు రాజ్యాంగ బద్ధమైన హక్కేనా అనే ప్రశ్నకు అనేక సందర్భాల్లో న్యాయస్థానాలు ఖరాఖండిగా ఔననేసమాధానంతో అనేక తీర్పులు ఇచ్చిన వైనం బహిరంగ రహస్యమే. ఈ నేపథ్యంలో ప్రశ్నించే హక్కుతోనే ఈ దేశానికి స్వాతంత్ర్యమిచ్చిన వైనాన్ని, అదే హక్కుతో ఎనిమిదేళ్ల క్రితం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన చారిత్రక సత్యాన్ని ఎలా విస్మరించగలం? కాని దీనికి భిన్నంగా ఉద్యమ పార్టీ ప్రభుత్వం హైదరాబాద్ నగరంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం చేసిన అనేక పోరాటాలకు వేదికగా కొనసాగించిన ధర్నాచౌక్‌ని ఎత్తేస్తూ ఉత్తర్వులను జారీ చేయడం పట్ల ఉద్యమకారులు, ప్రజాస్వామికవాదులు ఒకింత విస్మయానికి గురైన మాట వాస్తవమే. అయితే తదనంతర పరిణామాల నేపథ్యంలో న్యాయస్థానాల జోక్యంతో సదరు పోరాటాల వేదిక ఉద్యమకారులకు అందుబాటులోకి రావడం గమనార్హం. దానికి కారణంగా ప్రభుత్వం చెప్పిందేమిటంటే స్వరాష్ట్రంలో అడగకుండానే అందురు ఉద్యోగుల సమస్యలను పరిష్కరించే బాధ్యతను మేమే తీసుకుంటాం. కాబట్టి ధర్నాచౌక్‌లూ, కార్మిక సంఘాలెందుకని ఎదురు ప్రశ్నించినవైనాన్ని తెలంగాణ సమాజం మరిచిపోలేదు. అయితే ఒకప్పుడు పరాయి పాలకుల పాలనలో తాము ఎదుర్కొన్న సమస్యలను స్వరాష్ట్రంలో పరిష్కరించుకోవాలనే సంకల్పంతో ఆర్టీసీ కార్మికులు సమ్మెకు పూనుకోవడం జరిగింది. తెలంగాణ ఉద్యమ విజయం కోసం ఆర్టీసీ కార్మికులు చేసిన చారిత్రాత్మక పోరాటాన్ని పరిగణనలోకి తీసుకోకుండా ఆ ప్రజారవాణాసంస్థ అస్థిత్వంకోసం,మనుగడకోసం దాని కార్మికులు చేసిన సమ్మెను కూడా ప్రభుత్వమే బలవంతంగా నీరుగార్చిందని ఆర్టీసీ కార్మిక సంఘాల నాయకులు ఆరోపించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్‌లుగా పనిచేసిన ఏడువేలపై చిలుకు ఉద్యోగులు సైతం రెండేళ్లపాటు ఉద్యోగాలు కోల్పోక తప్పలేదు.విఆర్‌ఏల సమ్మె కూడా అర్థాంతరంగానే కొండెక్కింది.ఆ తర్వాత విద్యుత్ ఉద్యోగుల, ఉపాధ్యాయుల సమ్మెలు సైతం ప్రభుత్వ ఒత్తిళ్లతోనే అటకెక్కిన వైనం బహిరంగ రహస్యమే. అంతర్జాతీయ సమాజం ఒత్తిళ్లతో బ్రిటిష్ ఇండియాలో ఆనాటి పాలకులు సైతం ఆదరించినఉద్యోగుల సమ్మె హక్కుపట్ల ప్రభుత్వ వైఖరి రోజురోజూ అత్యంత దురదృష్టకరంగా పరిణమిస్తోందని బుద్ధిజీవులు అనుకుంటున్నారు. నిజానికి రాజరికం, ప్రజాస్వామ్య వ్యవస్థల మిశ్రమంగా నేటికీ కొనసాగుతున్న బ్రిటన్ కూడా కార్మికుల, ఉద్యోగుల సమ్మె హక్కుని ఆదరిస్తూనే ఉంది. రాజ్యాంగ నిబంధనలననుసరించి తమ సమస్యలు పరిష్కరించుకోవడానికి తెలంగాణ రాష్ట్ర ఉద్యోగులు ప్రయత్నిస్తున్న ప్రతిసారీ ప్రభుత్వం విభిన్నవ్యూహాలూ, ఎత్తులూ, ఎత్తుగడలతో సమ్మె ఏదైనా,ఎవరు చేసినా అంతిమంగా దానిపై ప్రతిపక్ష ప్రేరేపిత తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి నిరోధక, ప్రభుత్వ వ్యతిరేక సమ్మెగా ముద్రవేస్తూ దానిని అణచివేసే ప్రయత్నం చేస్తున్నదని ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న ఆరోపణల్లో నిజానిజాలెలా ఉన్నా ఉద్యోగులు సమస్యల విషవలయంలో చిక్కుకుని విలవిల్లాడినప్పుడే అనివార్యంగా సమ్మెలవైపు వెళ్తారనేది మాత్రం పచ్చినిజం.దానికి కొనసాగింపుగా రాష్ట్రంలో ఉద్యోగులు చేసే ప్రతి సమ్మె ప్రభుత్వ ఒత్తిళ్లతో అర్ధాంతర ముగింపునకు గురవుతున్నదనే వార్తలు నిజమైతే అవి ఉద్యోగుల సంక్షేమానికి హాని కలిగించేవేనని చెప్పక తప్పదు. రాజకీయ పరిశీలకులు ఊహించినట్టుగానే నిన్నటికి నిన్న



9300పై చిలుకు తెలంగాణ రాష్ట్ర జూనియర్ పంచాయతీ కార్యదర్శులు,ఔట్‌సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు సమ్మె విషయంలోనూ అదే జరిగింది. ఎంతో శాంతియుతంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో భాగంగా కొనసాగిన సకల జనుల సమ్మెను గుర్తుచేస్తూ ప్రారంభమైన సమ్మె రెండు వారాలు పూర్తికాకముందే ప్రభుత్వంతో ఏచర్చలూ జరపకుండానే, కాగితాలపై నిర్దిష్ట హామీ ఏదీ రాకుండానే బలవంతపు విరమణకు బలైంది. నిజానికి ఉద్యోగాల్లో చేరినప్పటి నుండి నేటివరకూ వారి ఉద్యోగ జీవనయానం నిప్పుల కొలిమిపై నడకలాగానే కొనసాగిన వైనం గమనార్హం. పంచాయతీ రాజ్ శాఖ నేతృత్వంలో నియామకం చేయబడిన చట్టబద్ధమైన ఎంపిక కమిటీద్వారా నిర్వహించిన రాత పరీక్ష ద్వారా నియామక పత్రాలు పొంది ఉద్యోగంలో చేరిన జె.పి.యస్‌లు స్థానిక సంస్థల్లో జీవిస్తున్న ప్రజల సమస్యల పరిష్కారం కోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అన్నిప్రజాసంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో ఎంతో అంకితభావంతో అమలుపరిచిన ఫలితమే ఈ రోజు స్వచ్ఛసర్వేక్షణ్, గ్రామాల పరిశుభ్రత,మౌలిక సదుపాయాల కల్పన, లాంటి అంశాలలో 79 అవార్డులు ఈ రాష్ట్రం గెలుపొందడానికి కారణంగా గుర్తించక తప్పదు. సదరు విజయాల వేడుకల్లో ప్రజా ప్రతినిధులు, మంత్రులు సంబంధిత అధికారులు ప్రదర్శించిన డాబు,దర్పం కేంద్ర ప్రభుత్వంపై ఎదురుదాడి చేసే ప్రతి సందర్భంలో తమ గ్రామాల్లో పరుగుపెడుతున్న ప్రగతి గురించి మాట్లాడే క్రమంలో ఆప్రగతి రథచక్రలుగా వ్యవహరిస్తున్నజెపియస్‌ల, ఓపియస్‌ల సమస్యల పరిష్కారం పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న వైనం ఆందోళన కలిగిస్తోంది.రాజ్యాంగబద్ధమైన హోదాలో మంత్రిగా వ్యవహరిస్తున్న ప్రజాప్రతినిధి జెపియస్‌లకు సమ్మె చేసే హక్కే లేదని ఆహక్కుని ఒదులుకుంటూ బాండ్ పేపర్‌పై అంగీకార పత్రాన్ని ఇచ్చిన తర్వాతనే వారికి నియామక ఉత్తర్వులు ఇచ్చామని చెప్పడం హాస్యాస్పదమే కాదు చట్టవిరుద్ధం కూడానని న్యాయనిపుణుల నిశ్చితాభిప్రాయం.ఇంతటితో ఆగకుండా సమ్మెను విరమింపచేయడానికి ఉద్యోగుల కుటుంబ సభ్యులను సైతం బెదిరించడానికి ప్రభుత్వం దిగజారడం అత్యంత బాధాకరమని ఇలాంటి సంఘటనలు రాష్ట్ర చరిత్రలో ఎప్పుడూ జరగలేదని ఉద్యోగ సంఘాల నాయకులు వాపోవడం గమనార్హం. రాష్ట్రంలో శాశ్వత ప్రభుత్వ ఉద్యోగులు మూడు సంవత్సరాల సర్వీసుని పూర్తి చేసుకున్న తర్వాత వారి సర్వీసులను రెగ్యులర్ చేయాల్సిందేననే చట్టనిబంధనలు ప్రభుత్వానికి తెలియవా? సర్వీస్ నిబంధనలలో భాగమైన ఈ సాధారణ ప్రక్రియ గొంతెమ్మ కోరికెలా అవుతుంది? వారి సర్వీసులను రెగ్యులర్ చేయడానికి ప్రభుత్వానికి ఉన్న అభ్యంతరాలేమిటి? కారణాలేమైనా ప్రభుత్వం సదరు కాలపరిమితిని నాలుగేళ్ల చేసినా ఓపికతో ఎదురుచూసి ఆ తర్వాతనైనా మా సర్వీసులను రెగ్యులర్ చేయమని ప్రాధేయపడడం వారిని ఉద్యోగంలోంచి తొలగించేంత నెరమేలా అవుతుందో బుద్ధిజీవులకు అర్థం కావడం లేదు. నాలుగేళ్ల ఉద్యోగ జీవనంలో వారిపై అజమాయిషీ కోసమే సృష్టించబడిన ప్రత్యేక అడిషనల్ కలెక్టర్ల వ్యవస్థ నేతృత్వంలో దినదిన గండంగా ఎదుర్కొంటున్న వృత్తిపరమైన, నిధుల కేటాయింపుల పరమైన, వనరుల అందుబాటు, రాజకీయపరమైన ఒత్తిళ్ల నేపథ్యంలో నలభై మంది సహోద్యోగుల బలవంతపు మరణాలను కళ్లారా చూసిన జెపియస్‌లు,ఓపియస్‌లై సదరుమరణాలకు కారణం ఉద్యోగ భద్రత లేకపోవడమేనని గుర్తించి, ఒకవేళ వారి సర్వీసులు రెగ్యులరైజ్ చేసి వుంటే మరణించిన అభాగ్యుల కుటుంబ సభ్యులకు సముచిత నష్టపరిహారంతో పాటు కారుణ్య నియామకాల అవకాశముంటుందని ఆశపడడం తప్పెలాఅవుతుంది. అంతేకాదు తమ దైనందిన ఉద్యోగ జీవనంలో ప్రాణమున్న యంత్రాలుగా పనిచేసిన కార్యదర్శులకు సాధారణ లీవులతోపాటు మెడికల్, మెటర్నిటీ లీవులు అందుబాటులోకి రాకపోవడానికి కారణం వారి సర్వీసులు రెగ్యులరైజ్ కాకపోవడమే. ఈ నేపథ్యంలో విధి నిర్వహణలో భాగంగా ప్రమాదాలలో గాయపడిన లీవ్ సదుపాయం లేక వైద్య లీవ్‌సదుపాయాలు లేక నాలుగేళ్లుగా వారనుభవించిన బాధలు వర్ణనాతీతం. ఇక మెటర్నిటీ సెలవు సదుపాయం లేక మహిళా జూనియర్ గ్రామపంచాయతీ కార్యదర్శులు అనుభవించిన ప్రసవ వేదన హృదయాలను ద్రవింపచేసేదే. ప్రభుత్వం జూనియర్ పంచాయతీ కార్యదర్శుల, ఔట్‌సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శుల సర్వీసుల రెగ్యులరైజేషన్ సమస్యను సానుభూతితో అధ్యయనం చేసి సానుకూలంగా పరిష్కరించేలా చూడాలి. ●

# వైద్యులపై దాడులను అరికట్టే చట్టాలు చేయాలి

డాక్టర్ జి. రవికృష్ణ

భారతీయ వైద్యసంఘం (ఇండియన్ మెడికల్ అసోసియేషన్) ప్రపంచంలోనే అతిపెద్దవృత్తి సంఘం. మన దేశంలో అన్నిరాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాలలో 1750 శాఖలలో నాలుగు లక్షలమంది వైద్యులు సభ్యులుగా ఉన్నారు. మన రాష్ట్రంలో 96శాఖలలో ఇరవైవేలమంది సభ్యులున్నారు. ఐఎమ్ఎ అంటే ప్రైవేట్ వైద్యుల సంఘం అనే అపోహ ఉంది.కానీ ఈ సంఘం సభ్యులు ప్రభుత్వ,ప్రైవేట్ ఆస్పత్రులలో, వైద్య కళాశాలలలో సేవలు అందిస్తున్నారు. ఇటీవల కాలంలో ఆస్పత్రులపై, వైద్యులపై భౌతిక దాడులు దేశవ్యాప్తంగా పెరిగిపోతున్నాయి. గతవారం కేరళలో యువ వైద్యురాలు వందనా దాస్ హత్యకు గురైననేపథ్యంలో వాటిని నివారించి వైద్యులు తమ వైద్యసేవలు నిర్భయంగా, స్వేచ్ఛగా, ప్రశాంత వాతావరణంలో అందించేలా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన చట్టాలు తక్షణం తీసుకురావలసిన అవసరం ఉంది. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 2008లో దేశంలోనే మొట్టమొదటిసారిగా వైద్యులపై, ఆస్పత్రులపై దాడుల నిరోధానికి చట్టంతీసుకువచ్చారు. తర్వాత 14 రాష్ట్రాల్లో ఇదే విధమైన చట్టాన్ని తీసుకురావడం జరిగింది. అయితే అప్పట్లో మన రాష్ట్ర చట్టంలో నేరారోపణ రుజువైన వారికి మూడు సంవత్సరాల కారాగార శిక్ష పొందుపరచడం జరిగింది. ఈ చట్టం ప్రకారం దోషులపై బెయిల్ ఇవ్వడానికి వీలులేని విధంగా అరెస్ట్ చేయడానికి అవకాశం ఉండేది. అయితే పోలీసు మాన్యువల్‌లో ప్రస్తుతం ఏడుసంవత్సరాల కనీస కారాగార శిక్షఉన్న వారిపై మాత్రమే నాన్ బెలబుల్ అరెస్టు చేయడానికి అవకాశం ఉండడంతో ప్రస్తుతం ఉన్న ఆంధ్రప్రదేశ్ వైద్య రక్షణ చట్టంలో సవరణలు చేసి కనీస కారాగార శిక్ష ఏడు సంవత్సరాలకు మార్చి కఠిన చర్యలు తీసుకోవడానికి అనుకూలంగా పటిష్టమైన చట్టాన్ని తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఐఎమ్ఏ డిమాండ్ చేస్తున్నది. డాక్టర్ వందనా దాస్ హత్య తదుపరి కేరళలో ప్రస్తుతమున్న రాష్ట్ర వైద్య రక్షణ చట్టాన్ని కఠినతరం చేస్తామని కేరళరాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. దేశవ్యాప్తంగా అమలు చేయడానికి అనుకూలంగా జాతీయస్థాయిలో వైద్యుల, ఆస్పత్రుల రక్షణచట్టాన్ని తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వానికి ఐఎంఎ జాతీయ సంఘం రాష్ట్రసూచనలు కొన్ని సంవత్సరాలుగా పలుసందర్భాల్లో విజ్ఞప్తి చేస్తున్నప్పటికీ కేంద్రప్రభుత్వం ఏ మాత్రం ఖాతరు చేయకపోవడం శోచనీయం. ఇంకా ఎంతమంది వందన దాస్‌లు ప్రాణాలుకోల్పోతే కేంద్ర ప్రభుత్వానికికనువిప్పు కలుగుతుందో తెలియడం లేదు.ఆస్పత్రుల్లో రోగులు చనిపోయిన సందర్భాలలో చికిత్సలలో లోపాలపై వైద్యులపై వైద్య నిర్లక్ష్యం కేసులు నమోదు చేసే సమయంలో సుప్రీంకోర్టు తీర్పులు పరిగణనలోకి తీసుకోవాలి.ముగ్గురు వైద్య నిపుణుల కమిటీ ప్రాథమిక ఆధారాలున్నాయని నిర్ధారించిన తర్వాత మాత్రమేకేసులు నమోదు చేయాలి. వైద్యులపై నిర్లక్ష్యం ఆరోపణలపై కేసులు నమోదు చేసినప్పటికీ, వైద్యులని అరెస్టు చేయడానికి ఆస్కారం లేదని స్పష్టంగా పేర్కొనడం జరిగింది. దీనికి సంబంధించి నిర్దిష్టమైన ఒకే విధానం అన్నిచోట్ల అమలు చేసేలా పలు రాష్ట్రాల్లో ఉన్న విధంగా రాష్ట్ర హోంశాఖ అన్ని జిల్లాల పోలీసు అధికారులకు, పోలీసు స్టేషన్లకు స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ ఆదేశాలు జారీ చేయాలి. దేశంలో, మనరాష్ట్రంలో అధికశాతం ప్రజలకి వైద్యం ప్రైవేట్ రంగంలోనే అందుతున్నది. ఈ నేపథ్యంలో ప్రైవేట్ ఆస్పత్రులు ఏర్పాటుచేసే సమయంలో ఉన్నవివిధ అనుమతులు, లైసెన్సులు ఏకగవాక్ష విధానంలో ఇవ్వాలి. అందుకు రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలి. రాష్ట్రంలో డాక్టర్ వైయస్సార్ ఆరోగ్యశ్రీ పథకాన్ని అమలు చేస్తూ, ఆరోగ్యశ్రీ పరిధిని మరింత విస్తృతంచేసి అన్నిరకాల జబ్బులను ఇందులో చేర్చడం, కోలుకునే సమయంలో ఆర్థికసహాయం ఇవ్వడం ద్వారా రాష్ట్రంలోని పేద మధ్యతరగతి ప్రజలకు అత్యున్నత స్థాయి వైద్యం అందిస్తున్నది. ఈపథకం మరింత ఎక్కువగా చిన్న పట్టణాలలో కూడా అందుబాటులోకి తేవడానికి ప్రస్తుతం ఉన్న కనీస 50 పడకల నియమాన్ని సడలించి 20పడకల వసతికలిగి,ఆరోగ్యశ్రీ నిబంధనలతో ఏర్పాటు చేసిన ఒకటి లేదా రెండు స్పెషాలిటీలు ఉన్నఆస్పత్రులకు ఆరోగ్యశ్రీ అనుమతులు ఇవ్వాలి. ప్రభుత్వానికి ఈ విషయాన్ని సీరియస్‌గా శీఘ్రంగా పరిశీలించాలి. ఆరోగ్యశ్రీ బకాయిలను పూర్తిస్థాయిలో త్వరితగతిన చెల్లించాలి. అధిక మొత్తంలో పలు ఆరోగ్యశ్రీ ఆస్పత్రులకు రాష్ట్రవ్యాప్తంగా బకాయిలు ఉండడంతో ఆయా ఆస్పత్రులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి.ఆధునిక చికిత్సల కోసం వినియోగించే పరికరాలఖరీదు పెరుగుతూ ఉండడంతో తదనుగుణంగా ప్రభుత్వం చెల్లించే ఆరోగ్యశ్రీ ప్యాకేజీలను పెంచాల్సిన అవసరం ఉంది.●

# ప్రాంతీయ పార్టీలు ఆత్మపరిశీలన చేసుకోవాలి!

అశోక్ దానవత్

రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతున్నవేల అన్ని రాజకీయ పార్టీలు ఓటర్లను వారి పార్టీలవైపు ఆకర్షించుకునే విశ్వప్రయత్నాలు చేస్తున్నాయి. అయితే దీనికోసం రాష్ట్రంలో అధికారంలో ఉన్న భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు వారి అధికార పార్టీ ప్రారంభించిన, అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి గొప్పగా చెప్పుకుంటే, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులూ వారి పార్టీ అధికారంలోకి వస్తే చేయబోయే కార్యక్రమాల గురించి, బిజెపి, బిఆర్‌ఎస్ ప్రభుత్వాల వైఫల్యాలు గురించి ప్రజల్లో ఎండగడుతున్నారు.అయితే ఇది సాధారణంగా ఏరాష్ట్రంలో, ఏ దేశంలో అయినా ఎన్నికలు జరిగేటప్పుడు జరిగే మామూలు సర్వసాధారణ ప్రక్రియ. అయితే కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ ఈ సారి తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రాదు అని తెలిసినా తమ పార్టీ తెలంగాణలో చెప్పుకోదగ్గ సీట్లు తెచ్చుకొని దక్షిణ భారతదేశంలో తమ ఉనికిని చాటుకోవాలని అనేక విధాలుగా ప్రజలను ఆకట్టుకునే ప్రయత్నాలు చేస్తుంది. ఈ ప్రయత్నాలు అందరు చేసేవే అయితే ఈసారి ఎప్పుడు లేని విధంగా కొత్తగా అసలు ఏం జరుగుతుంది? మునుపెన్నడూ లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్నప్పుడు లేని ఈస్థాయి మతవిద్వేశం ఇప్పుడు ఈఎన్నికలకే పునాదులుగా ఎందుకు మారుతుంది? అనే అనేక ప్రశ్నలకు సమాధానాలు కావాలి. అది ఎలాఉన్నా ఈ మత రాజకీయాలు ఇప్పుడు పుట్టుకొస్తున్నాయా అంటే దాని జవాబుకాదు అనే చెప్పాల్సి వస్తుంది. ఎందుకంటే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా అక్కడక్కడ మతఘర్షణలు మనం చూశాం. అయితే ఈ ప్రస్తుత మత విద్వేష రాజకీయాలు దేశంలో తారాస్థాయిలో ఉన్నాయని మనం రోజూ పేపర్లలో మీడియా ఛానల్లలో చదువుతూ, వింటూనే ఉన్నాం. అయితే ఇది ప్రత్యేకంగా అధ్వానస్థితి స్థాయిలో ఉత్తరాది రాష్ట్రాలలో ఉన్న విషయం మనం గ్రహిస్తూనే ఉన్నాం. అంతేకాకుండా ఈ మత రాజకీయాలు ప్రధానంగా ఉత్తరాది రాష్ట్రాల్లో ఉదాహరణకు ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, గుజరాత్, మహారాష్ట్ర, రాజస్థాన్, ఉత్తరాఖండ్, ఇంకా ఇతరరాష్ట్రాల్లో ఎక్కువ ఉన్నది అనేది అనేక విశ్వవిద్యాలయాలు,పరిశోధనలు చేసేసంస్థలు అనేక సందర్భాల్లో తెలియచేశాయి. అయితే దీనికి అనేక కారణాలున్నాయి. అది పక్కన పెడితే దక్షిణాది రాష్ట్రాలు నార్త్ ఈస్ట్ రాష్ట్రాలలో హిందుత్వ మత విద్వేష రాజకీయాలు, వాటి ప్రభావం చాలాతక్కువగా ఉంది అనేది చాలా మేరకు మనకు తెలుసు. అందుకే మత విద్వేషాలను సృష్టించే రాజకీయ పార్టీకి ఇక్కడ పలుకుబడి తక్కువ. అంతేకాకుండా ఉత్తరాది రాష్ట్రాలతో పోల్చుకుంటే దక్షిణాది రాష్ట్రాల్లో సంక్షేమం, ప్రజల్లో తిరుగుబాటుతనం, విద్యావైద్యం, ఇటువంటి అనేక విధానాలలో దక్షిణాది రాష్ట్రాలు సాధారణంగా ముందు వరుసలో నిలుస్తాయి. ఇంకా ఓ కొద్దిశాతం ఓటర్లు అటువంటి పార్టీలను ఆదరించడం అంతంత మాత్రమే. అయితే ఇప్పుడు తెలంగాణ ప్రత్యేకంగా చూసినప్పుడు ఎన్నికల వరకు బిజెపి పార్టీకి పెద్దస్థాయిలో సీట్లే లేని విషయం మనందరికీ తెలిసిందే. సాధారణంగా ఏ పార్టీ అయినా ప్రజాస్వామ్యంలో ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి ఎన్నికల్లో పాల్గొని విజయం సాధిస్తే అందులో ఎటువంటి ఇబ్బంది ఎవరికి ఉండదు. అయితే బిజెపి దానికి విరుద్ధంగా మతవిద్వేషాలను రెచ్చగొట్టి హిందూ ఓట్లను ఆకర్షించే విశ్వప్రయత్నాలు చేస్తుంది. ఇందుకు ఉత్తరాది రాష్ట్రాలే నిదర్శనం. మతవిద్వేషాలు రెచ్చగొట్టి అనేకసార్లు బిజెపి రాజకీయ లబ్ధి పొందింది. దీనికి అనేక రుజువులున్నాయి. దీనికి ప్రధాన ఉదాహరణ ఏప్రిల్ చివరివారంలో చేవెళ్ల నియోజకవర్గంలో కేంద్రహోంశాఖమంత్రి అమిత్‌షా ఇచ్చిన ఉపన్యాసమే. అయితే ముస్లిం సమాజ రిజర్వేషన్లను తెలంగాణలోని దళిత గిరిజన, బిసి ఇతర కులాలకు కలిపి ఎస్సీ,ఎస్టీ బిసిల రిజర్వేషన్ శాతం పెంచనున్నారు. అయితే నిజానికి మనం ఇక్కడ గ్రహించవలసిన విషయం ఏమిటంటే నిజంగా బిజెపికి అంత ప్రజాసంక్షేమం అణగారిన వర్గాల సంక్షేమం గురించి చిత్తశుద్ధిఉందా? ఈ మాట ఎందుకు అనాల్సివస్తుందంటే దాదాపు తొమ్మిదేళ్ల నుంచి కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ కుల జనగణమన చేయాలంటే మాట కూడా మాట్లాడడం లేదు. ముందుకు రావడం లేదు. అటువంటి ఆపార్టీ నిజంగా దళిత, గిరిజన, బిసి ప్రజల సంక్షేమం గురించి ఆలోచిస్తుందా? ఇంకా చెప్పుకుంటూపోతే తొమ్మిదేళ్లలో వీళ్ల కేంద్రంలో అధికారంలో ఉండి గొప్పగా చెప్పుకోదగ్గ సంక్షేమ పథకాలు ఒకటి లేవు. కేవలం అదానీ, అంబానీ, ఇతర కార్పొరేట్ సంస్థలకు దాసీలుగా మారి ఉన్న ప్రజారంగ సంస్థలను ప్రైవేట్‌పరం చేసి ప్రజాధనాన్ని, ప్రజల కష్టార్జితాన్ని బడా కార్పొరేట్ సంస్థలకు మళ్లిస్తున్నారు.ఇంతేకాకుండా దేశవ్యాప్తంగా బిజెపి పార్టీ నాయకులు ప్రజల్లో ఒక ఆందోళనకలిగించే వాతావరణం సృష్టించారు. ఇందులో అణగారిన కులాలవర్గాల ప్రజలే అధికంగా నష్టపోతున్నారు. ఈ మత విద్వేషాలు కేవలం బిజెపి పార్టీ, వారి నాయకులకు మాత్రమే లబ్ధి చేకూరుస్తుంది. ఇదంతా పక్కనపెడితే నిజానికి బిజెపి ప్రభుత్వం అధికారంలో ఉన్నరాష్ట్రాల్లో చూసుకుంటే సంక్షేమం ఎక్కడ పెద్ద చెప్పుకోదగ్గ స్థాయిలో కనబడదు. సంక్షేమ పథకాలున్నా అవి దయనీయస్థితిలో నత్తనడకన అమల్లో ఉన్నాయి. ఉదాహరణకి ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, గుజరాత్ మహారాష్ట్ర లాంటి రాష్ట్రాల్లో దివ్యాంగుల, వితంతు మహిళల, సీనియర్ సిటిజన్ల ఆసరా పెన్షన్లు ఇప్పటికీ రూపాయిలు వెయ్యి దాటకుండా ఉన్నాయి. ఇదే కాకుండా ఇంకా అనేక, సంక్షేమ పథకరంగాల్లో బిజెపి పార్టీ దక్షిణాది రాష్ట్రాలతో పోల్చుకుంటే వెనుకంచిలోఉంది.అయితే ఇప్పుడున్న పార్టీలు ఏమైనా గొప్పగా చేస్తున్నాయా?అంటే వేరే దేశాలతో పోల్చినప్పుడు గొప్పగా చేయలేకపోయి ఉండొచ్చుకానీ ప్రస్తుతం దేశంలో ఉన్నఇతర రాష్ట్రాలదౌర్భాగ్య పరిస్థితి కంటే ఇక్కడున్న ప్రాంతీయ పార్టీ కొద్దోగొప్పో సంక్షేమానికి ప్రధానప్రాధాన్యత ఇస్తుంది. అనేది గ్రహించవలసిన అవసరం కూడా ఉంది. అంతేకాకుండా ఇక్కడ అధికారంలో ఉన్నపార్టీ కూడా తమ ఆత్మపరిశీలన చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఈ రాష్ట్ర సాధన కోసం అనేక వర్గాల ప్రజలు తమ ప్రాణాలను త్యాగం చేశారని గుర్తించవలసిన అవసరం ఉంది. ●

విజయవాడ వార్త





## ఏపిలో టిడిపి,వైసీపీలకు ప్రత్యామ్నాయం

# బిఆర్ఎస్సే

- -31మంది ఎంపీలు ఉండి కేంద్రం నుంచి వైసీపీ ఏం సాధించింది?
- -పోలవరం,రాజధాని నిర్మాణంలో ఆరెండు పార్టీలు విఫలం
- -ఏపిలో అభివృద్ధి శూన్యం,అప్పులు ఘనం
- -అట్టహాసంగా ఏపి బిఆర్ఎస్ రాష్ట్ర కార్యాలయం ప్రారంభం
- -వివిధ జిల్లాల నుంచి పెద్దఎత్తున హాజరైన పార్టీ శ్రేణులు
- --బిఆర్ఎస్ ఏపి అధ్యక్షులు డాక్టర్ తోట చంద్రశేఖర్

**గుంటూరు ప్రతినిధి, మే 21, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌లో వైసీపీ,టిడిపిలకు బిఆర్ఎస్సే ప్రత్యామ్నాయమని భారత రాష్ట్ర సమితి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ తోట చంద్రశేఖర్ అన్నారు.ఆంధ్ర ప్రజలను ఆరెండు పార్టీలు మోసగించాయని తోట చంద్రశేఖర్ విమర్శించారు.ఆదివారం గుంటూరు నగరంలోని ఆటోనగర్ ప్రాంతంలో నూతనంగా ఏర్పాటుచేసిన బిఆర్ఎస్ రాష్ట్ర కార్యాలయాన్ని డాక్టర్ తోట అట్టహాసంగా ప్రారంభించారు.పార్టీ జెండాను ఆవిష్కరించారు.పార్టీ కార్యాలయంలో పూజలు చేశారు.అనంతరం తోట మాట్లాడుతూ టిడిపి,వైసీపీ పార్టీలు రాష్ట్రాన్ని అధోగతి పాలు చేస్తున్నాయని ఆందోళన వ్యక్తంచేశారు.టిడిపి వైఫల్యాలతో విసుగెత్తిని ప్రజలకు మీరే ప్రత్యామ్నాయం లేక వైకాపు ఓటు వేశారన్నారు.అభివృద్ధి శూన్యం,అప్పులు ఘనం అన్న చందంగా ఏపి పరిస్థితి దయనీయంగా మారిందని వాపోయారు.ఆకాల వర్షాలతో అతలాకుతలమైన రైతాంగానికి ప్రభుత్వం సాయమందించలేదని ఆవేదన వ్యక్తంచేశారు.31మంది ఎంపీలు ఉన్నప్పటికీ వైకాపా ప్రత్యేక హోదాపై కేంద్రాన్ని



నిలదీసిన దాఖలాలు లేవన్నారు.విశాఖ ఉక్కు ప్రైవేటు పరం చేస్తుంటే 31మంది ఎంపిలు ఉండి ఏం మాట్లాడటం లేదన్నారు.మోదీ అంటే జగన్‌కు కేసుల భయమని,చంద్రబాబు మోదీతో పొత్తుకు ప్రయత్నాలు చేస్తున్నారని,కానీ సీఎం కేసిఆర్ మాత్రమే మోదీని ధీటుగా ఎదురొ్కంటున్నారని ఆయన్ను నిలదీసే సత్తా కేసిఆర్‌కు ఉందన్నారు.కేసీఆర్‌కు ఒక్క తెలంగాణా ,ఏపి,మహారాష్ట్రలకే కాదని దేశం మొత్తానికి నాయకత్వం వహిస్తారన్నారు.ఏపికి బిఆర్ఎస్ తరుపు ఏపికి చెందినవారే సీఎం అవుతారనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు.ప్రైవేటు పరం చేస్తున్న ప్రభుత్వ రంగ సంస్థలను కేసిఆర్ ప్రధాని కాగానే వాటిని తిరిగి వెనక్కి తీసుకుంటామని బహిరంగంగా ప్రకటించారని ఆయన గుర్తుచేశారు.దేశానికి నాయకత్వం వహించే సత్తా కేసిఆర్‌కు ఉందన్నారు.ఏపికి ప్రత్యేకహోదా విషయం ఏమైందని వైకాపాను ప్రశ్నించారు.విభజన చట్టంలో పేర్కొన్న అంశాలు ఏమయ్యాయని నిలదీశారు.

తెలంగాణాలో రైతులకోసం ప్రవేశపెట్టిన రైతు భీమా,రైతు బంధు పథకాలు దేశవ్యాప్తంగా రైతుల ఆదరణను పొందాయి.ఒక్క గుంట భూమి ఉన్న రైతు సైతం మరణించిన వారంలో ఆ రైతు నామిని ఏకౌంట్‌లో రూ.5లక్షలు జమ అవుతాయి.దేశంలోనే సీనియర్ నేతగా చెప్పుకునే చంద్రబాబుకు ఏనాడైనా ఇలాంటి ఆలోచన తట్టిందా? ఒక కుటుంబంలో ఆ కుటుంబ పెద్ద మరణిస్తే ఎంత ఇబ్బందులు ఉంటాయో తెలుసు కాబట్టి కేసిఆర్ రైతు భీమా అమలు చేస్తున్నారు.రూ.5లక్షల ఆ కుటుంబానికి తక్షణ ఉపశమనంగా ఉంటాయి.సీఎం కేసిఆర్ నాయకత్వంలో తెలంగాణా మోడల్ అభివృద్ధిని ఏపి ప్రజలు కోరుకుంటున్నారు.

బిఆర్ఎస్ రాకతో టిడిపి,వైసీపీ రెండు పార్టీలకు ప్రజలు బుద్ది చెప్పడానికి సిద్దంగా ఉన్నారు.తెలంగాణ ప్రజల అనుభవంలో ఉన్న పథకాలను ఇప్పటికే దేశవ్యాప ్తంగా అమలు చేస్తామని బిఆర్ఎస్ జాతీయ అధ్యక్షుడు,తెలంగాణ సీఎం కేసిఆర్ ప్రకటించారన్నారు.జిఎస్‌డిపి,తలసరి ఆదాయంలో దేశంలో తెలంగాణా ముందుందన్నారు.కానీ ఏపిమాత్రం ఎక్కడో ఉందన్నారు.

అన్ని కులాలు,అన్ని మతాలకు,అన్ని వర్గాల సంక్షేమాన్ని దృష్టిలోపెట్టుకొని కేసిఆర్ పథకాలు రూపొందించారు.వాటిని అమలు చేసి తీరుతారు.ఈ నేపథ్యంలో విజ్ఞులైన ఏపి ప్రజలు అన్ని విధాలుగా ఆలోచించి మీకు మేలు చేసే బిఆర్ఎస్ పార్టీని ఎన్నుకోవాలని,ఆదరించాలని బిఆర్ఎస్ నూతన కార్యాలయం ప్రారంభం సందర్భంగా కోరుతున్నాను,విజ్ఞప్తి చేస్తున్నాను



రానున్న కాలంలో బిఆర్ఎస్ ఏపి రాజకీయాల్లో కీలకపాత్ర పోషించనుందని స్పష్టంచేశారు.

తెలంగాణ రాష్ట్ర 1956వరకు ప్రత్యేక రాష్ట్రంగా ఉందని,ఆ తర్వాత ఆం ధ్ర,తెలంగాణలు కలిశాయని,ఆ యధాతథ స్థితి ప్రస్తుతం ఉందని,ఇందులో విడిపోవడం ఏమిలేదన్నారు.గతంలో హైదరాబాద్ రాష్ట్రంగా ఉండేదని,1948కి ముందు ప్రత్యేకదేశంగా ఉండేదని,అప్పుడు ధనిక దేశంగా ఉండేదన్నారు.హైదరాబాద్‌ను అంతర్జాతీయ నగరంగా రూపొందించడంలో కేసిఆర్,కేటిఆర్‌లు ఎంతో కృషిచేస్తున్నారని,కానీ ఏపిలో ఒక్క నగరం కూడా అభివృద్ధి చేయడం లేదన్నారు.ఏపికి సమర్థ నాయకత్వం లేకపోవడం వల్లనే అనేక సమస్యలు రాజ్యమేలుతున్నాయని ఆయన తెలిపారు.పార్టీలో చేరికలు పార్ ్టీ రాష్ట్ర కార్యాలయం ప్రారంభం సందర్భంగా వివిధ పార్టీలకు చెందిన నాయకులు,యువకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

---

### కారంపూడిలో నీటికి

# కటకట

#### నాలుగు రోజులుగా నీటికి ఇబ్బంది పడుతున్న ప్రజలు

**కారంపూడి, మే 21 ప్రభాతవార్త:** వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలని అధికారులు ఆదేశాలు జారీ చేసినా మండల కేంద్రమైన కారంపూడిలో మాత్రం తాగునీటికి కటకటలాడుతోంది. మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలో ఇందిరా నగర్ కాలనీ, జెండా చెట్టు వద్ద బోర్లను ఏర్పాటు చేసి పట్టణంలోని అన్ని వీధులకు



నీటిని సరఫరా చేసేవారు. జెండా చెట్టు వద్ద ఉన్న బోరు నాలుగు రోజులుగా మరమ్మతులకు గురి కావడంతో ప్రధాన వీధులకు నీటి సరఫరా నిలిచిపోయింది. దీంతో ఆ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అసలే వేసవి కాలం, ఆపై బోర్లు పనిచేయక పంచాయతీ బోర్ల నీరు కూడా రాకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మండు టెండలో దూర ప్రాంతాల నుంచి నీరు తెచ్చుకోలేక నానా బాధలు పడుతున్నారు. కొన్ని బోర్ల నుంచి వచ్చిన నీటిని గ్రామ పంచాయతీ అధికారులు సక్రమంగా వినియోగించలేకపోతున్నారు. అంకాళమ్మ గుడి బజార్లో ఉన్న



పైపులైను నుంచి నీరు వృధాగా మురికి కాలువలో పోతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారు. మరికొన్ని ప్రాంతాల్లో పైపులైన్లు లీకులు ఉన్నా అధికారులు మరమ్మతులు చేయడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ విషయమై గ్రామ పంచాయతీ కార్యదర్శి కసిన్యా నాయక్‌ను వివరణ కోసం ఫోన్ చేయగా, ఆయన స్పందించలేదు. అధికారులు తక్షణమే మరమ్మతులు చేసి నీరు సరఫరా చేయాలని ప్రజలు కోరుతున్నారు.

**సర్పంచ్ ప్రమీలా బాయి తేజానాయక్**

బోరు మరమ్మతు పనులు వేగవంతంగా జరుగుతున్నాయని గ్రామ పంచాయతీ సర్పంచ్ ప్రమీలా బాయి తేజానాయక్ తెలిపారు. నీటిని తక్షణమే విడుదల చేసి నీటి ఎద్దడి లేకుండా చూస్తామని తెలిపారు.

---

## కంటి క్యాన్సర్ అవగాహనపై వైటథాన్ టీషర్టు

**విజయవాడ, ఏప్రియల్ 21, ప్రభాత'వార్త' :** కంటి క్యాన్సర్ అవగాహనపై ఎల్‌వి ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ వారు నిర్వహించిన వైటథాన్ వాక్‌ను ప్రపంచ ఆర్చరీ కోచ్ చెరుకూరి సత్యనారాయణ



ప్రారంబించారు. ఆదివారం ఎల్‌వి ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ క్యాంపస్ నుంచి తాడిగడప సెంటర్ వరకు 500 మంది పైగా వైటథాన్ వాక్‌లో పాల్గొన్నారు. పిల్లల్లో సంభవించే రెటినోబ్లాస్టోమా అనే కంటి క్యాన్సర్ పట్ల అవగాహన కల్పించడానికి నిర్వహించిన ఈ వైటథాన్ వాక్ సందర్భంగా ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ క్యాంపస్ హెడ్ డాక్టర్ అనసూయ కపూర్ మరియు యలమంచిలి హిమబిందు మాట్లాడుతూ సమాజంలో తల్లిదండ్రులు, సంరక్షకులు అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఉందన్నారు. క్యాన్సర్ కణితిని తొలగించి చికిత్స అందించడం ద్వారా పిల్లల జీవితాన్ని నేత్రదృష్టిని కాపాడవచ్చునన్నారు. ముఖ్య అతిధిగా విచ్చేసిన చెరుకూరి సత్యనారాయణ గారికి వారు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

---

## ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్‌లో డా.రెడ్డీస్ లాబ్

**విజయవాడ, ఏప్రియల్ 21, ప్రభాత'వార్త' :** హైపర్ టెన్షన్ నిర్వాహణపై అవగాహన కల్పించినందుకు డాక్టర్ రెడ్డీస్ లేబరేటరీస్ కొత్తగా ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్‌లో స్థానం ఏర్పర్చుకుంది. ప్రపంచ హైపర్ టెన్షన్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మే 17న డాక్టర్ రెడ్డీస్ రూరల్ హెల్త్‌కేర్ టీమ్, ఇండియా హైపర్‌టెన్సివ్ కంట్రోల్ ఇనిషియేట్‌ల సరైన హైపర్ టెన్షన్ ట్రీట్‌మెంట్ ప్రొటోకాల్‌ను అనుసరిస్తామని 30813 మంది వైద్యుల సందేశాలు రాసిన అట్టముక్కలతో అతి పెద్ద గుండె ఆకారంలో ఇన్‌స్టాలేషన్‌ను నిర్మించారు. ఈ కార్యక్రమాన్ని హైపర్‌టెన్సివ్ కంట్రోల్ ఇనిషియేటివ్, భారత ప్రభుత్వ ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రిసెర్చ్, ప్రపంచ ఆరోగ్య సంస్త భారతదేశం కోసం కంట్రీ ఆఫీస్, రిజర్వు టు సేవల్ లైవ్స్ ప్రొటోకాల్‌కు అనుగుణంగా రూపొందించారు.

---

## ఎన్‌హెచ్-30 బాడవ టోల్‌ప్లాజా రైతుల కబ్జా

**ఎ కొండూరు, మే 21, ప్రభాత'వార్త' :** ఎన్‌టిఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం జగదల్‌పూర్ జాతీయ రహదారి-30పై మైలవరం మండలం బాడవటోల్‌ప్లాజా వద్ద ఇరుపక్కల హైవే రోడ్డు మార్జిన్‌ను కొందరు రైతులు ఆక్రమించుకొని మొక్కజొన్న పంట పొత్తులను విత్తనాలను ఎండకు ఆరబెడుతుండటం వల్ల టోల్‌ప్లాజా మార్జిన్‌లో రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్న సంబంధిత టోల్‌ప్లాజా నిర్వాహకులు ఈ రైతులపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా వారికి వత్తాసు పలుకుతుండటం పట్ల ఈ జాతీయ రహదారిపై ప్రయాణించే పలువురు వాహన చోదకులు, నిర్వాహకుల తీరును విమర్శించారు. ఈ టోల్‌ప్లాజా వద్ద ఈ ప్రాంత మొక్కజొన్న పండించిన రైతులు సుమారు నెల రోజులు పైగా ఈ మొక్కజొన్న పొత్తులు, విత్తనాలు ఆక్రమించుకొని వాహన చోదకులకు సైడ్ మార్జిన్ లేకుండా ఆక్రమించుకున్నా సంబంధిత విజయవాడ ఎన్‌హెచ్-30 ఉన్నతాధికారులు కూడా చర్యలు తీసుకోకపోవడం గర్హనీయం. ఇకనైనా ఈ టోల్‌ప్లాజా వద్ద రహదారి ఇరుపక్కల సైడ్ ఆక్రమించుకొనియున్న మొక్కజొన్న విత్తనాలు ఎండబెడుతున్న రైతులపై చర్యలు తీసుకొని ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని పలువురు ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్‌కు, ఎన్‌హెచ్-30 ప్రాజెక్ట్ ఉన్నతాధికారులకు విజయవాడ, ఇబ్రహీంపట్నం, మైలవరం, ఎ కొండూరు, తిరువూరు ప్రాంత ప్రజలు, ప్రయాణీకులు వాహన చోదకులు కోరుతున్నారు.



---

## కామ్రేడ్ 'కొల్లి' భూపోరాట పటిమ మరువలేనిది

**ఎ కొండూరు, మే 21, ప్రభాత'వార్త' :** సిపిఐ పార్టీ ప్రముఖ భూ పోరాట యోధుడు, రైతు బాంధవుడు కామ్రేడ్ కొల్లి నాగేశ్వరరావు తృతీయ వర్ధంతిని ఆదివారం సిపిఐ మండల పార్టీ ఆధ్వర్యంలో గనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం సీనియర్ నాయకుడు కామ్రేడ్ దాడి ఆదినారాయణ మాట్లాడుతూ భూమిలేని పేదలను సమీకరించి ఎర్రజెండా చేతపట్టి ప్రత్యక్ష భూ ఆక్రమణ చేసి ఉమ్మడి కృష్ణాజిల్లాలో వేలాది ఎకరాల భూమిని పేదలకు పంచిపెట్టిన ఘనత కామ్రేడ్ నాగేశ్వరరావుకే దక్కిందని వారి సేవలను దాడి ఆదినారాయణ కొనియాడారు. సిపిఐ మండల కార్యదర్శి మేకల డేవిడ్ మాట్లాడుతూ ఎ కొండూరు మండలం గొల్లమండల గ్రామంలో 700 ఎకరాల అటవీ బంజరు భూమిని ఆక్రమించి ఆ భూమి పేదలకు పట్టాలిచ్చేవరకు పోరాటిన మహోన్నత యోధుడు, అలాగే మైలవరం మండలం కినమెర్ల, రంగాపురం అటవీ భూముల్లో ఎర్రజెండాలు పాతి ఆ భూమి పేదలకు దక్కేవరకు పోరాడిన జననేత నాగేశ్వరరావు పోరాట పటిమను డేవిడ్ శ్లాఘించారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు బి.రాములు, జి.వెంకటరత్నం, ఎం.లక్ష్మయ్య, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.



---

## అలరించిన అలనాటి సినీసౌరభాలు

**గుంటూరు కల్చరల్, మే 21, ప్రభాతవార్త :** స్థానిక బృందావన్‌గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం అన్నమయ్య కళావేదికపై మహతి స్వరసుధ ఆధ్వర్యంలో ఆదివారం సంస్థ అధ్యక్షురాలు పత్రి నిర్మల నిర్వహణలో అలనాటి సినీసౌరభాలు కార్యక్రమాన్ని నిర్వహించారు. గాయని గాయకులు తల్లపురెడ్డి శ్రీనివాసరెడ్డి,బి వీరయ్య,మధుబాబు. శివప్రసాద్,సాంబశివరావు,సాయిబాబా,జరీనా,గాయత్రి దేవి,ఉమాదేవి,రాజ్యలక్ష్మి, ప్రద్యుమ ్న అలనాటి చిత్రాల్లోని గీతాలను మధురంగా గానం చేసి ప్రేక్షకుల మన్ననలు పొందారు.వీరికి కీబోర్డుపై ఆంజనేయులు, తబలపై వెంకట్,ప్యాడ్స్‌పై ఎస్ సురేష్‌కుమార్ చక్కటి వాయిద్య సహకారాన్ని అందించారు.గౌరవాతిథులుగా తల్లపరెడ్డి లక్ష్మి,శ్రీనివాసరెడ్డి దంపతులు, మోదుగుల పాపిరెడ్డి,నూతలపాటి తిరుతపయ్య,ఆలయ పాలకమండలి ఉపాధ్యక్షులు లంకా విజయబాబు పాల్గొని కళాకారులను అభినందించారు.ఏవికె సుజాత వ్యాఖ్యానంతో మదన్మోహన్ నిర్వహణలో కార్యక్రమాలు నిర్వహించారు.

---

# మిని మహానాడును విజయవంతం చేయాలి

చిలకలూరిపేట,మే21,ప్రభాతవార్త: వైద్య ఆరోగ్యశాఖ నిర్వహణలో మంత్రిగా పనిచేస్తున్న విడదల రజిని విఫలమై సమాధానం చెప్పలేక చంద్రబాబు నాయుడును విమర్శిస్తున్నదని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. ఆదివారం తన నివాసంలో ఎర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర అసమర్దత మంత్రులలో చిలకలూరిపేట మంత్రి మొదటి స్దానంలో ఉందని ప్రత్తిపాటి అన్నారు. వంద పడకల ఆసుపత్రి వద్ద సెల్ఫీ ఛాలెంజ్ విసిరితే ఇంతవరకు మంత్రి సమాధానం చెప్పలేదని అన్నారు. టిడిపి అధికారంలో ఉన్నప్పుడు నాబార్డ్ ద్వారా 100 పడకల ఆసుప త్రికి నిధులు తెస్తే ఇంతవరకు పూర్తి చేయలేదని విమరి ్శంచారు. ఫా ్యమిలిడాక్టర్ కాన్సెప్ట్ అట్టర్‌ఫ్లాప్ అయిందని అన్నారు. మంత్రి మీడియా, పత్రికలలో ఆరోగ్యశ్రీ గురించి డబ్బాలు కొట్టుకోవడం తప్ప గ్రౌండ్ రియాలిటీ లేదని అన్నారు. ఏదో ఒక స్టేట్‌మెంట్ ఇచ్చి తిరిగితే సరిపోయిద్దని అనుకుంటే ప్రజలు తగిన విధంగా బుద్ధి చెపుతారని ప్రత్తిపాటి ఈ సందర్భంగా వివరించారు. పసుమర్రులో ఇళ్ల స్దలాల భూసేకరణ, మురికిపూడి వద్ద గ్రానైట్ భూముల విషయం, ముస్లిం మైనారిటిల ఇళ్ల ఖాళేచేసే విషయంలో ఎక్కువసార్లు హైకోర్టునుంచి నోటీసులు అందుకున్న ఏకైక మంత్రి రజిన అని ఈ సందర్బంగా తెలిపారు. అమరావతి రాజధాని ఏడారి, స్మశానం అన్నది ఏవరో అని అందరికి తెలుసన్నారు. అమరావతి రాజధానిలో పేదలకు 3 సెంట్లు ఇవ్వాలని టిడిపి ప్రభుత్వంలోనే ప్రతిపాదనలు పెట్టటం జరిగిందన్నారు. సెంటు విషయంలో రాద్దాంతం చేస్తున్న వైసిపి మంత్రులు వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని ప్రత్తిపాటి అన్నారు. మంగళగిరిలో లబ్ది పొందాలని లోకేష్‌పై కక్ష సాదించాలని కుట్రతోనే రాజధాని ప్రాంతంలో ఇతర ప్రాంతాల వారి ఇళ్లస్దలాలు కేటాయిస్తున్నారని ఈ సందర్బంగా వివరించారు. ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా మంగళగిరిలో లోకేష్ విజయాన్ని ఎవరూ అపలేరని అన్నారు. అబద్దాలను అవలీలగా నమ్మించి రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్న ముఖ్యమంత్రితో పాటు వైకాపా మంత్రులు, ఎమ్మెల్యేలకు ప్రజా కోర్టులో తగిన శిక్ష తప్పదని అన్నారు. పట్టణంతోపాటు గ్రామీణ ప్రాంతాలకు 26 చోట్ల ఎన్టీఆర్ సుజల పథకం ద్వారా సురక్షిత నీరు అందించకుండా ఎందుకు అడ్డుపడుతునా ్నరని ప్రత్తిపాటి ప్రశ్నించారు. రెండు మూడు రోజులలో మున్సిపల్ అధికారులు ఎన్టీఆర్ సుజల పథకం ద్వారా సురక్షిత నీటిని సరఫరా చేయకపోతే మున్సిపల్ కార్యాలయం ముట్టడి చేస్తామని ప్రత్తిపాటి హెచ్చరించారు. మున్సిపల్ కార్యాలయం, పోలీస్‌స్టేషన్ అవినీతి నిలయాలుగా మారిపోయి అధికార పార్టీకి తొత్తులుగా వ్యవహరిస్తున్నారని ప్రత్తిపాటి వివరించారు. సకాలంలో విద్యాదీవెన అందించకుండా ముఖ్యమంత్రి జగన్ విద్యార్దుల జీవితాలతో ఆడుకుంటున్నారని ప్రత్తిపాటి విమర్శించారు. రాష్ట్రంలో అప్రకటిత విద్యుత్ కోతలతో ప్రజలు అల్లాడిపోతున్నా ముఖ్యమంత్రికి చీమ కుట్టినట్లు అయినా లేదని ప్రత్తిపాటి విమర్శించారు.



**సమావేశంలో మాట్లాడుతున్న మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు**

**నేడు నరసరావుపేటలో జరిగే మిని మహానాడును విజయవంతం చేయాలి : మాజీమంత్రి ప్రత్తిపాటి పిలుపు**

పల్నాడు జిల్లా మిని మహానాడులో టిడిపి శ్రేణులందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు, మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు తన నివాసంలో ఆదివారం ఎర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. సోమవారం ఉదయం 10 గంటలకు నరసరావుపేట పట్టణంలోని జమిందార్ ఫంక్షన్ హాల్‌లో మిని మహానాడును నిర్వహిసు ్తన్నట్లు ప్రత్తిపాటి వివరించారు. టిడిపి వ్యవస్దాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు శత జయంతిని పురస్కరించుకొని కార్యకర్తలు, అభిమానుల మధ్య ప్రతి ఏటా రెండు రోజులపాటు మహానాడును పండుగలాగా నిర్వహిస్తున్నామని తెలిపారు. మహానాడుకు మందుగా జిల్లాల స్దాయిలో మిని మహానాడును జరుపుకొని అనంతరం రెండు రోజులపాటు రాష్ట్ర స్దాయిలో జరిగే మహానాడులో పాలుపంచుకుంటామని ప్రతి ్పాటి వివరించారు. వైసిపి ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక తీరు,క్షేత్ర స్దాయిలో టిడిపిపార్టీని బలోపేతం చేసేందుకు ఈ మహానాడులో ప్రణాళిక రూపొందించడం జరుగుతుందని అన్నారు. కావున ఈ మిని, రాష్ట్ర మహానాడులో రాష్ట్ర, జిల్లా, మండల, పట్టణ, క్లష్టర్, బూత్ నాయకులు, టిడిపి కౌన్సిలర్లు, గ్రామ పార్టీ నాయకులు పాలొ ్గని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## రంగస్థల నటులు తెనాలి సుబ్బారావుకు ఎన్టీఆర్ పురస్కారం

**తెనాలి,మే 21, ప్రభాత వార్త :** మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ సారధ్యంలో తెనాలిలో కొనసాగుతున్న ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం సాయంత్రం పెన్షనర్స్ అసోసియేషన్ హాలులో నిర్వహించిన సమీక్షా కార్యక్రమంలో రాజకీయ రంగంలో ఎన్టీఆర్ ఎందుకు శకపురుషుడు అనే అంశంపై షేక్ నాసర్ అహ్మద్, డాక్టర్ ఆవుల చక్రవర్తి వక్తలుగా పాల్గొని సుదీర్ఘ ఉపన్యాసం చేశారు. సినిమా పరిశ్రమ ద్వారా నందమూరి తారక రామారావు ప్రేక్షక జన హృదయాల్లో ఏర్పర్చుకు



న్న సముచిత స్థానం నిలబెట్టుకునే దిశగా పేద వర్గాలకు తన వంతుగా మేలు చేయాలన్న మహా సంకల్పం నుండి తెలుగుదేశం పార్టీని ప్రజల్లోకి తీసుకువచ్చారని తద్వారా తొమ్మిది నెలల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి స్థాయికి ప్రజలు ఆయనను తీసుకువెళ్ళాలరని, ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం ఏర్పర్చుకున్న నందమూరి తారక రామారావు శకపురుషుడిగా రాజకీయ రంగంలో కూడా నిలిచిపోతారని వక్తలు తమ ప్రసంగాల్లో పేర్కొన్నారు. ముఖ్యమంత్రిగా ఎన్టీఆర్ పేద వర్గాల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలనే, కాలానుగుణంగా పేర్లు మార్చి కొనసాగిస్తున్న క్రమాన్ని మనం చూస్తున్నామని, ఆ దిశగా ఎన్టీఆర్ రాజకీయ రంగంలో శకపురుషుడని అన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ సాంఘీక, రంగస్థల నటులు తెనాలి సుబ్బారావును ఎన్టీఆర్ పురస్కారంతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్స్ అసోసియేషన్ హాల్ సెక్రటరీ బొమ్మదేవర వెంకటేశ్వరరావును సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అయినాల మల్లేశ్వరరావు, దేవరపల్లి భవాని, ఈదర శ్రీనివాసరావు, ఎన్టీఆర్ జగన్, ముప్పానేని రాఘవరావు, మాదల కోటేశ్వరరావు, కంకిపాటి శ్రీనివాసరావు, గుర్రం సత్యనారాయణ, పినపాటి రవీంద్ర, కంచర్ల ఏడుకొండలు, వేమలపల్లి మల్లిఖార్జునరావు, అలపర్తి వెంకటేశ్వరరావు, వెలగా సుభాష్‌చంద్రబోస్, బెల్లంకొండ వెంకట్, శివప్రసాద్, తదితర ఎన్టీఆర్ అభిమానులు, తెలుగుదేశం పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## భారతదేశాన్ని ప్రపంచ దేశాల సరసన నిలిపిన రాజీవ్ సేవలు

**పొన్నూరు,మే 21 ప్రభాతవార్త:** తన సంస్కరణలతో భారతదేశాన్ని ప్రపంచ దేశాల సరసన నిలిపిన ఘనత రాజీవ్ ది అని,దేశంలో శాస్త్ర సాంకేతిక రంగాల అభివృద్ధికి బీజం వేసిన మహోన్నత పాలనాదక్షుడు శ్రీరాజీవ్ అని పొన్నూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జక్కా శ్రీనివాస్ అన్నారు.మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ 32 వ వర్ధంతిని పురస్కరించుకుని పట్టణంలోని రాజీవ్‌చౌక్ నందలి శ్రీరాజీవ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన శ్రీనివాస్ రాజీవ్ సేవలను కొనియాడారు.రాజీవ్‌గాంధీ ప్రత్యేక పరిస్థితుల్లో రాజీయారంగ్రేటం చేసినప్పటికీ అనతికాలంలోనే తనదైన శైలిలో రాణించారని,దేశంలో



ఆనాడు ప్రబలియున్న నిరుద్యోగ సమస్యను రూపుమాపటానికి అవిరళ కృషి చేసారని,ఆయన ఆలోచన,ఆచరణల చలవే నేడు భారతదేశం ఐటి రంగంలో ప్రపంచదేశాలతో రాణిస్తుందని,పేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేదరిక నిర్మూలన గావించారని తెలిపారు.కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అద్యక్షులు సాంబయ్య,కూరపాటి సతీష్,గౌస్,మండల కాంగ్రెస్ అద్యక్షులు చలికొండ రవి,ఫణి,తిక్కినేని వేణు,పక్కేల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## గణపవరంలో ఘనంగా ముగిసిన శ్రీఉర్లమ్మ తల్లి కొలుపులు

**పొన్నూరు,మే 21 ప్రభాతవార్త:** కర్లపాలెం మండలం గణపవరం గ్రామంలో గత 21 రోజులుగా జరుగుతున్న గ్రామ దేవత శ్రీఉర్లమ్మ తల్లి కొలుపులు ఆదివారంతో ఘనంగా ముగిసాయి.గ్రామదేవతను గ్రామంలో ఉన్న అన్ని ప్రధాన రహదారుల వెంట అంగరంగ వైభవంగా ఊరేగించి అందరూ ప్రత్యేక మొక్కులు చెల్లించుకున్నారు.సుదూర ప్రాంతాల్లో ఉన్న గ్రామస్తులు సైతం ఈ కొలుపుల కోసం గ్రామానికి విచ్చేసి ఎంతో సంతోషంగా గ్రామస్తులతో గడిపారు.వారి స్థాయి మరిచి కొలుపుల్లో గ్రామ దేవత ముందు డాన్సులు వేసారు.మరల కలుసుకునే వరకు కాపాడాలని దేవతను వేడుకున్నారు.గ్రామ సర్పంచ్ అంకమ్మ,ఉప సర్పంచ్ అంకిరెడ్డి రవికుమార్ గ్రామ పెద్దల ఆద్వర్యంలో ఎటువంటి అసూకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేసారు.

## సినీనటుడు అజయ్ ఘోష్‌ను పరామర్శించిన కంకణాల శంకర్

**మంగళగిరి, మే 21, ప్రభాతవార్త :** పుష్ప సినిమాలో నటించిన సినీనటుడు అజయ్‌ఘోష్‌ను మంగళగిరి జనసేన నాయకుడు కంకణాల శం కర్ పరామర్శిం చారు.ఇటీవల అధిక ఉష్ణోగ్ర తల నేపధ్యంలో అజయ్ ఘోష్ మాతృమూర్తి మృతిచెం దారు.బాపట్ల జిల్లా,వేటపాలెంలోని ఆయన



నివాసంలో కంకణాల శంకర్ ఆదివారం కలసి పరామరి ్శంచారు.కంకణాల శంకర్‌తో పాటు నాయకులు సురేష్,హనుమంతరావు,రేవంత్,కె.సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ వర్ధంతి కార్యక్రమం

**మంగళగిరి, మే 21, ప్రభాతవార్త :** మంగళగిరి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌చార్జి షేక్ సలీం ఆధ్వర్యంలో భారత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.కార్యక్రమంలో హనుమంతరావు గోలి సాంబశివరావు,పఠాన్ సుభాని,మాలిక్ జాన్,తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో పోలీస్ అధికారుల పల్లెనిద్ర

**నరసరావుపేట, మే 21 ప్రభాతవార్త :** పట్టణంలోని 12వ వార్డు పరిధిలో వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ సి.ఐ. అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో పల్లెనిద్ర కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రకాష్‌నగర్, రెడ్ల బజార్, షాలేంనగర్, బాపనయ్యనగర్ తదితర ప్రాంతాల నివాసితులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. సి.ఐ. అశోక్‌కుమార్‌తో పాటు వార్డు ఇన్‌ఛార్జి భూమిరెడ్డి కొండారెడ్డి, ప్రముఖులు భూమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, స్థానిక నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సి.ఐ. అశోక్‌కుమార్ మాట్లాడుతూ చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. చట్టం గురించి తెలుసుకోవాలని తెలిపారు. జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి ఆదేశాల మేరకు ప్రజల వద్దకే పోలీస్ వ్యవస్థ వస్తుందని, శాంతిభద్రతలకు సంబంధించి ఎటువంటి ఇబ్బందులు ఉన్నా తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామన్నారు. దౌర్జన్యాలు, రౌడీయిజం వంటి వాటిని సహించబోమన్నారు. ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే వారిపై చట్ట ప్రకారం కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**పట్టణంలోని 3వ వార్డులో...**పట్టణంలోని 3వ వార్డులో టూటౌన్ సి.ఐ. వీరేంద్ర ఆధ్వర్యంలో పల్లెనిద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. 2,3,5 సచివాలయాలకు సంబంధించి ఈ కార్యక్రమం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం జరుగుతుందని సి.ఐ. వీరేంద్ర తెలియజేశారు. వార్డులో నెలకొన్న సమస్యలను ఈ సందర్భంగా అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి సమస్యలు ఉన్నా నేరుగా తమను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కందుల ఎజ్రా, మల్లెల అశోక్, పౌలు, నాజర్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో పరస్పర దాడి... కేసు నమోదు

**నకరికల్లు, మే 21 ప్రభాతవార్త :** నకరికల్లు పోలీస్‌స్టేషన్ పరిధిలో మద్యం మత్తులో నకరికల్లు పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుళ్ళుగా విధులు నిర్వహిస్తున్న ఇరువురు, దాడి కేసులో నిందితునిగా ఉన్న వ్యక్తి పరస్పర దాడులు చేసుకున్నారు. కాగా మద్యం సీసాలతో ఒకరినొకరు కొట్టుకోగా సదరు కానిస్టేబుళ్ళు తమ అధికారంలో పాపారావు అనే వ్యక్తిపై కేసు నమోదు చేసి స్టేషన్‌లో పెట్టారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. చల్లగుండ్ల గ్రామానికి చెందిన పాపారావు అనే వ్యక్తికి అడ్డరోడ్డు వద్ద ఉన్న పంజాబీ దాబా గార్డెన్ యజమానితో కొద్ది రోజుల క్రితం ఘర్షణ జరిగింది. ఈ సంఘటనలో దాబా ఓనర్ పాపారావుపై కేసు పెట్టారు. ఈ కేసును స్టేషన్‌లో ఉన్న ఇరువురు పోలీసులు స్టేషన్ అధికారి సహకారంతో మాఫీ చేసినట్లు చెప్తున్నారు. తన వద్ద నుండి రూ.3 వేలు లంచం సైతం సదరు కానిస్టేబుళ్ళు తీసుకున్నారని పాపారావు తెలిపారు. అనంతరం శనివారం హోటల్‌లో తమకు మద్యం ఇప్పించాలని కానిస్టేబుళ్ళు డిమాండ్ చేయడంతో అది ఏర్పాటు చేశానని ఆయన తెలిపారు. అయితే మద్యం సేవిస్తున్న సమయంలో కానిస్టేబుళ్ళకు, పాపారావుకు మధ్య వివాదం జరిగి ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. మద్యం సీసాలను పగులకొట్టి దాడి జరగడంతో రెండు వర్గాలకు గాయాలయ్యాయి. అయితే ఈ సంఘటనలో పాపారావుపై అప్పటికప్పుడు 307 సెక్షన్ కింద కేసు నమోదు చేసి స్టేషన్‌లో వేసి కొట్టారు. దీనిపై బాధితుని తరపువారు న్యాయం చేయాల్సిన పోలీసులు, బాధ్యతాయుతంగా ఉండాల్సిన పోలీస్‌స్టేషన్ అధికారి లంచాలు తీసుకొని బెదిరింపులకు పాల్పడి అక్రమ కేసులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా ఎస్పీకి ఈ సంఘటనపై ఫిర్యాదు చేస్తామని బాధితులు తెలిపారు.

# బాపట్ల జిల్లా వార్త



● వేమూరు ● రేపల్లె ● బాపట్ల ● పర్చూరు ● అద్దంకి ● చీరాల

## జాతీయ వాద జర్నలిజానికి స్ఫూర్తి నారదముని సంప్రదాయం

తెనాలి, మే 21, ప్రభాత వార్త : విశ్వజన శ్రేయస్సు కోసం విశ్వమానవవ కళ్యాణం కోసం నాదరముని త్రిలోక సంచారిగా పేరు గాంచారని వక్తలు తమ ప్రసంగాల్లో పేర్కొన్నారు. విశ్వసంవాద కేంద్రం ఆంధ్రప్రదేశ్ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం నారదమహర్షి జయంతి కార్యక్రమాన్ని శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి ఆలయ ప్రాంగణంలోని గీతా మందిరంలో నిర్వహించారు. అవ్వారు శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో నారదజయంతి విశిష్టతను వక్తలు



విపులీకరించారు. త్రిలోక సంచారి అయిన నారదుడు ఒక వ్యవస్థ అని సమాచారాన్ని మరొకరికి చేరవేయడం ద్వారా విశ్వకళ్యాణం ఆకాంక్ష మాత్రమే ఉన్న, కలహా ప్రియుడు నారదమహర్షి అని లోకంలో అంటుంటారని ఆ కలహం వెనుక లోక కళ్యాణం కూడా ఉందని వక్తలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీనియర్ పాత్రికేయులు యట్టంశెట్టి హనుమంతరావు, ఎ.వి.సత్యదేవ్‌స్వామి, ఎలక్ట్రానిక్ మీడియా నుండి అన్నం కమలాకర్, సీనియర్ ఫోటోగ్రాఫర్ చుక్కా శ్రీనివాసరావులను నారద జయంతి వేళ సత్కరించారు. కార్యక్రమానుద్దేశించి అవ్వారు శ్రీనివాసరావు మాట్లాడుతూ జాతీయ వాద జర్నలిజం ముఖ్య ఉద్దేశ్యం ఉన్నది ఉన్నట్లుగా చెప్పడమేనని, మనగతం, వర్తమానం, భవిష్యత్తు అనుసంధానం చేసుకుంటూ విశదీకరించే విధానం జాతీయ విధానంగా పరడవిల్లుతుందని, ఆ దిశగా విలేఖరి వ్యవస్థ సమాజ హితాన్ని కాంక్షిస్తూ తమ కార్యచరణలో ముందుకు సాగాలని కోరారు. కార్యక్రమంలో ఈదర వెంకట పూర్ణచంద్, దాసరి మురళీకాంత్, కాటూరి రవిచంద్ర, త్రిపురమల్లు హనుమత్‌ప్రసాద్, సి.హెచ్.పవన్, తదితర శివశక్తి, ఆర్‌ఎస్‌ఎస్ సంఘీయ సభ్యులు పాల్గొన్నారు.

## మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడిన వ్యక్తి అరెస్టు

**తెనాలి, మే 21, ప్రభాత వార్త :**

స్థానిక ముత్తెంశెట్టిపాలెంలో మైనర్ బాలికపై కొప్పులరాజు అనే వ్యక్తి అత్యాచారానికి పాల్పడిన ఉదంతం ఆ బాలికల తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు ఆదివారం వెలుగు చూసింది. ఒన్‌టౌన్ పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. కొప్పుల రాజు అనే వ్యక్తి మైనర్ బాలికకు మాయమాటలు చెప్పి తన ఇంట్లోకి తీసుకువెళ్ళి అత్యాచారానికి పాల్పడినట్లు బాలికల తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు జరిపి నిందితుడు రాజును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గతంలో కూడా ఇలాంటి సంఘటనలకు పాల్పడిన నేరచరిత్ర, ఆరోపణలు రాజుపై ఉన్నట్లు సమాచారం.

## నందులపేటలో యువతి ఆత్మహత్య

**తెనాలి,మే 21, ప్రభాత వార్త :** నందులపేటలో ఓ వ్యక్తితో సహజీవనం చేస్తున్న రమ్య అనే యువతి ఆదివారం తాను ఉంటున్న ఇంట్లో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఉదంతం ఆదివారం వెలుగు చూసింది. టూటౌన్ పోలీసులు కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. చెరుకుపల్లి మండలం గూడవల్లికి చెందిన తురుమెళ్ళ రమ్య (22)గత కొంత కాలంగా నందుపేటలో ఒంటరిగా నివాసం ఉంటూ ఆ ప్రాంతానికి చెందిన యువకుడితో మూడేళ్ళుగా సహజీవనం చేస్తుంది. ఆ ఇరువురి మధ్య చోటు చేసుకున్న వివాదాల నేపధ్యంలో సహజీవనం చేస్తున్న యువకుడు రమ్యకు దూరంగా ఉంటున్నారు. ఈ నేపధ్యంలో తమ కుటుంబ సభ్యులకు శనివారం రాత్రి ఫోన్ చేసి తాను ఆత్మహత్య చేసుకుంటున్నట్లు చెప్పింది. ఆ తరువాత ఎన్ని సార్లు ఫోన్ చేసినా ఫోన్ తీయకపోవడంతో ఉదయాన్నే రమ్య కుటుంబ సభ్యులు తెనాలి నందులపేటలో రమ్య నివశిస్తున్న ఇంటికి వెళ్ళి చూడగా ఇంట్లోనే ఫ్యాన్‌కు చీరతో ఉరి వేసుకున్నట్లు గుర్తించారు. రమ్య మృతదేహాన్ని పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

## తెనాలిలో హిందూ సామ్రాజ్య దినోత్సవ శోభాయాత్రకు ఏర్పాట్లు


**తెనాలి,మే 21, ప్రభాత వార్త :** హిందూ బంధువుల ఆదర్శ పురుషుడు హిందూ సామ్రాజ్య స్థాపకుడు చత్రపతి శివాజీ పట్టాభిషేక దినోత్సవమైన జూన్ 2న తెనాలిలో హిందూ సామ్రాజ్య దినోత్సవ శోభాయాత్రను హిందూ ఏక్తా సంఘటన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహక కమిటీ ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో పేర్కొంది. పార్టీలకు అతీతంగా, కులాలకు అతీతంగా హిందూవులంతా సమైఖ్యంగా తమ ఉనికిని చాటుకుంటూ తోటి వారికి తోడ్పడే శుభలక్షణాన్ని పెంపొందించు కుంటూ ముందుకు సాగాలనే మహాదాశయం



తో తెనాలి ప్రాంతంలో హిందూ సామ్రాజ్య దినోత్సవాన్ని ప్రతి ఏటా నిర్వహించుకోవడం ఒక ఆనవాయితీగా కొనసాగుతుందని, అదే సాంప్రదాయాన్ని మరింత బలోపేతంగా కొనసాగించే క్రమంలో శోభాయాత్ర బైక్ ర్యాలీని నిర్వహించే కార్యచరణపై కమిటీ సుదీర్ఘంగా సమీక్షించింది. ఈ క్రమంలో పార్టీలకు అతీతంగా పలువురు హిందూ బంధువులు తమ అభిప్రాయాలను వెల్లడించి తమ ద్వారా అందించే సహకారాన్ని కూడా తెలియజేశారు. కులాల వారీగా కొమ్మలు రెమ్మలుగా విడిపోతున్న హిందూ సమాజం ఐక్యతను చాటుకోవాల్సిన అవసరం, మన భవిష్యత్ తరాలకు హిందూ సంస్కృతిని తెలియజెప్పడానికి ప్రతి హిందువు కులం కార్డును పక్కనపెట్టి సమైక్యంగా హిందూ ఐక్యతను చాటుకోవాల్సిన అవసరం ఉందని వక్తలు ముక్తకంఠంతో నినదించారు. ఈ సందర్భంగా ప్రచార బ్రోచర్లను, గోడ పత్రికలను ఆవిష్కరించారు. 2వ తేది జరిగే శోభాయాత్ర చెంచుపేట వ్యవసాయ మార్కెట్ యార్డు సెంటర్ నుండి బుర్రిపాలెం రోడ్డులోని రత్నాటాకీస్ సెంటర్ వరకు వివిధ కూడళ్ళ మీదుగా కొనసాగుతుందని, ప్రతి హిందు బంధువు హిందూ ఏక్తా సంఘటన ద్వారా సమైక్యతను చాటాలని వక్తలు కోరారు. ఈ కార్యక్రమంలో అవ్వారు శ్రీనివాసరావు, త్రిపురమల్లు హనుమంతరావు, వి.కృష్ణరామరాజు, సి.హెచ్.పవన్, ఈదర వెంకట పూర్ణచంద్, చందు రామారావు, పాటిబండ్ల రామకృష్ణ, దాసరి మురళీకాంత్, కాటూరి రవిచంద్ర, బి.నాగరాజు, తదితర సంఘీయ సభ్యులు పాల్గొన్నారు.

## ఆర్‌సిఎం చర్చి ప్రాంగణంలో ఉచిత మెగా వైద్య శిబిరం

**తెనాలి,మే 21, ప్రభాత వార్త :** స్థానిక చెంచుపేట ఆర్‌సిఎం చర్చి ప్రాంగణంలో ఆదివారం హ్యాపీ మల్టీ స్పెషాల్టీ హాస్పటల్, రెడ్‌క్రాస్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హ్యాపీ హాస్పటల్ ఎండి డాక్టర్ పవని ప్రియాంక, ఇన్‌టి స్పెషలిస్టు డాక్టర్ అరుణ్‌లు వైద్య సేవలు అందించారు. 250మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమానుద్దేశించి డాక్టర్ పవని ప్రియాంక మాట్లాడుతూ వేసవి సీజన్‌లో సంక్రమించే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.



ప్రధానంగా వడగాల్పుల వల్ల శరీరంలో తేమశాతం తగ్గిపోవడం ద్వారా వచ్చే సమస్యలను నియంత్రించుకునేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. డ్రీ హైడేషన్ కారణంగా మనిషి తాను ఉన్న స్థితిని గురించి నిరసానికి లోనై అపస్మారక స్థితికి వెళ్ళడం జరుగుతుందని వేసవి ఎండ తీవ్రతను కట్టుకునేందుకు దాహార్తిని నియంత్రించుకునేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. చల్లని మజ్జిగ, కొబ్బరి నీళ్ళు, తీసుకోవడంతో పాటు ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న సమయంలో బయటకు రాకుండా తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ కార్యదర్శి యు.భానుమతి, యస్.సురేంద్ర, డాక్టర్ ధనుంజయ్, లక్ష్మీప్రసన్న, వసంతలక్ష్మీ, మనోజ్ఞ, చర్చి ఫాస్టర్ విజయానంద్, ఎన్.శ్రీమన్నారాయణ, మరియదాసు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయితీ కార్యాలయంలో ఉచిత వైద్య శిబిరం

**తెనాలి,మే 21, ప్రభాత వార్త :** మండలంలోని పెదరావూరు గ్రామ పంచాయితీ కార్యాలయంలో ఆదివారం అంజనీ సూపర్‌స్పెషాలిటీ హాస్పటల్ గుంటూరు వారి సౌజన్యంతో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయగా గ్రామ సర్పంచ్ కాకి రమాదేవి, డాక్టర్ యామిని మీనాక్షిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా షుగర్, బిపి, ఇసిజి, కిడ్నీ, లివర్‌కు సంబంధించిన పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమానుద్దేశించి డాక్టర్ యామిని మీనాక్షి మాట్లాడుతూ ప్రతి నెల 3వ ఆదివారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేస్తామని, గ్రామప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయభాస్కర్, పాల ఉత్పత్తిదారుల సంఘం ప్రెసిడెంట్ శాఖమూరి వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ మాదల భానుప్రసాద్, గోగినేని రత్తయ్య, దావులూరి శ్రీనివాసరావు, కొత్త భరణి, నాగేశ్వరరావు, కాకి మనోజ్ పాల్గొన్నారు.

## టిడిపి ఆధ్వర్యంలో బిసిల ఐక్య కార్యాచరణ సమావేశం

**నరసరావుపేట, మే 21 ప్రభాతవార్త :** టిడిపి ఆధ్వర్యంలో బిసిల ఐక్య కార్యాచరణ సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. సమావేశానికి రాష్ట్ర పార్టీ నాయకులతో పాటు టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ అరవింద్‌బాబు మాట్లాడుతూ బిసిల సంక్షేమం, అభివృద్ధి కోసం నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ చేస్తున్న కృషి వెలకట్టలేనిదని తెలిపారు. మొదటి నుండి బిసిలకు తెలుగుదేశం పార్టీ పెద్దపీఠ



వేస్తుందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం నిధులు లేని కార్పోరేషన్లను బిసిలకు ఏర్పాటు చేసిందన్నారు. ఆయా కార్పోరేషన్లకు నిధులు లేకుండా ఏ విధంగా ముందుకు వెళ్తుందని ప్రశ్నించారు. బిసి సంఘాలన్నీ ఒకటిగా మారి రాష్ట్ర భవిష్యత్తును సాధించుకోవాలన్నారు. తెలుగుదేశంపార్టీని రానున్న ఎన్నికల్లో గెలిపించుకోవాలన్నారు. టిడిపి వస్తే టిడిపి ఆదరణ వంటి పథకాలతో బిసిలలోని కుల వృత్తుల వారికి పనిముట్లు అందించి వారికి ప్రోత్సాహం అందిస్తారని తెలిపారు. ఎందరో బిసి నాయకులను అధికారపార్టీ నాయకులు ఇబ్బంది పెడుతున్నారని తెలిపారు. అదే విధంగా బిసిలకు మెడికల్ సీట్లలో రిజర్వేషన్ల కోసం పోరాటం జరుగుతుందని, అందుకు తెలుగుదేశం పార్టీ పూర్తి మద్దతునిస్తుందని తెలిపారు. ప్రజా మద్దతుతో 2024 ఎన్నికల్లో ఎమ్మెల్యేగా నరసరావుపేట నుండి తాను గెలుస్తానని ఈ సందర్భంగా డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలియజేశారు.

## సంతగుడిపాడులో ఇదేమి కర్మ రాష్ట్రానికి కార్యక్రమం

**రొంపిచర్ల, మే 21 ప్రభాతవార్త :** మండలంలోని సంతగుడిపాడు గ్రామంలో టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ఆధ్వర్యంలో ఇదేమి కర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నాలుగేళ్ల పాలనలో రాష్ట్రంలో అన్యాయాలు, అక్రమాలు, దౌర్జ న్యాలు పెరిగాయన్నారు. ఎమ్మెల్యే లు, ప్రజా ప్రతినిధులు ఇష్టా రాజ్యంగా ప్రజాధనాన్ని దోచుకుం టున్నారని తెలిపారు. నియోజక వర్గంలో ఎక్కడ చూసినా ఇసుక, గంజాయి, మట్టి, గుట్కా దందాలు



పెరిగాయన్నారు. ప్రతి నిత్యం మట్టి అక్రమ రవాణా జరుగుతుందన్నారు. పేదల రేషన్ బియ్యం అక్రమ మార్గంలో బయటకు వెళ్తుందన్నారు. ప్రభుత్వ అధికారులు అక్రమాలు జరుగుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. ఎవరైనా అవినీతిని ప్రశ్నిస్తే వారిపై అక్రమ కేసులు పెడుతున్నారన్నారు. అనూష అనే యువతి హత్య జరిగితే ఆ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా నిలిచిందన్నారు. రాష్ట్రంలోనూ తెలుగుదేశం పార్టీ కుటుంబాలకు అన్యాయం జరిగితే చంద్రబాబు తక్షణమే స్పందించి వారికి అండగా నిలుస్తున్నారని తెలిపారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, నియోజకవర్గంలో శాంతి లభించాలన్నా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని డాక్టర్ అరవింద్‌బాబు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పులిమి రామిరెడ్డి, రమణారెడ్డి, కోటమ్మ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## రాజీవ్‌గాంధీ వర్ధంతి

**నరసరావుపేట, మే 21 ప్రభాతవార్త :** కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో ఆదివారం మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం రాజీవ్‌గాంధీ చిత్రపటానికి డిసిసి అధ్యక్షులు జి.అలెగ్జాండర్ సుధాకర్



ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అతి చిన్న వయస్సులోనే భారత ప్రధానిగా రాజీవ్ బాధ్యతలను నిర్వహించారని తెలిపారు. కోట్లాది మంది ప్రజలతో నేరుగా ఆయన సభలు నిర్వహించేవారని తెలిపారు. భారతదేశ ఐక్యతను పరిరక్షిస్తూ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని దేశానికి తీసుకువచ్చారన్నారు. ఆయన వర్ధంతి రోజున జాతీయ తీవ్రవాద వ్యతిరేక దినోత్సవాన్ని నిర్వహిస్తూ ఉంటామని తెలిపారు. వారి ఆశయాలకు అనుగుణంగా కాంగ్రెస్‌పార్టీని ముందుకు తీసుకెళ్తామని అలెగ్జాండర్ సుధాకర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు భాష, కృష్ణ, రవికిషోర్, నాగేంద్ర, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

**గురజాల, మే 21 ప్రభాతవార్త:** పట్టణంలోని చల్లగుండ్ల గార్డెన్స్‌లో ఆదివారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. డాక్టర్ చల్లగుండ్ల శ్రీనివాస్ సహకారంతో పెదకాకాని శంకర కంటి ఆసుపత్రి, జిల్లా అంధత్వ నివారణ సంస్థ



సంయుక్త ఆధ్వర్యాన ఈ వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని సీనియర్ వైద్యుడు చల్లగుండ్ల శ్రీరామమూర్తి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ శిబిరానికి 1226 మంది హాజరుకాగా వారిలో 532 మందిని కంటి శుక్లాల శస్త్ర చికిత్స నిమిత్తం శంకర కంటి ఆసుపత్రికి రిఫర్ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు అపర్ణ, రూతుజ, బండారు చిరంజీవి, చల్లగుండ్ల రామచంద్రయ్య, అక్కినపల్లి సైదులు, తన్నేటి బుచ్చిబాబు, సూదిరెడ్డి చిన లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ కార్యకర్తలకు అండగా ఉంటాం

**కారంపూడి, మే 21 ప్రభాతవార్త:** అధికారంలో ఉన్నా లేకున్నా టీడీపీ కార్యకర్తలకు అండగా ఉంటామని టీడీపీ నాయకులు ఆదివారం తెలిపారు. మండలంలోని ఒప్పిచర్లలో టీడీపీ కార్యకర్త మొగిలి నాగేశ్వరరావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో అతని కుటుంబసభ్యులకు టీడీపీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి రూ. 5 వేల



ఆర్థికసాయాన్ని పార్టీ నేతల ద్వారా అందించారు. కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వసాయం ప్రతి కుటుంబానికి అందిస్తాం

### 25 నుంచి గడపగడపకు మన ప్రభుత్వం

**కారంపూడి, మే 21 ప్రభాతవార్త:** ప్రభుత్వం అందించే సాయం పారదర్శకంగా ప్రతి కుటుంబానికి అందిస్తామని వైసీపీ మండల కన్వీనర్ కొంగర సుబ్రహ్మణ్యం ఆదివారం తెలిపారు. సంక్షేమ పథకాలు, నవరత్నాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందిస్తామన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఈనెల 25 నుంచి పది రోజులపాటు మండల కేంద్రమైన కారంపూడిలో జరుగుతుందన్నారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తారని



తెలిపారు. పార్టీలకు అతీతంగా ప్రతి కుటుంబాన్ని ఆదుకుంటామని తెలిపారు. ఇప్పటికే మండలంలోని గ్రామాల్లో ఎమ్మెల్యే పీఆర్కే పర్యటించారని సుబ్రహ్మణ్యం తెలిపారు.

## మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మద్ది వెంకటఅప్పారావును పరామర్శించిన ప్రత్తిపాటి

**చిలకలూరిపేట,మే21,ప్రభాతవార్త:**

చిలకలూరిపేట మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ మద్ది వెంకటఅప్పారావు ఇటీవల శస్త్ర చికిత్స చేయించుకొని ఇంటికి వచ్చారు. కాగా ఆదివారం మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు వారి ఇంటికి వెళ్లి ఆయ నను పరామర్శించారు. ప్రత్తి పాటితో పాటు పార్టీ నాయకులు మద్ది శివశంకర్ గుప్తా, షేక్ సుభాని, రాచుమల్లు సూర్యారావు, ఎం మల్లిఖార్జునరావు,



రాచుమల్లు శ్రీనివాసరావు, చేవూరి కృష్ణమూర్తి, గుర్రం సాంబశివరావు, షేక్ కరిముల్లా, గంగా శ్రీనివాసరావు, షేక్ అజారుద్దిన్ తదితరులు పాల్గొని పరామర్శించారు.

# అప్రకటిత విద్యుత్ కోతలు ఎత్తివేయాలి

**సత్తెనపల్లి, మే 21 ప్రభాతవార్త :** రాష్ట్రంలో అప్రకటిత విద్యుత్ కోతలు ఎత్తివేయాలని టిడిపి నాయకులు దివ్వెల శ్రీనివాసరావు ఆదివారం డిమాండ్ చేశారు. పట్టణ, పరిసర ప్రాంతాల్లో విద్యుత్ కోతల వలన ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. విద్యుత్ బిల్లులు మాత్రం సకాలంలో చెల్లించకుంటే జరిమానాలు విధించి ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని తెలిపారు. ప్రభుత్వ పాలన నిజాయితీగా లేదన్నారు. ప్రస్తుతం కాస్తున్న ఎండలతో ఉక్కపోత ఉంటుందన్నారు. ప్రజల్లో వ్యతిరేకత పెరగకముందే ప్రభుత్వం, విద్యుత్‌శాఖ అధికారులు కోతలు ఎత్తి వేయాలన్నారు. నాణ్యతతో కూడిన విద్యుత్ సరఫరా చేయాలని దివ్వెల శ్రీనివాసరావు డిమాండ్ చేశారు.



# ఘనంగా రాజీవ్‌గాంధీ వర్ధంతి

**సత్తెనపల్లి, మే 21 ప్రభాతవార్త :** రాజీవ్‌గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని పట్టణంలో ఆదివారం నిర్వహించారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ఉన్నటువంటి రాజీవ్‌గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ నాయకులు షేక్.చాన్‌బాషా, దాసరి జ్ఞానరాజ్‌పాల్, వేదాద్రి, షేక్.జలీల్, ఎం.శంకరరావు కార్యక్రమానికి నాయకత్వం వహించారు. రాజీవ్‌గాంధీ దేశానికి అందించిన సేవలను వారు తెలియజేశారు. ప్రపంచ దేశాలలో భారతదేశాన్ని గొప్ప దేశంగా రాజీవ్‌గాంధీ నిలిపారని తెలిపారు. పేదల పక్షాన నిలిచి వారి సంక్షేమానికి రాజీవ్‌గాంధీ కృషి చేశారని పేర్కొన్నారు. వారి ఆశయసాధన కోసం కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని తెలియజేశారు.




# వడ్డెర సంఘం ఆధ్వర్యంలో పులిహోర పంపిణీ

**సత్తెనపల్లి, మే 21 ప్రభాతవార్త :** వడ్డెర సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పులిహోర పంపిణీ కార్యక్రమం జరిగింది. వడ్డెర సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి అంబటి రాంబాబు ఆధ్వర్యంలో వడ్డెర సత్యన్నకు ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే యర్రం వెంకటేశ్వరరెడ్డి, నిమ్మకాయల రాజనారాయణ, పక్కాల సూరిబాబు పాల్గొన్నారు. విగ్రహావిష్కరణ జరిగి నెల రోజులు అయిన సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన సంఘం నాయకులను వారు అభినందించారు. సత్యన్న చరిత్ర చిరస్థాయిగా నిలిచిపోయే విధంగా ఈ కార్యక్రమం జరిగిందని వారు తెలిపారు.

# పట్టణంలో పోలీసుల పల్లెనిద్ర

**సత్తెనపల్లి, మే 21 ప్రభాతవార్త :** సత్తెనపల్లి పట్టణంలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో శనివారం రాత్రి పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. స్థానిక 16వ వార్డులోని ఎల్‌ఈ పాఠశాలలో పట్టణ సి.ఐ. శోభన్‌బాబు, ఎస్.ఐ. రఘుపతి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చట్టానికి వ్యతిరేకంగా ఎవరు ప్రవర్తించినా కఠినచర్యలు తీసుకుంటామన్నారు. సమాజంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించేవారు ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. ఈవ్‌టీజింగ్, చోరీలు, బహిరంగ ప్రదేశాలలో మద్యం తాగి అల్లర్లకు పాల్పడటం వంటి కార్యక్రమాలకు ఎవరు పాల్పడినా వారిపై కేసులు నమోదు చేస్తామని సి.ఐ. శోభన్‌బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇన్‌చార్జి నందిగామ ఆదం, పట్టణ కార్యదర్శి చిలకా రమణయ్య, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# ఉచిత మజ్జిగ పంపిణీ

**సత్తెనపల్లి, మే 21 ప్రభాతవార్త :** పుచ్చలపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో స్థానిక పాత బస్టాండ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రం ఆదివారం కొనసాగింది. దాతల సహకారంతో ఉచితంగా మజ్జిగను పంపిణీ చేస్తున్నారు. వేసవికాలంలో కావడంతో పాదాచారులు, ప్రజలు మజ్జిగ త్రాగి సేద తీరారు.

# వైభవంగా భ్రమరాంబిక సమేత రామలింగేశ్వరస్వామి శివపార్వతుల మహోత్సవం

**పెదకూరపాడు, మే 21 ప్రభాతవార్త :** వైభవంగా భ్రమరాంబిక సమేత రామలింగేశ్వరస్వామి శివపార్వతుల మహోత్సవం ఆదివారం నిర్వహించారు. మండలంలోని బలుసుపాడు గ్రామంలో కొలువై యున్న రామలింగేశ్వరస్వామి ఆలయ 7వ వార్షికోత్సవం నిర్వహించారు. గత మూడు రోజుల నుండి వేద మంత్రాలు, మంగళవాయిద్యాల నడుమ కార్యక్రమాలు జరుగుతున్నాయి. నుదురుపాటి శేషగిరి శర్మ ఆధ్వర్యంలో శివలింగానికి భక్తులచే పంచామృత అభిషేకాలు, రుద్రాభిషేకాలు, ప్రత్యేక పూజలు జరిగాయి. శివపార్వతుల కల్యాణం నిర్వహించారు. భక్తులకు అన్నదానం, తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు మద్దనేని నరసింహారావు, ఇరుగులపాటి అబ్బయ్య, సర్పంచ్ నల్లమేకల సాంబశివరావు, చిరుమామిళ్ళ సాంబశివరావు, ధనుంజయరావు, ఆనందయ్య తదితరులు పాల్గొన్నారు.



# శ్రీనివాసరావు కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే పీఆర్కే

**మాచర్ల, మే 21 ప్రభాతవార్త:** పట్టణంలోని 4వ వార్డుకు చెందిన పులిపాటి శ్రీనివాసరావు ఇటీవల అనారోగ్య కారణాలతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పీఆర్కే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఆదివారం అతని గృహానికి చేరుకొని కుటుంబసభ్యులను పరామర్శించారు. అనంతరం మృతుని కుమారుడు చదువు నిమిత్తం రూ. 50 వేలను ఆర్థికసాయంగా అందించారు.



# వెల్దుర్తి పోలీస్‌స్టేషన్ వద్ద ఓ మహిళ ఆవేదన

### తమ బంధువు బాకీ తీర్చమంటున్నారు

**మాచర్ల, మే 21 ప్రభాతవార్త:** తమ బంధువు బాకీ చేసి ఐపీ పెడితే తమను అప్పు తీర్చాలని వేధిస్తున్నారని ఓ మహిళ మండల కేంద్రమైన వెల్దుర్తి పోలీస్‌స్టేషన్ వద్ద ఆదివారం వాపోయింది. మాచర్ల మండలం సుబ్బారెడ్డిపాలెంకు చెందిన శివారెడ్డి అనే వ్యక్తి ఇటీవల ఐపీ దాఖలు చేశారు. అయితే వారి బంధువులైన వెల్దుర్తి మండలం కండ్లకుంటకు చెందిన తంగిరాళ్ల శ్రీనివాసరెడ్డి, రామలక్ష్మమ్మ దంపతులను తమ అప్పు తీర్చాలని కొందరు వేధిస్తున్నారు. ఈ క్రమంలో రామలక్ష్మమ్మ ఆదివారం వెల్దుర్తి పోలీస్‌స్టేషన్ వద్ద తన ఆవేదన వ్యక్తం చేసింది. తన భర్తను వెల్దుర్తి పోలీస్‌స్టేషన్లో రెండు రోజులుగా ఉంచి ఇబ్బంది పెడుతున్నారని వాపోయింది. రూ. 70 లక్షలకు ప్రామిసరీ నోట్లపై సంతకాలు చేయాలని ఇబ్బంది పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేసింది. తమకు సంబంధం లేని బాకీలు ఎందుకు తీర్చాలని, మాకంత స్తోమత లేదంటూ కన్నీరు పెట్టుకుంది. కిరోసిన్ పోసుకొని ఆత్మహత్య చేసుకోవడమే తమకు శరణ్యమని విలపించింది.

# వైభవోపేతం.. పోలేరమ్మ వార్షికోత్సవం

**మాచవరం, మే 21 ప్రభాతవార్త:** మండలంలోని గంగిరెడ్డిపల్లెలో వేంచేసియున్న పోలేరమ్మ అమ్మవారి ఆలయ ఐదో వార్షికోత్సవం ఆదివారం అత్యంత వైభవోపేతంగా జరిగింది. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి విశేషంగా అలకరించారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు క్యూ కట్టారు. కుంకుమబండ్లు కట్టి మొక్కుబడులు చెల్లించుకున్నారు. మహిళలు పొంగళ్లు వండి అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. కుల, మత బేధాలకు అతీతంగా అన్నదానం జరిపారు. ఆలయ వార్షికోత్సవాన్ని ఓ పండుగలా జరుపుకున్నారు.



# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

# రౌడీషీటర్లు తీరు మార్చుకోవాలి

### : డిఎస్పీ మహేష్

**నరసరావుపేట, మే 21 ప్రభాతవార్త :** రౌడీషీటర్లు తమ తీరు మార్చుకోవాలని, ప్రజా శాంతికి విఘాతం కలిగిస్తే కఠినచర్యలు తీసుకుంటామని డిఎస్పీ కె.వి.మహేష్ హెచ్చరించారు. స్థానిక డిఎస్పీ కార్యాలయంలో ఆదివారం డివిజన్ పరిధిలోని రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. గతంలో రౌడీషీట్ ఓపెన్ అయ్యి పలుమార్లు కేసులు నమోదైన రౌడీషీటర్లకు డిఎస్పీ తనదైన శైలిలో హెచ్చరికలు చేశారు. ఈ సందర్భంగా డిఎస్పీ కె.వి.మహేష్ మాట్లాడుతూ వివాదాలకు పాల్పడితే కఠినంగా వ్యవహరిస్తామన్నారు. ఎటువంటి ఘర్షణలను ప్రోత్సహించినా ఇబ్బందులను ఎదుర్కొంటారని హెచ్చరించారు. అసాంఘిక కార్యకలాపాలు కొనసాగించేవారిపై పోలీసుల నిఘా నిత్యం ఉంటుందన్నారు. మంచి ప్రవర్తనతో మెలగాలని సూచించారు. ఏవైనా అల్లర్లు జరిగే అవకాశం ఉంటే తక్షణమే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. పదేపదే తప్పులు చేస్తే చట్టం చూస్తూ ఊరుకోదన్నారు. సమాజంలో గౌరవప్రదంగా ఉండాలని, కుటుంబాలకు చెడ్డపేరు తీసుకురావద్దని, మంచి నడవడిక ఉంటే రౌడీషీట్ తొలగిస్తామని డిఎస్పీ కె.వి.మహేష్ ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో ఆయా పోలీస్‌స్టేషన్ల సి.ఐ.లు, ఎస్.ఐ.లు పాల్గొన్నారు.



# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**రొంపిచర్ల, మే 21 ప్రభాతవార్త :** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం 1988 – 1993 వరకు 6 నుండి 10వ తరగతి వరకు చదువుకున్న పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమం జరిగింది. 30 సంవత్సరాల క్రితం 10వ తరగతి చదువుకున్న వారు కార్యక్రమంలో పాల్గొని ఒకరికొకరు ఆప్యాయంగా పలకరించుకొని సరదాగా గడిపారు. చదువుకుంటున్న సమయంలో జరిగిన సంఘటనలను గుర్తు చేసుకున్నారు. అప్పటి ఉపాధ్యాయులను ఆహ్వానించి కేక్ కట్ చేసి మిఠాయిలను పంచిపెట్టారు. ఉపాధ్యాయులు టి.సాంబయ్య, అబ్బూరి వెంకటేశ్వరరావు, మూర్తి, నరసింహమూర్తి, రామకృష్ణారెడ్డి, శారదా సులోచన తదితరులను పూలమాలలు, దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. పూర్వ విద్యార్థులతో పాటు వారి కుటుంబసభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఉచిత నేత్ర వైద్య శిబిరం

**నరసరావుపేట, మే 21 ప్రభాతవార్త :** పట్టణంలోని అయ్యప్పస్వామి దేవస్థానం నందు ఆదివారం ఉచిత నేత్ర వైద్య శిబిరం వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. అనుమాలశెట్టి జగన్నాధం జ్ఞాపకార్థం వెంకటసుబ్బమ్మ కుటుంబసభ్యులు రామలింగేశ్వరరావు, చెంచు రామారావు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మిట్టపల్లి చంద్రమోహన్, టి.శ్రీనివాసరావు, ప్రసాదరావు, చేగు వెంకటేశ్వరరావు, కేశవరావు, చిరంజీవి తదితరులు తమ సహాయ సహకారాలు అందజేశారు. వంద మందికి కంటి పరీక్షలను నిర్వహించారు. ఎల్.వి.ప్రసాద్ హాస్పటల్‌లో అవసరమైన వారికి కంటి శుక్లముల ఆపరేషన్ జరుగుతుందని డాక్టర్ మహేష్ తెలిపారు. అదే విధంగా నరసింహారావు జ్ఞాపకార్థం చంద్రమోహన్ అవసరమైన వారికి కళ్ళజోళ్లను అందజేస్తారని వాసవిక్లబ్ సభ్యులు తెలిపారు.

# ఎల్‌ఐసి అసోసియేషన్ నూతన కార్యవర్గం

**నరసరావుపేట టౌన్, మే 21 ప్రభాతవార్త :** ఎల్‌ఐసి ఏజెంట్ల నూతన కార్యవర్గాన్ని పట్టణంలో జరిగిన కార్యక్రమంలో ఎన్నుకున్నారు. నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా పావులూరి కోటేశ్వరరావు, గాదె మోహనకృష్ణారెడ్డి ఎన్నికయ్యారు. కోశాధికారిగా మిట్టా శ్రీనివాసరావును ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షునిగా వేల్పుల కోటేశ్వరరావు, పొట్టి హనుమంతరావు, సంయుక్త కార్యదర్శిగా షేక్.బాబావలి ఎంపికయ్యారు. కార్యక్రమంలో ఆల్ ఇండియా సెక్రటరీ శ్రీనివాసాచారి, జోనల్ అధ్యక్షులు జంపాల కృష్ణారెడ్డి, డివిజన్ అధ్యక్షులు ఎం.రామచౌడారెడ్డి, సెక్రటరీ ఎస్.మోహన్‌బాబు, నాయకులు ఎస్.శ్రీనివాసరాజు, సీతారామయ్య, విఠల్ పాల్గొన్నారు.

# ఏపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం గోడ పత్రికల ఆవిష్కరణ

**నరసరావుపేట టౌన్, మే 21 ప్రభాతవార్త :** స్థానిక అరండల్‌పేటలో ఆదివారం ఏపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం పల్నాడు జిల్లా శాఖా కార్యాలయంలో గోడ పత్రికల ఆవిష్కరణ జరిగింది. ఉద్యోగుల డిమాండ్ల సాధన కొరకు ఈ నెల 22 నుండి 31వ తేదీ వరకు నిర్వహించనున్న ఆందోళన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాయకులు కోరారు. సిపిఎస్ రద్దు, 1వతేదీనే జీతాలు ఇవ్వాలని, ఉద్యోగుల జిపిఎఫ్ మొత్తంపై భద్రత, 11న సిఆర్‌పి అమలు, డిఏ ఎరియర్స్ విడుదల, 12వ వేతన సవరణ, రిటైర్‌మెంట్ ఉద్యోగులకు వెంటనే ఆర్థిక ప్రయోజనం తదితర సమస్యలపై 22 నుండి 31 వరకు రిలే నిరాహారదీక్షలు జరుగుతాయని తెలిపారు. నరసరావుపేట, చిలకలూరిపేట, వినుకొండ, సత్తెనపల్లి, పిడుగురాళ్ళ, బెల్లంకొండ, మాచర్లలో ఈ కార్యక్రమాలు జరుగుతాయన్నారు. సమావేశంలో నాయకులు స్వర్ణ చిన్నరామిరెడ్డి, జి.శ్రీనివాసరెడ్డి, ఎన్.రవి, ఎస్.వెంకటేశ్వరరావు, ఎం.నాయక్, బండి సంపూర్ణ, సాయి, చాణిక్య, సాగర్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



# మృతుని కుటుంబానికి టిడిపి నాయకుల పరామర్శ

**నకరికల్లు, మే 21 ప్రభాతవార్త :** బలహీన వర్గాల వారికి ఎల్లప్పుడు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని టిడిపి రాష్ట్ర కార్యదర్శి కనుమూరి బాజీచౌదరి అన్నారు. కుంకలగుంట గ్రామంలో తెలుగుదేశం పార్టీకి చెందిన కార్యకర్త నందిగం దిబ్బయ్య మృతిచెందారు. సమాచారం తెలుసుకొని ఆయన మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలుగుదేశంపార్టీ ఎల్లప్పుడు వారి కుటుంబానికి అండగా నిలుస్తుందన్నారు. అదే విధంగా పార్టీ బలోపేతానికి దిబ్బయ్య కుటుంబసభ్యులు ఎప్పుడు ముందుండేవారని ఆయన తెలిపారు. భవిష్యత్తులోనూ వారి కుటుంబానికి అవసరమైన సహాయ సహకారాలు అందజేస్తామని రాష్ట్ర కార్యదర్శి కనుమూరి బాజీచౌదరి తెలియజేశారు.

# రాష్ట్ర బులియన్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు విజయ్‌కుమార్‌కు సత్కారం

**నరసరావుపేట, మే 21 ప్రభాతవార్త :** రాష్ట్ర బులియన్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు కపలవాయి విజయ్‌కుమార్‌ను తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటకశాఖామంత్రి వి.శ్రీనివాస గౌడ్ ఆదివారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చిన్నతరహా నుండి కార్పొరేట్ స్థాయి వరకు బంగారు నగల వ్యాపారంలో ఉన్నటువంటి వ్యాపారులకు ఉపయోగకరంగా ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం సంతోషమన్నారు. మధ్యతరగతి, ఉన్నత వర్గాలకు సంబంధించి వారి అభిరుచులకు అనుగుణంగా ఎగ్జిబిషన్‌లో బంగారు ఆభరణాలు ఏర్పాటు చేసినట్లు మంత్రి శ్రీనివాసగౌడ్ తెలియజేశారు. సన్మాన గ్రహీత విజయ్‌కుమార్ మాట్లాడుతూ ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన వ్యాపారులు వేల సంఖ్యలో ఎగ్జిబిషన్‌లో పాల్గొన్నారని తెలిపారు. వ్యాపారులకు దేశంలోని చెన్నై, బాంబే, కోల్‌కత్తా, సూరత్ వంటి ప్రాంతాల నుండి మోడల్స్‌ను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ఈ ప్రదర్శనను విజయవంతం చేసిన వ్యాపారులకు కపలవాయి విజయ్‌కుమార్ అభినందనలు తెలియజేశారు.



# అంగలూరులో రైతు భరోసా కేంద్రం ప్రారంభం

**ఈపూరు, మే21, ప్రభాతవార్త:** మండలంలోని అంగలూరు గ్రామం నందు నూతనంగా నిర్మించిన వైఎస్సార్ రైతు భరోసా కేంద్రాన్ని, అదే విధంగా నూతనంగా నిర్మించిన వైఎస్సార్ హెల్త్ సెంటర్‌లను స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొల్లా మాట్లాడుతూ తమ ప్రభుత్వం రైతు పక్షపాతి, పేదల పక్షపాతి అని అన్నారు. రైతులకు, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కోట్లు నిధులు ఖర్చు చేసి రైతు భరోసా, హెల్త్ సెంటర్లు నిర్మించామని ప్రజలు సేవలను సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో మండల వైకాపా నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మక్కెన

**వినుకొండ, మే21, ప్రభాతవార్త:** మండలంలోని చీకటీగలపాలెం గ్రామంలో షిర్డి సాయిబాబా తిరునాళ్ల సందర్భంగా భక్తులు బాబాను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. వినుకొండ మాజీ శాసన సభ్యులు మక్కెన మల్లిఖార్జునరావు బాబాను దర్శించుకొని ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. బాబా ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని కోరుకున్నారు. ఆయనతోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

**బొల్లాపల్లి......** మండలంలోని వెల్లటూరు గ్రామంలోని సుబ్బగురు యోగేంద్రస్వామి తిరునాళ్ల సందర్భంగా వినుకొండ మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లిఖార్జునరావు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. స్వామివారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ప్రార్థించారు. స్వామివారికి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆయనతోపాలు పలువురు నేతలు పాల్గొన్నారు.



# తెదేపా బలోపేతానికి-విజయానికి కృషి చేస్తా

### వినుకొండ మండల తెదేపా నూతన అధ్యక్షులు మాదినేని ఆంజనేయులు

**వినుకొండ, మే21, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అభివృద్ధి జరగాలంటే తెదేపాతోనే సాధ్యమని పార్టీ బలోపేతానికి ప్రతి నాయకుడు అంకితభావంతో పని చేయాలని కష్టపడి పని చేసే ప్రతి నాయకుడుకి, కార్యకర్తకు సముచిత స్థానం, గుర్తింపు ఉంటుందని జిల్లా తెదేపా అధ్యక్షులు, వినుకొండ మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. తెలుగు దేశం పార్టీ వినుకొండ మండలంకు నూతనంగా అధ్యక్షులుగా ఎన్నికైన తెదేపా సీనియర్ నాయకులు, మాజీ మార్కెట్‌యార్డు ఛైర్మన్ మాదినేని ఆంజనేయులు పదవీ ప్రమాణస్వీకార కార్యక్రమం పట్టణ శివారు నందు గల జీ.వీ గెస్ట్‌హౌస్ నందు ఆదివారం ఘనంగా జరిగింది. జిల్లా అధ్యక్షులు జీ.వీ సమక్షంలో మాదినేని ఆంజనేయులు వినుకొండ మండల తెదేపా అధ్యక్షులుగా ప్రమాణస్వీకారం చేశారు. నియోజకవర్గ స్థాయి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వేలాదిగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో జీ.వీ మాట్లాడుతూ పేదలకు అన్నం పెట్టిన పార్టీ తెదేపా అని అన్నారు. పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా కృషి చేయాలన్నారు. వైకాపా ప్రజా వ్యతిరేక పాలనపై ప్రజలను చైతన్యవంతులను చేయాలని పిలుపునిచ్చారు. మాదినేని ఆంజనేయులు మాట్లాడుతూ మండలంలో తెదేపా బలోపేతానికి అన్ని విధాలుగా కృషి చేస్తానన్నారు. నాలుగేళ్ళ దుర్మార్గపు వైకాపా పాలన వల్ల ప్రజలు విసిగిపోయారని విమర్శించారు. పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని పార్టీ విజయానికి తన వంతు సహాయ, సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. తనపై నమ్మకంతో మండల అధ్యక్ష పదవి ఇచ్చిన జిల్లా అధ్యక్షులు జీ.వీకి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల తెదేపా నాయకులు మక్కెన కొండలు, మద్దుకూరి రాంబ్రహ్మం, వజ్రాల కృష్ణారెడ్డి, యూనిట్ ఇంచార్జిలు బి. గోవిందరాజులు, చల్లా ప్రసాదు, మాదాల కృష్ణ, వీరగంధం సుబ్బయ్య, అంజిరెడ్డి, తెలుగు యువత నాయకులు ఆనంద్, అశోక్, మద్దుల వెంకటేశ్వరరెడ్డి, మాదాల చిరంజీవి, మక్కెన రమేష్, యాదగిరి రామయ్య, మండల నాయకులు, కార్యకర్తలు, మాదినేని అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**నూజెండ్ల, మే21, ప్రభాతవార్త:** నేడు మండలంలోని చీకటీగలపాలెం విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ మరమ్మతుల కారణంగా కొత్త ఉప్పలపాడు, పాత ఉప్పలపాడు, టి. అన్నవరం, తెల్లపాడు, కంభంపాడు, పమిడిపాడు గ్రామాలకు ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు కరెంటు సరఫరా నిలిపివేయనున్నట్లు మండల విద్యుత్ ఏఈ సుధాకర్ తెలిపారు.

# ఏపీఈఈ యూనియర్ 1104 జెండా ఆవిష్కరణ

**నూజెండ్ల, మే21, ప్రభాతవార్త:** ఏపీ ఈఈ యూనియన్ 1104 జెండా ఆవిష్కరణ కార్యక్రమం నూజెండ్ల సెక్షన్ కార్యాలయం నందు ఆదివారం ఘనంగా జరిగింది. ఆ సంఘం రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ రాజకీయ ప్రాధాన్యతలు లేకుండా కేవలం కార్మికుల పక్షపాతిగా సంఘం పని చేస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమాన్ని నిర్వహించిన నూజెండ్ల సెక్షన్ సిబ్బందికి అభినందనలు తెలిపారు. అనంతరం నర్సరావుపేట డివిజన్ యూనియన్ ఎన్నికలు నిర్వహించారు. డివిజన్ అధ్యక్షులుగా జిసిహెచ్ కొండలు, కార్యదర్శిగా ఏ నిత్యానందం, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా డి. మన్నయ్యలను ఏకగ్రీకంగా ఎన్నుకున్నారు.



# బ్రాహ్మణ సేవా సమితి ఆధ్వర్యంలో బియ్యం, నిత్యవసర సరుకులు పంపిణీ

**వినుకొండ, మే21, ప్రభాతవార్త:** వినుకొండ బ్రాహ్మణ సేవా సమితి ఆధ్వర్యంలో ఆర్థికంగా వెనుకబడిన పేద బ్రాహ్మణ కుటుంబాలకు బియ్యం, నిత్యవసర సరుకులు, నూతన వస్త్రాలు పంపిణీ కార్యక్రమం స్థానిక జీ.వీ మాధవరావు కార్యాలయం నందు ఆదివారం జరిగింది. ముఖ్య అతిథిగా రాష్ట్ర బ్రాహ్మణ సేవా సమితి మాజీ అధ్యక్షులు ముత్తనపల్లి శివకృష్ణప్రసాద్, ప్రముఖ న్యాయవాది గిరిరాజు, నాగేశ్వరరావులు హాజరయ్యారు. చింతలచెర్వు రాఘవేంద్రరావు, భద్రయ్య, పుట్టంరాజు బేబీ, సరోజిని, నారాయణరావు, బొగ్గరం భాస్కరరావు మరికొందరు బ్రాహ్మణ పెద్దల సహాయ, సహకారాలతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు సంఘ నాయకులు తెలిపారు. కార్యక్రమంలో ఎం.వి శర్మ, సుబ్రహ్మణ్యం, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# పుస్తకపఠనంతో ఎంతో మేలు

**సత్తెనపల్లి, మే 21 ప్రభాతవార్త :** పుస్తకపఠనంతో ఎంతో మేలు జరుగుతుందతని ఆర్యవైశ్య సేవా సమితి అధ్యక్షులు వెలుగూరి శరత్‌బాబు అన్నారు. ఆదివారం రాష్ట్ర వ్యాప్తంగా విడుదల 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు అభినందన, సత్కారం నిర్వహించారు. స్థానిక సరస్వతీ శిశుమందిర్‌లో జరిగిన కార్యక్రమంలో మొత్తం 27 మంది విద్యార్థులను సత్కరించారు. మండల విద్యాశాఖాధికారితో పాటు ఆర్యవైశ్య నాయకులు దివ్వెల శ్రీనివాసరావు, ఎంపిడిజి సత్యనారాయణ, ఎంఇఒ శ్రీనివాసరావు, ఎలక్ట్రికల్ అధికారి లోక్‌నాథ్ గుప్తా, ఏపిపి భగ్గి నరసింహారావు, సుబ్రహ్మణ్యం, దేవరశెట్టి రవికుమార్, ఎస్.వి.రామారావు, పాఠశాల హెచ్ఎం మన్నవ ధనలక్ష్మి, కె.రాధాకృష్ణమూర్తి, ఎం.వెంకటేశ్వర్లు, కొత్తూరు విశ్వేశ్వరరావు, ఆర్యవైశ్య పాల్గొన్నారు.



# 'పరేషాన్' థియేట్రికల్ ట్రైలర్ విడుదలచేసిన రానా



మసూద విజయంతో దూసుకుపోతున్న యంగ్ హీరో తిరువీర్ పల్లెటూరి సరదా డ్రామా పరేషాన్‌లో అలరించడానికి సిద్ధంగా ఉన్నాడు. వాల్తేర్ ప్రొడక్షన్స్ పై విశ్వతేజ్ రాచకొండ, సిద్ధార్థ్ రాళ్ళపల్లి నిర్మించారు. రూపక్ రోనాల్డ్ దర్శకుడు. ఈ సినిమాను దగ్గుపాటి రానా సమర్పిస్తున్నారు. సురేష్ ప్రొడక్షన్స్ ద్వారా ఈ సినిమా విడుదల కానుంది. జూన్ 2న థియేటర్‌లలో విడుదల కాబోతుంది. ఈ సందర్భంగా హైరాబాద్‌లోని పివిఆర్ సినీ మ్యాక్స్‌లో థియేట్రికల్ ట్రైలర్‌ను రానా విడుదల చేశారు. ట్రైలర్ అనంతరం హీరో తిరువీర్ మాట్లాడుతూ మంచిర్యాలలో పుట్టి పెరిగి అక్కడ కథను రాసుకుని రూపక్ సార్ ఈ సినిమా తీశారు. ఈ సినిమాను రిపీట్‌గా చూస్తారని నమ్మకం వుంది. ఇంతకు ముందు కొంతమందికి స్క్రీనింగ్ వేశాక, అరె .. ఏం సినిమారా.. నవ్వి నవ్వి దవడలు నొచ్చుకుంటున్నాయిరా.. అంటుండేవారు. దానికి భరోసాగా రానా దగ్గుబాటిగారి ప్రెజెంట్స్ వుంది కాబట్టి ధైర్యంగా సినిమాకు వచ్చేయొచ్చు అన్నారు.
హీరో రానా దగ్గుబాటి మాట్లాడుతూ ఈ యంగ్ టీమ్ అంతా ప్రేమించి ప్యూర్ ఎనర్జితో సినిమా తీశారు. అది సినిమాలో కనిపిస్తుంది. తిరువీర్ నాతో ఘాజి సినమాలో సబ్‌మెరైన్‌లో పనిచేశాడు. నిర్మాత విశ్వ నేను ఎక్కడున్నా పరేషాన్ చేస్తే సార్ ట్రైలర్ చూడండి అంటూ చూపించేవాడు. చూశాక నేను ఇందులో భాగమైనందుకు గౌరవంగా ఆవిస్తున్నాను. అందరికీ ఆల్ ది బెస్ట్ అన్నారు. నిర్మాతల్లో రైన విశ్వతేజ్ మాట్లాడుతూ నన్ను చాలా మంది ఆంధ్రా నుంచి వచ్చి తెలంగాణ సినిమా చేశావేమిటని అడుగుతున్నారు. మంచి సినిమా, కొత్త కామెడీ పరిచయం చేద్దామని మోటివేషన్ చేద్దామని పరేషాన్ చేశాం. ఈ సినిమా అందరిని ఎంటర్‌టైన్ చేస్తుందన్నారు. మరో నిర్మాత సద్ధార్థ్ రాళ్ళపల్లి మాట్లాడుతూ, నేను విశ్వ స్నేహితులం. విశ్వ కథ విని నాకు చెప్పాడు. చాలా బాగుంది. చాలా సహజంగా వున్న తెలంగాణ మూలాల కథ అనిపించింది. మా ర్మాణ సంస్థ నుంచి వస్తున్న మొదటి సినిమా ఇది అ్నారు. హీరోయిన్ పావని కరణం మాట్లాడుతూ పరేషన్ నేను చేస్తున్న స్పెషల్ సినిమా. నాకు అవకాశం ఇచ్చినందుకు దర్శక నిర్మాతలకు థ్యాంక్స్ చెపుతున్నానన్నారు. తిరువీర్, పావని కరణం, బన్నీ అభిరన్, సాయిప్రసన్న తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి దర్శకుడు రూపక్ రోనాల్డ్సన్, నిర్మాతలు సిద్ధార్ద్ రాళ్ళపల్లి, సమర్పకులు రానా దగ్గుబాటి, అసోసియేట్ ప్రొడ్యూసర్ విశ్వదేవ్ రాచకొండ.

# మంచి సినిమా తీశామని ఫీల్ అవుతున్నాం

## - దర్శకురాలు నందిని రెడ్డి



ప్రముఖ నిర్మాణ సంస్థ స్వప్న సినిమా నిర్మాణంలో, నందిని రెడ్డి దర్శకత్వంలో సంతోష్ శోభన్, మాళవిక నాయర్ ప్రధాన పాత్రలలో రూపొందిన కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'అన్ని మంచి శకునములే'. మిత్రవిందా మూవీస్‌తో కలిసి ప్రియాంక దత్ ఈ చిత్రాన్ని నిర్మించారు. మే 18న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. చాలా మంది సినిమా సమీక్షలు చదివాక కూడా థియేటర్‌కు వెళ్లి చూసి ఎంజాయ్ చేయడం చూస్తుంటే మంచి సినిమా తీశామని గర్వంగా ఉందని చిత్ర యూనిట్ తెలియజేసింది. ఈ సందర్భంగా దర్శకురాలు నందిని రెడ్డి మాట్లాడుతూ ఇప్పుడు థియేటర్‌కు జనాలు వస్తారా లేదా అనే ఛాలెంజ్ మొదట్లో మా ముందుంది. ఎందుకంటే నేను తీసిన అలా మొదలైంది అలానే జరిగింది. కాని రానురాను మౌత్‌టాక్‌తో హిట్ అయింది. అలాగే అన్ని మంచి శకునములే చిత్ర కథలోని సన్నివేశాలు, పాత్రలు ఎమోషన్స్ మేమంతా ఇష్టపడి ప్రేమించి తీశాం. ఇందులో ట్విస్ట్‌లు లేవు. అందుకే మొదట్లో రిస్క్ చేస్తున్నామా అని కూడా ఆలోచించాం. కానీ ప్యూర్ మానవీయ సంబంధాలతో కూడిన అందమైన కథను చేయడమే రిస్క్‌గా భావించి స్వప్నదత్, ప్రియాంక దత్ చాలా ధైర్యంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. నేను సినిమా విడుదలకు ముందు క్లయిమాక్స్ గరించి ఏదైతే చెప్పానో దానికి అడియన్స్ బాగా కనెక్ట్ అవుతున్నారు. మంచి సినిమా చేశాననే గర్వంగా చెప్పగలను. సినిమా అంటే ఓన్లీ మాస్ కాదు, ఫ్యామిలీ అంతా చూడ గలిగే సినిమా ఇది అన్నారు. చిత్ర హీరో సంతోష్ శోభన్ మాట్లాడుతూ చూసినవారంతా మన సినిమా అంటుంటే చాలా హ్యాపీగా వుంది. ఈ సినిమా చేశక మా అమ్మగారి మొహంలో ఆనందం కనిపించింది. దానికి కారణం స్వప్న, ప్రియాంక, నందిని రెడ్డిగార్లే. నుటుడిగా ఈ సినిమాకు పేరు వచ్చిందంటే దానికి కారణం దర్శక నిర్మాతలే అన్నారు.
హీరోయిన్ మాళవిక నాయర్ మాట్లాడుతూ నా పాత్ర ఆర్య గురించి సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన వారందరికీ ధన్యవాదాలు. ఇంకా సినిమా చూడనివారు చూడండి. ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ అనేది నా జోనర్. ఈ మూవీలో ఆర్య పాత్ర కూడా చాలా కాంప్లెక్స్‌గా రాశారు. దానికి న్యాయం చేశానని చెప్పగలను. ఇందుకు ప్రియాంక, స్వప్నగారికి థాయంక్స్ అన్నారు.
ప్రియాంకదత్ మాట్లాడుతూ ఈ సినిమా చేసేటప్పుడు కొన్ని క్యాలుక్యులేషన్స్ ఉన్నాయి. మేము తీసుకున్న నిర్ణయం కరెక్ట్ అని చెప్పగలను. మిశ్రమ స్పందన వచ్చినా ఫ్యామిలీ అంతా కూర్చుని చూసే సినిమా ఇది అనిపించింది. ఇంకా ఈ సినిమా చూడనివారు మీ కుటుంబంతో కలిసి థియేటర్‌లో చూడండి అంది. స్వప్నదత్ మాట్లాడుత ఈ సినిమా తీసినందుకు గర్వంగా వుంది. ఈ సినిమా చాలా మంది క్రిటిక్స్‌కు నచ్చలేదు. అయినా ప్రేక్షకులకు నచ్చింది. నందిని రెడ్డి సినిమాల్లో అన్ని పాజిటివ్ పాత్రలే ఎందుకుంటాయంటే తను చాలా పాజిటివ్‌గా వుంటుంది. అందుకే మేం ఈనాటి ట్రెండ్‌లోనూ సినిమా తీసినందుకు గర్వంగా ఫీలవుతున్నామన్నారు.



## 'వాట్ ది ఫిష్' ఫస్ట్‌లుక్ గ్లింప్స్ విడుదల

రాకింగ్ స్టార్ మంచు మనోజ్ కమ్‌బ్యాక్ మువీ 'వాట్ ది ఫిష్'. ఈ చాత్రానికి నూతన దర్శకుడు వరుణ్ కోరుకొండ దర్శకత్వంతోపాటు కథ, స్క్రీన్‌ప్లే అందిస్తున్నారు. 'మనం మనం బరంపురం' అనేది ట్యాగ్‌లైన్. 'వాట్ ది ఫిష్' హై ప్రొడక్షన్ వాల్యూస్, అత్యుత్తమ సాంకేతిక ప్రమాణాలతో భారీ స్థాయిలో రూపొందుతోంది. పాన్ ఇండియాతో పాటు ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానున్న ఈ చిత్రాన్ని విశాల్ బెజవాడ, సూర్య బెజవాడ నిర్మిస్తున్నారు. ఇందులో మనోజ్‌ని విభిన్న గెప్‌లలో చూడవచ్చు. ' ఐ యామ్ ఏ బ్యాడ్ చైల్డ్.. ఐయామ్ కమింగ్ ఫర్ యూ.. ఫైండ్ ఏ ప్లేస్ టు హైడ.. ఐయామ్ ఎ బ్యాడ్ చైల్డ్.. ది వార్ హ్యాజ్ బిగెన్.. ఫైండ్ ఎ ప్లేస్ టు రన్' అని మనోజ్ చెప్పడంచాలా కూరియాసిటీని పెంచుతోంది. శక్తికాంత్ కార్తీక్ అందించిన బ్యాక్ గ్రౌండ్ స్కోర్ కూడా ఫస్ట్ లుక్ గ్లింప్స్‌లో అందించిన కంటెంట్ లాగా చాలా క్రేజీగా ఉంది. ఈ సినిమా అడ్వెంచర్ షూటింగ్ టొరంటో, కెనడాలోని వివిధ ప్రదేశాలలో 75 రోజులపాటు జరగనుంది. ఈ చిత్రంలో పనిచేస్తున్న నటీనటులు, టెక్నికల్ టీం వివరాలను త్వరలో తెలియజేస్తారు మేకర్స్. వివిధ భాషల్లో తెరరెక్కుతున్న ఈ చిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

# సెన్సేషనల్ అంశాలు 'మళ్లీ పెళ్లి'లో ఉన్నాయి

## - ఎం. ఎస్ రాజు



నవరస రాయ డా. నరేష్ వి.కె. గోల్డెన్ జూబ్లీ ప్రాజెక్ట్ 'మళ్లీ పెళ్లి' హ్యూజ్ బజ్‌ని క్రియేట్ చేస్తోంది. ఈచిత్రంలో పవిత్ర లోకేష్ కథానాయిక. మెగా మేకర్ ఎం.ఎస్. రాజు రచన దర్శకత్వం వహిస్తున్నారు. విజయకృష్ణ మూవీస్ బ్యానర్‌పై నరేష్ స్వయంగా దీనిని నిర్మిస్తున్నారు. ఇప్పటికే ప్రమోషన్ కార్యక్రమాలు జోరుగా సాగుతున్నాయి. అందులో భాగంగా చిత్ర దర్శకుడు ఎంఎస్ రాజు ఇంటర్వ్యూ విశేషాలు

**మళ్లీ పెళ్లి కథ ఎలా వుంటుంది**

నేను సొంత పనులకోసం బయటకు వెళ్లినప్పుడు ఇదే ప్రశ్న తలెత్తుతుంది. ఈ సినిమాను మల్టీస్టారర్ అనాలో, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ అనాలో నాకే అర్థం కాలేదు. పక్కవాడి జీవితంలో తొంగి చూడాలనే ఆతృత జనాల్లో వుంటుంది. ఒకరకంగా చెప్పాలంటే, మనం ఊరు వెళితే కాలక్షేపం కబుర్లు వస్తుంటాయి. అలా అని ఈ సినిమా అలాంటిది కాదు. నా కెరీర్‌లో చాలా కష్టపడి చేసిని సినిమా. విజయనిర్మల, కృష్ణగారు పెట్టిన బేనర్. నరేష్‌గారి 50 ఏళ్ల కెరీర్‌ను బేస్ చేసుకుని మంచి సినిమా చేయాలని నేనొక కథ చెప్పా. అది వారు విని ఫ్రీడం ఇచ్చారు. ఎంత డెప్త్‌లోకి వెళతారో వెళ్ళండి అన్నారు. నేను రాశాను కాబట్టి ఇది నా కథా, నరేష్ కథా అనేది మీరు చూసి తెలుసుకోవచ్చు.

**మీరు అనుకున్నట్లు కథను తీయగలిగారా?**

నేను ఇంతకు ముందు పెద్ద హీరోలతో చేశాను. డర్టీ హరి సినిమా కొత్తవారితో చేశాను. ఒటిటిలో సెన్సేషన్ అయింది. అందుకే తప్పట డుగు వేయకుండా ఈ సినిమా తెరకెక్కించాం. వారిద్దరూ గొప్ప నటులు. వయస్సు మీద వున్నారు. కనుక వారి జీవితంలో జరిగిన కథ అనుకోవచ్చు. కానీ ఈ సినిమా గురించి ఇంతకంటే ఎక్కువ చెప్పను. మొత్తంగా ఈ సినిమాపై చాలా నమ్మకంతో వున్నాను. లవ్, డ్రామాతో పాటు కొన్ని సెన్సేషనల్ అంశాలు ఇందులో వున్నాయి.

**మెచ్యూర్డ్ లవ్‌స్టోరీ అన్నారు. ఈ కథను నరేష్, పవిత్రను దృష్టిలో పెట్టుకు రాశారా?**

నేను ఒక్కడు సినిమా రాసేటప్పుడు మహేష్‌బాబు అనుకోలేదు. కథంగా వచ్చాక తనే బాగుంటాడని అనుకున్నాం. ఇక మళ్లీ పెళ్లికథ వచ్చేసరికి ఇది అందరికీ కనెక్ట్ అయ్యే విధంగా వుంటుంది. ఇది మొత్తం కల్పితం అని చెప్పాలేను.

**ఇందులో రియల్ సంఘటనలు ఎంత మేరకు వుంటాయి?**

రియల్ సంఘటనలు వుంటాయని టీజర్, ట్రైలర్ చూస్తే అనిపిస్తుంటుంది. సినిమాచూశాక ఎంతమేరకువుంటుందో మీరే చూసి చెబుతారు.

**ఈ సినిమా ఎంతవరకు సెన్సేషన్ అవుతుంది?**

ఒకప్పుడు జనరేషన్ ఇరువైపులా అమ్మాయిని, అబ్బాయిని చూపించకుండా పెద్దలు చూసి చేసేవారు. ఆ తర్వాత ఫోటోలు చూపించే స్థాయికి మార్పు వచ్చింది. ఇప్పుడు అంతకుమించి అనే రీతిలో పెండ్లికి ముందుగనే వాట్సప్ ద్వారా మెసేజ్‌లు, కలుసుకోవడం జరిగిపోతుంది. కాలాన్ని బట్టి పరిస్థితులు, ఆలోచనలు మారిపోతుంటాయి. అదే నాసినిమాలో వుంటుంది. మనకు ఎలా బతికితే సంతోషమో అలాబతకమని చెప్పేదేసినిమా. అలాఅని విచ్చలవిడితనం లేదు.

**మీరు ట్రెండీగా సినిమాలు తీస్తున్నారు?**

ఒక్కడు, నువ్వొస్తానంటే.. అలా ట్రెండీగా తీసినవే. డర్టీ హరి కూడా అలాంటిదే. ఆ సినిమా చేయమని యూత్ దర్శకుడిని అడిగితే చాలా బోల్డ్ కంటెంట్ చేయనన్నాడు. అప్పుడు నేనే దర్శకత్వం వహించా. ఏదైనా కొత్తదనంతో తీయాలనే తపనతో నేను దర్శకుడిగా మారాను. లేందంటే ఇంట్లో కూర్చునేవాడిని.

**మళ్లీ పెళ్లి అనేది కృష్ణగారి పాత సినిమా టైటిల్ పెట్టారు?**

మొదట్లో నాకు కృష్ణగారి సినిమా టైటిల్ అని తెలియదు. నరేష్‌గారే ఆ తర్వాత చెప్పారు. ఇంకేం పర్వాలేదు అని టైటిల్ పెట్టాం

**ఈ కథలో ఎంత నిజాయితీ వుంటుంది?**

ఒంటరితనం అనేది ఎలా ఉంటుందో అనేది నిజాయితీగా చూపించాం. గతంలో కృష్ణగారు, విజయనిర్మలగారి సినిమాలు కొన్ని బోల్డ్‌గా వున్నాయి. వాటిని మించి విధంగా మాత్రం ఉండదు.

**మీ వల్లే నిమాకు హైప్ వచ్చింది అనిపిస్తుంది?**

నా వల్ల వచ్చింది కాదు. వారితో నా కలయికవల్ల వచ్చిందనుకుంటున్నా. ఒక్కడు తీసుకుంటే మహేష్‌బాబు, నేను, గుణశేఖర్ వుండబట్టే హైప్ వచ్చింది. ఇది అంతే అని ముగించారు.

# ఫీల్‌గుడ్ లవ్‌స్టోరి 'డియర్ ఉమ'



సుమ చిత్ర ఆర్ట్స్ బ్యానర్‌పై పృథ్వీ అంబర్, సుమయా రెడ్డి హీరో హీరోయిన్లుగా నటిస్తోన్న చిత్రం 'డియర్ ఉమ'. సాయి రాజేష్ మహాదేవ్ దర్శకత్వంలో సుమయా రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఆదివారం ఈ మూవీ ప్రారంభోత్సవ వేడుకలు అన్నపూర్ణ స్టూడియోలో ఘనంగా జరిగాయి. ప్రముఖ రచయిత, నిర్మాత కోన వెంకట్ పూజా కార్యక్రమాలను నిర్వహించారు. రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డి కెమెరా స్విచ్ ఆన్ చేయగా ఏపీ శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్దార్థ్ రెడ్డి క్లాప్ ఇచ్చారు. విజయ్ కనకమేడల గౌరవ దర్శకత్వం వహించారు. ఈ సందర్భంగా దర్శకుడు సాయిరాజేష్ మహదేవ్ మాట్లాడుతూ 'మా టీమ్‌ను ఎంకరేజ్ చేయడానికి వచ్చిన బైరెడ్డి సిద్ధార్ద్ రెడ్డిగారికి తోపుదుర్తి ప్రకాశ్ గారికి, కోన వెంకట్ గారికి థ్యాంక్స్. 'డియర్ ఉమ' అనేది ఓ బాధ్యతగల చిత్రం. మా హీరోయిన్, నిర్మాత అయిన సుమయారెడ్డి సబ్జక్ట్ రాసి వినిపించారు. వినగానే ఓ డైరెక్టర్‌గా బాధ్యతగా ఫీలయ్యాను. అదేవిధంగా మంచి టీం కుదిరింది. ఆమె మల్టీ టాస్క్ పర్సనాలిటీ. అందరూ సపోర్ట్ అందిస్తారని భావిస్తున్నాను. దీన్ని పాన్ ఇండియా సినిమాగా తీసున్నాం. కథపై నమ్మకంతోనే దీన్ని పాన్ ఇండియా మూవీగా తెరకెక్కిస్తున్నాం. ప్రతి వ్యక్తి జీవితంలో ఓ ఎలిమెంట్ కథలో ఉంటుంది. సినిమా పెద్ద హిట్ అవుతుందని నమ్ముతున్నాం' అన్నారు. నిర్మాత, హీరోయిన్ సుమయా రెడ్డి మాట్లాడుతూ 'కథ నేను రాసినప్పటికీ నా టీమ్‌తో కలిసి డెవలప్ చేశాను. మేం కథపై నమ్మకంతో బాధ్యతగా తీసుకుని హీరోయిన్‌గా, నిర్మాతగా సినిమా చేస్తున్నాను. ప్రతి ఒక ఇంటో జరిగిన, జరుగుతున్న కథ. అందరూ కనెక్ట్ అవుతారు" అన్నారు. హీరో పృథ్వీరాజ్ మాట్లాడుతూ "నేను ముందుగా దియా అనే కన్నడ చిత్రంలో నటించాను. తెలుగులోనూ అనువాదమై మంచి స్పందన వచ్చింది. ఇప్పుడు డియర్ ఉమ వంటి సినిమాతో తెలుగు ప్రేక్షకులను పలకరిస్తున్నందుకు చాలా హ్యాపీగా ఉంది. డియర్ ఉమ కథ చాలా బావుంది. ఫీల్‌గుడ్ లవ్‌స్టోరి. మంచి మెసేజ్ ఉంటుంది. అందరికీ థ్యాంక్స్" అన్నారు. ఈ చిత్రానికి నిర్మాత సుమయారెడ్డి, స్క్రీన్‌ప్లే, డైలాగ్స్, దర్శకత్వం: సాయిరాజేష్ మహాదేవ్. కో ప్రొడ్యూసర్: నగేష్ యుజి.

# జూన్ 2న రానున్న 'ఐక్యూ'

ఇది ఒక బ్రెయిన్‌కు సంబంధించిన సినిమా. మేధావి అయిన అమ్మాయి మెదడును అమ్మడానికి వాళ్ల ప్రొఫెసర్ ఎలా ప్లాన్ చేశాడు, దాని ద్వారా జరిగిన పరిణామాలు ఏమిటి అనే కథాంశంతో తెరకెక్కిన సినిమా 'ఐక్యూ'.. కాయగూర రాజేశ్వరి సమర్పణలో కె.ఎల్.పి మూవీస్ పతాకంపై సాయిచరణ్, పల్లవి, ట్రాన్సీ నటీనటులుగా జిఎల్‌బి శ్రీనివాస్ దర్శకత్వంలో కాయగూరల లక్ష్మీపతి నిర్మించిన ఈ చిత్రం అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని జూన్ 2న విడుదలకు సిద్ధమైన సందర్భంగా చిత్ర నిర్మాత కాయగూరల లక్ష్మీపతి మాట్లాడుతూ.. యూత్ బ్యాక్‌డ్రాప్‌లో ఇప్పటివరకు రానటువంటి డిఫరెంట్ యూనియ్ పాయింట్‌తో తెరకెక్కిన ఈ సినిమా చాలాబాగా వచ్చింది. సినిమాలో మా అబ్బాయి హీరోగా నటిస్తున్నాడు. ఈ సినిమాలో సీనియర్ నటులు సుమన్, బెనర్జీ, సత్యప్రకాశ్, సూర్య, పల్లె రఘునాథ్‌రెడ్డి, జబర్దస్త్ శేషు, గీతా సింగ్ వంటి నటీనటులతో కలిసి హీరోగా నటిస్తున్న మా అబ్బాయికి ఈ సినిమా ద్వారా మంచి పేరు వస్తుందని ఆశిస్తున్నాను అన్నారు.
చిత్ర దర్శకుడు శ్రీనివాస్ జిఎల్‌బి మాట్లాడుతూ.. ఐక్యూ అంటూ మేధస్సుకు సంబంధించిన చిత్రం. మంచి ఐక్యూ ఉన్న అమ్మాయిని హీరో ఎలా సేవ్ చేశాడు అనే కథ చాలా ఇంట్రెస్‌గా ఉంటుంది. ఈ చిత్రంలో హీరో, హీరోయిన్స్‌తోపాటు ఇందులోనటించిన వారంతా చాలాబాగానటించారు. త్వరలో ప్రేక్షకుల ముందుకు వస్తున్న ఈ సినిమాకు మీరందరి సపోర్టు కావాలని కోరుతున్నానని అన్నారు.
ఈ చిత్రానికి బ్యానర్: కెఎల్‌పి మూవీస్, సమర్పణ: కాయగూరల రాజేశ్వరి, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: శ్రీనివాస్ జిఎల్‌బి, నిర్మాత : కాయగూరల లక్ష్మీపతి, కెమెరా: టి.సురేందర్‌రెడ్డి, కథ,మాటలు, సంగీతం : పోలూరి ఘటికాచలం, పిఆర్‌ఒ: ఆర్.కె.చౌదరి.



# సంగీత దర్శకుడు 'రాజ్' కన్నుమూత



**హైదరాబాద్, మే 21 ప్రభాతవార్త :** సంగీత దర్శక ద్వయంలో రాజ్(68) ఇకలేరు. గుండెపోటుతో హైదరాబాద్‌లోని తన నివాసంలో ఆయన ఆదివారం తుదిశ్వాస విడిచారు. రాజ్ అసలు పేరు తోటకూర సోమరాజు. ఆయనకు భార్య, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. రాజ్ మరణంతో చిత్రపరిశ్రమలో విషాదఛాయలు అలుముకున్నాయి. పలువురు సినీ ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా సంతాపం ప్రకటించారు. రాజ్ కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. సోమవారం ఫిల్మ్‌నగర్‌లోని మహాప్రస్థానంలో రాజ్ అంత్యక్రియలు జరగనున్నాయి. ఆయన తండ్రి ప్రముఖ సంగీత దర్శకులు టివి రాజు, తండ్రి సంగీత దర్శకుడు కావడంతో రాజ్‌కి కూడా చిన్నప్పటి నుండి సంగీతంపై మక్కువ ఏర్పడింది.మోహన్‌బాబు హీరోగా వచ్చిన ప్రళయ గర్జన మూవీతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చాడు రాజ్. ఈ సినిమాకు కోటీ కూడా పనిచేశారు. అలా ప్రారంభమైన రాజ్-కోటీ ప్రయాణం ఇంతింతై వటుడింతై అన్నట్లుగా మారిపోయింది. సినీ సంగీత ప్రపంచంలో రాజ్-కోటి ద్వయానికి ఉన్న గుర్తింపు గురించి ప్రత్యేకించి పరిచయం అవసరం లేదు.వారు చేసిన అన్ని సినిమాలు, అన్ని పాటలు సూపర్‌హిట్టే. దశాబ్దాల పాటు వీరి సంగీతం సంగీతప్రియులను అలరించింది. రాజ్ కోటి సంగీత సారధ్యంలో సుమారు 180కు పైగా చిత్రాలకు సంగీతం అందించారు. 1982 ప్రళయ గర్జనతో ప్రారంభమైన ఈ కాంబినేషన్ 1999 వరకూ కొనసాగింది. ముఠామేస్త్రి, బావా బావమరిది, గోవిందా గోవిందా, హలో బ్రదర్, కొదమ సింహం, యముడికి మొగుడు, లంకేశ్వరుడు, కర్తవ్యం, బంగారు కుటుంబం, పోకిరి రాజా వంటి చిత్రాలతో గుర్తింపు తెచ్చుకున్నారు.ఆతరువాత కొన్ని అనివార్య కారణాల వల్ల రాజ్ కోటీ విడిపోయారు. ఇద్దరి మధ్య ఏర్పడిన మనస్పర్థాలు కారణం అని చెప్పుకుంటారు కానీ..ఆ విషయంపై ఇద్దరు ఎక్కడ నోరువిప్పకపోవడం గమనార్హం. వీరిద్దరూ విడిపోయాక రాజ్ సొంతంగా కొన్ని చిత్రాలకు సంగీతం అందించారు. సిసింద్రీ, రాముడొచ్చాడు. ప్రేమంటే అదేరా, చిన్నిచిన్ని ఆశ తదితర సినిమాలకు ఆయన సంగీత దర్శకుడిగా పనిచేశారు. మహేశ్ నటించిన టక్కరి దొంగలో కామెడీ పాత్ర పోషించారు.



# నేడు 'సుమతి' లిరికల్ సాంగ్ రిలీజ్

జూన్ 9న గ్రాండ్‌గా రిలీజ్ అవుతోన్న చిత్రం.. సముద్ర ఖని, మాస్టర్ ధ్రువన్ అనసూయ, రాజేంద్రన్, ధన్‌రాజ్ కీలక పాత్రధారులు. సినీరంగంలోకి వచ్చిన ఎందరో నటీనటులు తమదైన గుర్తింపు సంపాదించుకున్నారు. అందుకు కారణం.. వాళ్లు ఎంపిక చేసుకునే విలక్షణమైన పాత్రలే. అలాంటి వెర్సటాలిటీ లేకపోతే ఆడియెన్స్‌కు కనెక్ట్ కారు. అలాంటి డిఫరెంట్ రోల్స్‌తో తనకంటూ ఓ ప్రత్యేకమైన గుర్తింపును సంపాదించుకున్న నటి అనసూయ భరద్వాజ్. రంగస్థలంలో రంగమ్మత్తగా అయినా.. పుష్ప-2లో దాక్షాయిణిగా అయినా మెపి ్పంచటం ఆమెకే చెల్లించింది. ఇప్పుడలాంటి మరో విభిన్నమైన పాత్రలో కనిపించటానికి రెడీ అవుతోంది అనసూయ భరద్వాజ్. ఆ సినిమాయే 'విమానం'. ఇప్పటివరకు ఆమె చేసిన పాత్రలన్నింటితో పోల్చితే 'విమానం' చిత్రంలో ఆమె చేసిన సుమతి పాత్ర చాలా వెరైటీగా ఉంటుందని రీసెంట్‌గా విడుదలైన సదరు పాత్ర ఫస్ట్ లుక్ చూస్తుంటేనే అర్థమవుతుంది. ఓవైపు బోల్డ్‌గా ఉంటూనే ఎమోషనల్ టచ్‌తో ఉండే పాత్ర ఆమెది. ఆమె పాత్రకు సంబంధించి 'సుమతీ.. ' అనే లిరికల్ విడియో సాంగ్‌ను సోమవారం విడుదల చేయబోతున్నట్లు చిత్ర యూనిట్ ప్రకటించింది. ఇప్పటికే విడుదలైన మూవీ టీజర్, రేలా రేలా అనే లిరికల్ సాంగ్‌తో పాటు సుమతి పాత్ర ఫస్ట్ లుక్, విడియో గ్లింప్స్‌తో సినిమాపై మంచి బజ్‌ను క్రియేట్ చేసింది. ఈ చిత్రంలో వీరయ్య అనే అంగవైకల్యం ఉన్న తండ్రి పాత్రలో సముద్రఖని, కొడుకు పాత్రలో మాస్టర్ ధ్రువన్ నటిస్తుండగా సుమతి పాత్రలో అనసూయ భరద్వాజ్, రాజేంద్రన్ పాత్రలో రాజేంద్రన్, డేనియల్ పాత్రలో ధన్‌రాజ్, కోటి పాత్రలో రాహుల్ రామకృష్ణ ఇతర కీలక పాత్రల్లో మెప్పించబోతున్నారు. మనకు జీవితంలో కనిపించే వివిధ పాత్రలకు సంబంధించిన ఎమోషనల్ జర్నీ 'విమానం'. జూన్ 9న ఈ చిత్రం వరల్డ్‌వైడ్‌గా తెలుగు, తమిళ భాషల్లో గ్రాండ్ రిలీజ్ కానుంది. శివప్రసాద్ యానాల దర్శకత్వంలో జి స్టూడియోస్, కిరణ్ కొర్రపాటి (కిరణ్ కొర్రపాటి క్రియేటివ్ వర్క్స్) 'విమానం' చిత్రాన్ని నిర్మించారు.

# ఢిల్లీ అధికారాలపై కేంద్రం ఆర్డినెన్స్‌కు వ్యతిరేకంగా పోరు

## రాజ్యసభలో బిల్లు వీగిపోయేందుకు విపక్ష ఐక్యతకోసం కృషి: అరవింద్‌కేజ్రీవాల్‌తో నితీష్‌కుమార్ భేటీ



**న్యూఢిల్లీ, మే 21:** ఢిల్లీలోని ఆప్‌ప్రభుత్వాన్ని ఇబ్బందులకు గురిచేసేందుకు కేంద్రం హడావుడిగా తెస్తున్న ఆర్డినెన్స్ ను రాజ్యసభలో ఆమోదం పొందకుండా కృషిచేయాలని బీహార్ సిఎం నితీష్‌కుమార్ ఢిల్లీ సిఎం అరవింద్‌కేజ్రీవాల్‌కు స్పష్టం చేసారు. 2024 ఎన్నికలకుగాను దేశంలోని ప్రతిపక్షాలన్నింటినీ ఏకంచేసేందుకు నడుంకట్టిన నితీష్‌కుమార్ ఆదివారం ఢిల్లీలో ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌ను కలిసి చర్చలుజరిపారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు అమలుకాకుండా ఉండేందుకు గాను హడావిడిగా ఆర్డినెన్స్‌ను తెచ్చేందుకు కేంద్రంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం కసరత్తులుచేయడాన్ని ఇద్దరునేతలు సీరియస్‌గా పరిగణించారు. రాజ్యసభలో ఈ బిల్లు వీగిపోయేలా చేసే దానిపై పార్టీమేనిఫెస్టో ఎన్నికలకు ముందు రిఫరెండమ్‌గా నిలుస్తుందని ఈఇద్దరునేతలు భావించారు. ఢిల్లీ ప్రభుత్వం పరంగా ఎదురవుతున్న సమస్యలపై పోరాడేందుకు బీహార్‌సిఎం తన సంపూర్ణ మద్దతు నిస్తానని నితీష్‌కుమార్ ప్రకటించారు. అలాగే ఇదే భేటీలో డిప్యూటీ సిఎం తేజస్వియాదవ్‌కూడా పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం ఢిల్లీపట్ల అన్యాయంపై పోరాడతామని పిలుపునిచ్చారు. బిల్లురూపంలో రాజ్యసభకు రానున్న ఈ బిల్లును పూర్తిగా వీగిపోయేలాచేయాలని అందుకు అన్ని ప్రతిపక్షాలు ఏకంకావాలని ముందుకురావాల్సిన అవసరం ఉందని నితీష్‌సూచించారు. ఈ బిల్లు వీగిపోవడంద్వారా 2024 ఎన్నికల్లో బిజెపి మళ్లీ అధికారంలోకి రాలేదన్న సందేశం వెళ్లేలా చేయాలని నితీష్‌కుమార్ కేజ్రీవాల్ వర్గాల్లో ప్రస్తావనకు వచ్చిందని సమాచారం. ఎన్నికైన ప్రభుత్వ అధికారాలను కేంద్రం ఎలా దురాక్రమణచేస్తుందని, లెఫ్ట్‌నెంట్ గవర్నర్లు కేంద్ర ప్రతినిధులుగా రాజ్యాంగబద్ధంగా ఉండాల్సిన ఎల్జీలు పార్టీప్రతి నిధు లుగా వ్యవహరిస్తున్నారు. సుప్రీంకోర్టు స్వయంగా ఢిల్లీప్రభుత్వానికి అధికా రాలు ఉంటాయని స్పష్టం చేసిందని మీరు ఆ అధికారాలు ఎలా లాక్కుంటారని నితీష్ కుమార్ ప్రశ్నించారు. మేం ఆప్‌తో కలిసి వెళతామని, మరిన్న సమా వేశాలు నిర్వహిస్తామని, మరొకొందరు ప్రతిపక్ష పార్టీల నాయకులను కూడా కలిసి జాతీయ స్థాయిలో ఈ దుర్ఘటనపై ఆందోళన నిర్వహిస్తామన్నారు. చట్టం అందరికీ సమానమేనన్నది గుర్తించి నిబంధనలు పాటించాలని, ప్రజల మధ్య అపోహలు సృష్టించే విధంగా కేంద్రం విధానాలు ఉన్నాయని నితీష్ విమర్శించారు. ఈనెల 23వ తేదీనే తాను పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రిని కలుస్తానని, అక్కడ కూడా ఇదే విషయం ప్రస్తావిస్తానన్నారు. అరవింద్‌కేజ్రీవాల్ శివసేనవర్గం థాకరేను, ఎన్‌సిపి చీఫ్‌శరద్‌పవార్‌లను ఈనెల 24, 25 తేదీల్లో ముంబయిలో కలుసుకుని రాజ్యసభలో ఈ ఆర్డినెన్స్ బిల్లును స్తంభింపచేయాలనే అంశంపైనే చర్చలు జరుపుతారు. ఆర్జెడి అధ్యక్షుడు తేజస్వియాదవ్ మాట్లా డుతూ కేంద్రం చర్యలు ప్రజాస్వామ్యానికి ప్రమాదకరంగా మారాయని అన్నారు. రాజ్యాంగాన్నే మార్చేందుకు కుట్రలు చేస్తున్నారని, వారినిఎంతకైనా అడ్డుకుంటామని తేజస్వి వెల్లడించారు. ఇద్దరు ప్రతినిధులకు అధికారాలివ్వడంవల్ల భద్రతకు ముప్పు కలుగుతుందని, పాలనాపరంగా అనేక ఇబ్బందులు చిక్కులు ఏర్పడతాయని ఆయన అన్నారు. ఢిల్లీ పాలనా వ్యవహారాలపై కేంద్రం పట్టు ఉండటం వల్ల విదేశాల రాయబార కార్యాలయాలు, ఇతర దౌత్యసంస్థలతో మంచి సంబంధాలనుపెంచుకునే అవకాశం ఉంటుందని, స్థానిక అంశాలకంటే జాతీయ స్థాయిలో దేశశ్రేయస్సు ఇమిడిఉండే అంశాలకే కేంద్రం ఎక్కువ ప్రాధాన్యత ఇస్తుందని కొందరు అధికారులు వ్యాఖ్యానించారు. ఢిల్లీ యంత్రాంగంలో తాము పనిచేయడం కష్టంగా ఉందని, తరచూ అధికారులపై కేంద్రానికి మద్దతుగా నిలుస్తున్నారని అపవాదులు వస్తున్నాయని పేర్కొన్నారు.





# ఎల్‌సాల్వడార్ స్టేడియంలో తొక్కిసలాట: 12 మంది మృతి

### వందలాది మందికి గాయాలు

**శాన్‌సాల్వడార్(ఎల్‌సాల్వడార్), మే 21:** ఫుట్‌బాల్‌మ్యాచ్ చూసేందుకు వచ్చిన ప్రేక్షకులు ఒక్కసారిగా స్టేడియంలోకి దూసుకుని రావడంతో జరిగిన తొక్కిసలాటలో 12 మంది చనిపోయారు. మరికొందరికి తీవ్ర గాయాలయ్యాయి. ఎక్కువశాతం తొక్కిసలాటలో ఊపిరాడకపోవడంవల్లే దుర్మరణం పాలయినట్లు అధికారులు తెలిపారు. మధ్యఅమెరికా దేశం అయిన ఎల్‌సాల్వడార్ రాజధాని శాన్‌సాల్వడార్‌లోని కుస్కాట్లాన్ స్టేడియంలో అలియాంజా, ఎఫ్ఎఎస్ జట్లమధ్య ఫుట్‌బాల్‌మ్యాచ్ నిర్వహిస్తున్నారు. ఈ మ్యాచ్‌ను చూసేందుకు వేలాది అభిమానులు తరలిరావడంతో స్టేడియంలో ఒక్కసారిగా తొక్కిసలాట జరిగింది. ఈ సంఘటనతో మ్యాచ్‌ను సస్పెండ్‌చేసి సెక్యూరిటీ అధికారులు బాధ్యులను ఏర్పడి స్టేడియంను మూసివేసారు. వందలాదిగాపోలీస్ అధికారులు, సైనికులు కూడా అక్కడకు రావడంజరిగింది. మృతులు, క్షతగాత్రులను ఆసుపత్రులకు చేరవేసేందుకు అంబులెన్సులు కూడా అక్కడకు చేరుకున్నాయి. జాతీయ సివిల్‌పోలీస్ డైరెక్టర్ మారిసియో అరియాజా మాట్లాడుతూ సాల్వడార్ సాకర్ మృతులకు సంతాపం ప్రకటిస్తోందని, ఇప్పటివరకు 12 మంది చనిపోయినట్లు తేలిందని అన్నారు. ఆరోగ్యశాఖ మంత్రి ఫ్రాన్సిస్కో అలబి దేశంలోని ఆసుపత్రుల్లో బాధితులందరికీ వైద్యసేవలు అందిస్తామన్నారు. అంతర్గత వ్యవహారాలశాఖమంత్రి జువాన్ కార్లోస్ బిడెగైన్ మాట్లాడుతూ పోలీసు అధికారులందరూ తక్షణమే ఆ ప్రాంతానికి చేరుకుని రక్షణ చర్యలు ప్రారంభించాయన్నారు. అత్యవసరసేవల(గ్రూప్‌కమాండోస్)ప్రతినిధి కార్లోస్ ఫ్యుంటెస్ మాట్లాడుతూ సుమారు 500 మందికిపైగా తమవద్ద ఉన్నవారికి వైద్యసేవలు అందిస్తున్నట్లుతెలిపారు. సుమారు వందమందికిపైగా పరిస్థితి విషమంగా ఉందని, వారందరినీ ఆసుపత్రికి తరలించామని ఫ్యూంటెస్ చెప్పారు. స్టేడియంకు ఉన్న గేట్లలో ఒకటి కూలిపోవడంతో ఫ్యాన్స్ వందలాదిగా ఒక్కసారిగా స్టేడియంలోకి దూసుకురావడంతో ఈ తొక్కిసలాట జరిగింది. దేశ అధ్యక్షుడు నాయిబ్ బుకెలే మాట్లాడుతూ ఆటగాళ్లు, మేనేజర్లు, స్టేడియం, బాక్స్ ఆఫీస్, లీగ్ ఫెడరేషన్ అందరినీ విచారిస్తామని బుకెలే ట్వీట్‌చేసారు. నిందితులు ఎవరైనా సరే శిక్షించకుండా వదిలిపెట్టబోమని పేర్కొన్నారు. ఇలాంటిప్రమాదమే ఏడునెలల క్రితం ఇండోనేసియాలోని మలంగ్‌స్టేడియంలో జరిగింది. 135 మంది చనిపోగా వీరిలో 40 మంది చిన్నారులు కూడా ఉన్నారు. ఆనాటిప్రమాదానికి బాధ్యులుగా తేల్చిఇద్దరు మ్యాచ్ అధికారులను, ఒక ఇండోనేసియా పోలీస్ అధికారిని బాధ్యులుగా తేల్చారు. వీరికి 18 నెలలపాటు జైలుశిక్ష కూడా విధించారు.



## 32వ వర్ధంతిసందర్భంగా రాజీవ్‌గాంధీకి ఘననివాళి

**న్యూఢిల్లీ, మే 21:** దివంగత ప్రధానమంత్రి రాజీవ్‌గాంధీ 32వ వర్ధంతి సందర్భంగా దేశవ్యాప్తంగా ఆయనకు పార్టీకేడర్ నివాళులర్పించింది. ఎఐసిసి మాజీ అధ్యక్షురాలు రాజీవ్ సతీమణి సోనియా గాంధీ, కుమారుడు రాహుల్, కుమార్తె ప్రియాంక గాంధీలు వీర్‌భూమిలో దివంగత ప్రధానమంత్రికి ఘనంగా నివాళులర్పించారు. పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖార్గే ఇతర కాంగ్రెస్ పార్టీ జాతీయ కార్యవర్గ ప్రతినిధులుసైతం వీర్‌భూమిలో రాజీవ్‌సమాధి వద్ద నివాళులర్పించారు. ఈసందర్భంగా జరిగిన ప్రార్థనల్లో రాజీవ్‌కుటుంబంతోపాటు పలువురు కాంగ్రెస్‌నేతలు పాల్గొన్నారు. ఈసందర్భంగానే రాహుల్ తన ట్విట్టర్‌ఖాతాలో భావోద్వేగమైన పోస్టు పెట్టారు. నాన్నా ఒక ప్రేరణరూపంలో జ్ఞాపకాలుగా మీరు సదా నాతోనే ఉన్నారు అని రాసారు. దీనితోపాటు రాజీవ్ జ్ఞాపకాలను గుర్తుచేసే ఒకవిడియోను కూడా ఆయన పోస్టుచేసారు. 1944 ఆగస్టు 20వ తేదీ రాజీవ్ జన్మించారు. తల్లి ఇందిరా గాంధీ హత్య తర్వాత 1984లో పార్టీ ఇన్‌ఛార్జిగా బాధ్యతలు స్వీకరించారు. 40 సంవత్సరాలవయసులోనే 1984అక్టోబరులోప్రధానిగా బాధ్యతలుచేపట్టి రికార్డు సృష్టించారు. 1989అక్టోబరు రెండువరకూ ఆయన ప్రధానిగా కొనసాగారు. 1991 మే21నతమిళనాడులోని శ్రీపెరంబుదూరులో ఉగ్రసంస్థ ఎల్టీటిఇ బృందం నిర్వహించిన ఆత్మాహుతిదాడిలో రాజీవ్ పరమపదించారు. అలాగే రాష్ట్రాల్లో కూడా పిసిసి కార్యాలయాల్లో రాజీవ్‌కు ఘననివాళి అర్పించారు. పిసిసి అధ్యక్షులతోపాటు కార్యవర్గం ఇతర ప్రముఖనేతలందరూ రాజీవ్‌కు నివాళి కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

# కర్ణాటక థీమాతో ఎన్నికలు జరిగే రాష్ట్రాలపై హైకమాండ్ ఫోకస్

### 24న ఖర్గే అధ్యక్షతన నాలుగు రాష్ట్రాల ప్రతినిధులతో సమావేశం



**న్యూఢిల్లీ, మే 21:** కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లోకాంగ్రెస్ అనూహ్య విజయం తర్వాత ఇపుడు కాంగ్రెస్ హైకమాండ్ ఇతర ఎన్నికలకు వస్తున్న రాష్ట్రాలపై ఫోకస్ పెంచింది. వచ్చే ఏడాది జరగన్నున సార్వత్రిక ఎన్నికలకు సైతం తన ఓటుబ్యాంకును పటిష్టంచేసుకునే కసరత్తుల్లో నిలిచింది. తెలంగాణ,మధ్యప్రదేశ్; ఛత్తీస్‌ఘర్; రాజస్థాన్ రాష్ట్రాల్లో పార్టీ పరిస్థితిని చర్చించేందుకు ఈనెల 24వ తేదీ సమీక్ష సమావేశం ఏర్పాటుచేసింది. రాన్నున అసెంబ్లీ ఎన్నికలకుగాను పార్టీని సిద్ధంచేసేవిధంగా కసరత్తులు ఉంటాయని తెలుస్తోంది పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే ఈ సమావేశం నిర్వహిస్తారు. పార్టీ పదవులపై సీనియర్ నాయకుల్లో జరుగుతున్న అంతర్గతపోరుపైనా కూడా చర్చించి పరిష్కరించాలని, దక్షిణాదిలో సాధించిన భారీ విజయాన్ని వేడుకగా నిర్వహించాలన్న అభిప్రాయం కూడా నెలకొంది. వారంరోజులపాటు ముఖ్యమంత్రి అభ్యర్థి నిర్ణయం కొనసాగడం కారణంగా ఏర్పడిన పార్టీ ప్రతిష్టంభనను కూడా తొలగించాలని చూస్తున్నారు. కర్ణాటకలో ఇద్దరు శక్తివంతమైన నాయకులమధ్య జరిగిన ఈ ప్రతిష్టంభన విపక్షాలకు ప్రధాన విమర్శనాస్త్రంగా మారకుండా జాగ్రత్తలుపడినా రాజస్థాన్‌లో ఇపుడు సచిన్‌పైలట్ పోరు పార్టీకి కొంత మచ్చతెస్తోంది. ఆయన తన రాజకీయ భవిష్యత్తు ఏమిటన్నది హైకమాండ్‌కు ఇప్పటికే సంకేతాలిచ్చినట్లు అంచనా. కాంగ్రెస్ రాష్ట్ర ఇన్‌ఛార్జి సుఖ్‌జీందర్‌సింగ్ రణ్‌ధావా పార్టీ అసమ్మతినేతలను బహిష్కరించదని, అయితే పార్టీలు మారినతర్వాత నాయకులు ఏవిధంగా వ్యవహరిస్తున్నదిమాత్రం పరిగణనలోనికి తీసుకుంటుందని చెప్పారు. మధ్యప్రదేశ్‌లో జ్యోతిరాదిత్య సింధియా తిరుగుబాటుతో కాంగ్రెస్ ప్రభుత్వం భారీ నష్టం చవిచూసింది. 22 మంది పార్టీ ఎమ్మెల్యేలు కూటమికట్టడంతో 15 నెలల కమల్‌నాథ్‌ప్రభుత్వాన్ని 2020లో కుప్పకూల్చారు. ఇక్కడ తిరుగుబాటు ఎమ్మెల్యేలు బిజెపి టికెట్‌పై మళ్లీ ఎన్నికకావడం పార్టీకి కొంత అడ్డంకిగానే మారుతోంది. గడచిన రెండుదశాబ్దాల పాటు రాష్ట్రంలో బిజెపి పాలనలో ప్రభుత్వ వ్యతిరేకత భారీ స్థాయిలో ఉందని ఈ వ్యతిరేకతను సొమ్ముచేసుకోవాలనిచూసినా తిరుగుబాటు ప్రభావం ఇప్పటికీ పార్టీకి పెద్ద సమస్యగా మారుతోంది.

ఇక తెలంగాణ కాంగ్రెస్‌పార్టీ కెసిఆర్ ఆధ్వర్యంలోని భారత్‌రాష్ట్రసమితిని అధిగమించగలదన్న ధీమా ఉన్నా రానున్న సార్వత్రిక ఎన్నికలకు మొత్తం విపక్షాలను ఐక్యంచేయడం ఇక్కడ కొంత సమస్యగానే మారుతోందని హైకమాండ్ దృష్టికి వచ్చింది. మొత్తంగా రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగానిర్వహించిన భారత్‌జోడో యాత్ర పార్టీకేడర్‌లో ఉత్తేజం పెంచింది. కర్ణాటక విజయానికి భారత్‌జోడో యాత్రే కీలకమని పార్టీ హైక మాండ్ భావిస్తోంది. దీనికితోడు అక్కడ నేతల సమిష్టికృషితోపాటు పార్టీ చీఫ్ శివకుమార్‌కృషిని కూడా పార్టీ హైకమాండ్ తక్కువ అంచనావేయడంలేదు. అందుకోసం ఇప్పటినుంచే త్వరలో ఎన్నికలకు రానున్న రాష్ట్రాలపై పార్టీని పటిష్టంచేసేదిశగా కాంగ్రెస్ ఇప్పటినుంచే ఫోకస్ పెంచుతోందని తెలుస్తోంది. అందుకోసమే 24వ తేదీ సమావేశం ఏర్పాటు చేసినట్లు పార్టీ కేంద్ర నేతల సమాచారం.

## కార్‌రేసింగ్‌లో కాల్పులు మెక్సికోలో పది మంది మృతి

**మెక్సికోసిటీ, మే 21:** ఉత్తర మెక్సికోలోని బాజా కాలిఫోర్నియాలో కొనసాగుతున్న ఒక కార్‌రేసింగ్‌లోజరిగిన కాల్పుల్లో పది మంది రేసర్లు మరణించారు. మధ్యాహ్నం 2.18 గంటలసమయంలో ఈ కాల్పులుజరిగాయి. అన్నిసీజన్లలోను తట్టుకునేవిధంగా కార్‌రేసింగ్‌ను శాన్ విసెంటే ప్రాంతంలో నిర్వహిస్తున్నారు. ఎన్సెనాడానగరపరిధిలో ఉన్న ఈప్రాంతంలో జరుగుతున్న ఈ రేసింగ్ అత్యంత ఉత్కంఠగా కొనసాగుతున్న దశలో పొడవాటి తుపాకులు ఒక బూడిదరంగు వ్యాన్‌నుంచి బయటికి వచ్చి గ్యాస్‌స్టేషన్ వద్ద రేసింగ్‌లో పాల్గొన్న అభ్యర్థులపై కాల్పులుజరపడం ప్రారంభించాయి. ప్రతి ఏటా రెండురోజులపాటు ఈ రేసింగ్‌నిర్వహిస్తారు. ఈ రేసింగ్‌ను అక్కడి భాషలో కాచానిల్లాజో అని పిలుస్తారు. బాజా కాలిఫోర్నియాలోని శాన్‌విసెంటే నగరంలో ప్రతి ఏటా నిర్వహిస్తారు. ఈ ప్రాంతంలో కేవలం నాలుగువేలమంది మాత్రమే జనాభా నివసిస్తారు. కాల్పులకు తెగబడింది, కాల్పుల్లో చనిపోయిన వారి వివరాలపై ఆరాతీస్తున్నట్లు తెలిపింది. గత ఏప్రిల్‌లో కూడా సాయుధ దుండగులు ఒక చిన్నారితోపాటు మరో ఆరుగురిపై కాల్పులుజరిపి హత్య చేసారు. మధ్య మెక్సికో రాష్ట్రం గువాంజువాటోలో ఈ కాల్పులుజరిగాయి. ఈప్రాంతంలో డ్రగ్స్ మాఫియా హింస ఎక్కువ కొనసాగుతోంది. డ్రగ్‌మాఫియా ముఠాలు మెక్సికోలో ఇటీవలికాలంలో ఒకరిపై ఒకరు భీకరంగా కాల్పులుజరుపుకుంటున్న సంగతి తెలిసిందే. ఈ సంఘటనపై బాజా కాలిఫోర్నియా రాష్ట్ర ఆటార్నిజనరల్ కార్యాలయంతో నిత్యం టచ్‌లోనే ఉన్నామని, సమగ్ర దర్యాప్తుకు ఆదేశించినట్లు తెలిపారు. మెక్సికో, ప్రభుత్వ అటార్నిజనరల్ కార్యాలయం కూడా దర్యాప్తును వేగవంతంచేయాలని ఆదేశించింది. ప్రస్తుతం సంఘటన ప్రాంతంలో మున్సిపల్ అధికారులు, పోలీస్, మెరైన్‌సిబ్బంది, అగ్నిమాపక సిబ్బంది, మెక్సికన్ రెడ్‌క్రాస్ ఇతరదర్యాప్తు ఏజెన్సీలు మొత్తం అక్కడకు చేరుకుని దర్యాప్తు ప్రారంభించాయి.

# మహిళా మంత్రుల్లేని సిద్దరామయ్య తొలికేబినెట్!



**బెంగళూరు, మే 21:** ఎనిమిది మంది కేబినెట్‌మంత్రులతో కొలువుదీరిన కర్ణాటక సర్కారులో తొలివిడత ఒక్క మహిళకు కూడా కేబినెట్ బెర్త్ దక్కకపోవడంపై విమర్శలు వస్తున్నాయి. సిఎంగా సిద్దరామయ్య, డిప్యూటీగా డికెశివకుమార్‌లతోపాటు ఎనిమిదిమంది కేబినెట్ మంత్రులుగా ప్రమాణస్వీకారం చేసారు. వీరిలో ముగ్గురు ఎస్‌సి కులాలకు చెందినవారయితే ఎస్టీ, లింగాయత్, క్రిస్టియన్, ముస్లిం మతాలకు చెందినవారు ఒక్కొక్కరుగా ఉన్నారు. దీన్నిచూస్తే అన్ని సామాజిక సమీకరణలకు న్యాయంచేసామన్న భావన కల్పించేందుకు తొలివిడత కేబినెట్‌కూర్పు జరిగినా మహిళలకు స్థానం కల్పించకపోవడంపై సర్వ త్రా విమర్శలు వెల్లువెత్తాయి. కర్ణాటక విజయంలో మహిళా ఓ టర్లపాత్ర ఎంతోకీలకంగా ఉంది. కాంగ్రెస్‌ప్రచారంలో ఎల్పీజీ ధరలపైనా, సంక్షేమపథకాలపైనా ఎక్కువప్రచారంచేసింది. దీనితో మహిళా ఓటర్లు పార్టీకి ఎక్కువ ఆదరణ చూపించారు. పార్టీకి గతంలో ఎన్నడూలేనివిధంగా ఓట్లు వేసినట్లు నిర్ధారణ అయింది. దీన్నిబట్టి మొదటి కేబినెట్‌లోనే మహిళను ఎంపికచేస్తారని మహిళా ఓటర్లు ఆశించారు. కానీ అదేమీ జరగలేదు. కొత్తగా ఎన్నికైన అసెంబ్లీలో పదిమంది మహిళలు ఉన్నారు. 224 మంది సభ్యులున్న సభలో వీరిశాతం నాలుగు మాత్రమే. కాంగ్రెస్,బిజెపనినుంచి నలుగురు, జెడిఎస్‌నుంచి ఒకరు, స్వతంత్రులుగా మరొకరు మహిళా ఎమ్మెల్యేలున్నారు. కాంగ్రెస్‌పార్టీ 11 మందిని,బిజెపి 12 మందిని జెడిఎస్ 13 మంది మహిళా అభ్యర్థులను పోటీకి దించింది. ఈ ప్రాతినిధ్యం బట్టిచూస్తేనేవారికి కేబినెట్‌లోకూడా ప్రాతినిధ్యం తక్కువగానే ఉంటున్నది. ఈసారి నెగ్గిన మహిళా ఎమ్మెల్యేలు అత్యున్నత స్థాయి విద్యార్హతలున్నవారే. కాంగ్రెస్‌పరంగాచూస్తే కరనీజ్ ఫాతిమా హిజబ్‌కు వ్యతిరేకంగా భారీ ఎత్తున ఆందోళన నిర్వహించారు. గుల్బర్గానుంచి ఎన్నికయ్యారు. నాయాన మోతమ్మ నేషనల్ లాస్కూల్ ఆఫ్ ఇండియా పూర్వ విద్యార్థిని ఎస్‌సికేటగిరీకి చెందినవారు. రూపకళ ఎం కూడా పోస్టుగ్రాడ్యుయేషన్ చదివారు. కోలార్ గోల్డ్‌ఫీల్డ్ సీట్‌ఖుంచి భారీ మెజార్టీతో ఎన్నికయ్యారు. శాసనసభ పరంగాచూస్తే అత్యంత సీనియర్ అయిన రెండుపర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచిననాయకురాలు లక్ష్మి ఆర్ హెబ్బాల్కర్. డిప్యూటి సిఎంకు అత్యంత నమ్మకస్తురాలిగా ఉంటూ వచ్చారు. మహిళా ఎమ్మెల్యే లతా మల్లికార్జున్‌కూడా అన్ని అర్హతలున్న అభ్యర్థే. కాంగ్రెస్‌తో సన్నిహిత సంబంధాలున్న వారే. కేబినెట్ బెర్త్‌లకున్న పోటీలో మహిళలను ఎంతమాత్రం పరిగణనలోనికి తీసుకోలేదని కొందరు మహిళా హక్కుల నేతలు కూడా చెపుతున్నారు. తారాకృష్ణస్వామి అనే స్వచ్ఛందసంస్థ ప్రతినిధి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కేబినెట్ విస్తరణలో ఈ నలుగురికీ మంత్రిపదవులు ఇవ్వాలనిసూచించారు. తారా లాంటి హక్కుల కార్యకర్తలే మరికొందరు మహిళలను కేవలం ఓటు బ్యాంకుగానే రాజకీయ పార్టీలుచూస్తున్నాయని విమర్శించారు. ఎన్నికల్లో పోటీకి కూడా మహిళా అభ్యర్థులను దామాషా ప్రకారం పెంచాలని సూచించారు. అలాగే కేబినెట్‌లో కూడా మహిళల సంఖ్య పెరగాలని సూచించారు. మహిళలతోపాటు సిద్దరామయ్య తొలి కేబినెట్‌లో అగ్రవర్ణాల ప్రతినిధి ఎవ్వరూ లేరు. వాస్తవానికి ఈఎన్నికల్లో బిజెపి అత్యధికంగా బ్రాహ్మణ కులానికి చెందిన వారిని ఎన్నికల్లో పోటీకి దించింది. కాంగ్రెస్‌పరంగాచూస్తే తక్కువేనని చెప్పాలి. ఇపుడు తొలికేబినెట్‌లో కూడా ఈ కులానికి ప్రాతినిధ్యంలేదని చెప్పాలి.



# అసోంలో ఇక టీచర్లకు డ్రెస్‌కోడ్..!

### జీన్స్, లెగ్గిన్స్, టీషర్టులపై నిషేధం

**గువాహతి, మే 21:** బోధనారంగంలోపనిచేసే ఉపాధ్యాయలకు ప్రత్యేకవస్త్రధారణ తప్పనిసరిగా ఉండాలని అసోం ప్రభుత్వం నిర్ణయించింది. విద్యార్థుల్లాగే ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తున్న అన్ని పాఠశాలల్లోని ఉపాధ్యాయులకు డ్రెస్‌కోడ్‌నిర్ణయించింది. జీన్స్, టీషర్టులు, లెగ్గిన్స్‌ను పూర్తిగా నిషేధిస్తూ అసోం పాఠశాల విద్యాశాఖ ఉత్తర్వులు జారీచేసింది. ఉపాధ్యాయులనుచూసి విద్యార్థులు ఎన్నో అంశాలను నేర్చుకోవాల్సి ఉంటుందని, వారి వస్త్రధారణకూడా పిల్లలపై ప్రభావంచూపుతుందని ఉత్తర్వుల్లోపేర్కొంది. అందుకే వారికి డ్రెస్‌కోడ్ తప్పనిసరి చేసినట్లు వెల్లడించింది. కొన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయులు తమకు నచ్చిన దుస్తులతో హాజరవుతున్నటునలమ ఆదృష్టికి వచ్చిందని, ఇది ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదని, ఉపాధ్యాయులు విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని, వృత్తికి గౌరవం తెచ్చేలా హుందాగా ఉండే దుస్తులు ధరించడం అవసరం అని పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి నారాయణ్ కౌన్వార్ తన ఉత్తర్వుల్లో వెల్లడించారు. ప్రభుత్వ ఆదేశాలను ధిక్కరించిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పురుషులు ఫార్మల్ షర్ట్, ఫ్యాంటులు ఉండాలని, మహిళలు హుందాగా ఉండే సల్వార్‌సూట్లు, చీరెలు సాంప్రదాయ వస్త్రాలుధరించాలని సూచించారు. టీచర్లు తమ విధులు నిర్వర్తిం చేటపుడు అన్ని రకాల మర్యాదలకు ఉదాహరణగా భావిస్తామని, కాబట్టి విధుల్లో మర్యాద, వృత్తినైపుణ్యం,గంభీరతను ప్రతిబింబించే వస్త్రధారణను అనుసరించడం అవసరమని విద్యాశాఖ కార్యదర్శి పేర్కొన్నారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 754, మృతులు 6

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే21:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 754 కేసులు నమోదయ్యాయి. మృతి ఆరుగురు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,86,461కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,46,514మంది కోలుకోగా 8115మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు

### దేశంలో మొత్తం బాధితులు 4,49,86,461

దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,832చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,68,814కి చేరగా, 80,19,780మంది వరకు కోలుకున్నారు. 1,48,549మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసులసంఖ్య 69,04,943కి చేరింది. అందులో 68,30,141మంది కోలుకున్నారు. 71,915మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,88,081కి చేరింది. అందులో 40,47,484మంది కోలుకున్నారు. 40,354మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 36,10,394కి చేరింది. అందులో 35,72,202 మంది కోలుకున్నారు. 38,079మంది మరణించారు.

# ఉక్రెయిన్‌లో బఖ్‌మత్‌నగరం రష్యా స్వాధీనం

## అదేమీ లేదని భీకరపోరు సాగుతోందన్న ఉక్రెయిన్

**క్యీవ్, మే 21:** తూర్పు ఉక్రెయిన్‌లో రష్యా బలగాలు ఉక్రెయిన్‌సేనలమధ్య సాగిన భీకర యుద్ధం కీలకదశకు చేరింది. సుదీర్ఘకాలంపాటుసాగినపోరులో బఖుమత్ నగరాన్ని స్వాధీనంచేసుకున్నట్లు రష్యా ప్రైవేటుసైన్యం ప్రకటించింది. రష్యా ఉక్రెయిన్ యుద్ధంలో ఇక్కడే ఎక్కువ కాలం సమయం పట్టిందని, శనివారం మధ్యాహ్నానికి నగరం మొత్తం తమ అధీనంలోకి వచ్చిందని రష్యాప్రైవేటుసైన్యం వాగ్నార్ వెల్లడించింది. వాగ్నార్‌చీఫ్ యెవ్జెనీ ప్రిగోజిన్ ఒక విడియోను కూడా విడుదలచేసారు. అందులో ఆయన చుట్టూ అరడజనుమంది సైనికులు విధ్వంసమైన భవనాలు కనిపిస్తున్నాయి. బాంబుపేలుళ్ల శబ్దాలుకూడా వినిపించాయి. అయితే ఈప్రకటనను ఉక్రెయిన్ ఖండించింది. అక్కడ భీకరపోరు కొనసాగుతోందని, ఆదేశ రక్షణశాఖ ఉపమంత్రి హన్నా మలియార్‌తెలిపారు. పరిస్థితి సంక్లిష్టంగా ఉందన్నారు. బఖ్‌మత్‌లో గత 200 రోజులుగా రష్యా ఉక్రెయిన్‌సైన్యాలమధ్య భీకర యుద్ధం జరుగుతోంది. ఈ యుద్ధంలో రెండు వైపులా భారీ నష్టంజరిగింది. వేలాదిమందిచనిపోయి ఉంటారని భావిస్తున్నామని వివరించింది. కానీ రెండుదేశాలు కూడా అంతకుమించిన వివరాలను వెల్లడించలేదు. సాల్ట్‌మైనింగ్‌కు ప్రసిద్ధిచెందిన ఈ నగరంలో యుద్ధంప్రారంభానికి ముందు 70వేలమంది జనాభా ఉండేవారు. నెలల తరబడి యుద్ధం సాగడంతో చాలామంది నగరం వీడివెళ్లిపోయారు. బఖ్‌మత్‌పై రష్యా పట్టుసాధిస్తే డాన్‌బాస్‌లోని మరిన్ని భాగాలను స్వాధీనంచేసుకోడానికి మార్గం తెరుస్తుందని జెలెన్‌స్కీ స్వయంగా హెచ్చరించారంటే ఇది ఉక్రెయిన్‌కు ఎంతకీలకమో అర్థంచేసుకోవచ్చు. ఆర్టిలరీ వైమానికదళ సదరన్‌విభాగం సహకా రంతో వాగ్నార్ దళాల చర్యల ఫలితంగా ఆర్టెమోవ్స్క్ నగరం బఖ్‌మత్ విముక్తి పూర్తి అయిందని రష్యా రక్షణ శాఖ వెల్లడించింది. బఖ్‌మత్‌లో పట్టుసాధిం చడంతో వాగ్నార్‌దళాలకు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్ అభినందనలు తెలిపారు. జపాన్‌లో జి7 దేశాల సదస్సు సందర్భంగా హిరోషిమాకు వెళ్లిన ఉక్రె యిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ అమెరికా అధ్యక్షుడు జోబైడెన్‌ను కలిసిన వెనువెంటనే రష్యా ఈ ప్రకటన చేయడం గమనార్హం.



# ప్రపంచదేశాల్లో 68.89 కోట్లకు చేరిన వైరస్ కేసులు

**జెనీవా, మే 21:** కరోనా కొత్తకేసులు ప్రపంచదేశాల్లో మళ్లీ ఊపందుకుంటున్నాయి. ప్రతినిత్యం ఎక్కడో ఒక చోట కొత్తకేసులు వెలుగులోకి వస్తున్నాయి. ఆదివారం నాటికి మొత్తం కేసులు 68.89 కోట్ల కుపైగా ఉంటే వారిలో 68.79 లక్షలమంది చనిపోయారు. మరో 38,518 మందిపరిస్థితి విష మిం చింది. ప్రతిపదిలక్షలమంది జనాభాలో 88,387 మందికి వైరస్ సోకుతుంటే 883 మందిచనిపోతున్నట్లు అధ్యయనాలు చెపుతున్నాయి. ఇక రికవరీలపరంగాచూస్తే మొత్తం 66.13 కోట్లకుపైగా రికవరీలుంటే మరో 2.07కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.92 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 20.59 లక్షలమంది చనిపో యారు. మరో 5868 మందిపరిస్థితి విషమంగా ఉంది.

pnb Housing Finance Limited
నమోదిత కార్యాలయం: 9వ అంతస్తు, అంతరిక్ష భవన్, 22, కె.జి.మార్గ్, న్యూఢిల్లీ-110001
Phones:- 011-23357171, 23357172, 23705414, Website: www.pnbhousing.com
విజయవాడ బ్రాంచి : PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, #39-3-1, 2వ అంతస్తు, ఆంజనేయులు జ్యువెలర్స్‌పైన, MG రోడ్, విజయవాడ- 520010
స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తుల కొరకు/IES)
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ క్రింద మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్-2002లోని నిబంధనలు 8(1) అనుసరించి మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు ప్రతి ఖాతాకు ఎదురుగా తెలిపిన మొత్తాలను సదరు నోటీసు/లు అందిన తేదీ/నోటీసు(లు) తేదీ నుండి 60రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా ఆయా రుణగ్రహీత/లను కోరుతూ ప్రతి ఖాతాకెదురుగా తెలిపిన తేదీన డిమాండ్ నోటీసు/లు జారీ చేశారు.
సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో రుణగ్రహీత/లు విఫలమైనందున, సదరు నిబంధనలలోని నిబంధన 8తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ దిగువ తెలిపిన ఆస్తి/ఆస్తులను ప్రతిఖాతాకెదురుగా పేర్కొన్న తేదీలనాడు దిగువ సంతకందారు స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత/లకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయడమైనది.
సదరు ఆస్తి/ఆస్తులతో వ్యవహరించరాదని, ఆస్తులతో జరిపే ఏ వ్యవహారమైనా రుణ ఒప్పందం ప్రకారం మొత్తానికి, దానిపై వడ్డీకి PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ హక్కుకు లోబడి ఉంటుందని ముఖ్యంగా రుణగ్రహీత/లను మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలముగా హెచ్చరించడమైనది. ఆస్తులు విడిపించుకోవడానికి, లభించు సమయం విషయంలో చట్టంలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ 8లో గల అంశాలు రుణగ్రహీత దృష్టికి తీసుకురాబడినది.

| క్ర. సం. | రుణ ఖాతా సం. | రుణగ్రహీత/సహ రుణగ్రహీత/ గ్యారంటర్ పేరు | డిమాండ్ నోటీసు తేది | బకాయి మొత్తం | స్వాధీనంలోకి తీసుకొన్న తేది | తనఖాపెట్టిన ఆస్తి/లు వివరాలు |
|---|---|---|---|---|---|---|
| 1. | NHL/VJWD/0220/782029, & NHL/VJWD/0621/891312 & NHL/VJWD/0718/558569, B.O.: విజయవాడ | నిశ్శాంకరరావు రాజగోవింద నాయుడు | 26-02-2023 | Rs. 3,02,30,188.29/- (రూపాయలు మూడు కోట్ల రెండు లక్షల ముప్పైవేల ఒక వంద ఎనభై ఎనిమిది మరియు ఇరవై తొమ్మిది పైసలు మాత్రమే) 26.02.2023 నాటికి | 18-05-2023 | గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు సబ్ రిజిస్ట్రార్, పుల్లడిగుంట గ్రామ పంచాయితీ, కొర్నెపాడు గ్రామం వద్ద వున్న ఇం.నం.9-360/2, అసెస్మెంట్ నం.345 ఇం.నం.435/సిలో వున్న అందులోని ఎసిసి రేకుల షెడ్‌తో కలిపి 3242.8 చ.గజాలు లేదా 2711.30 చ.మీటర్ల విస్తీర్ణ స్థలం. సరిహద్దులు: తూర్పు: ఉప్పుటూరి ఉమాదేవి యొక్క సరిహద్దు ఆస్తి. దక్షిణం: వల్లభనేని శివరామకృష్ణయ్య మరియు ఇతరుల సరిహద్దు ఆస్తి. పడమర: సర్కార్ రోడ్ యొక్క సరిహద్దు. ఉత్తరం: షేక్ రంజాన్ మరియు షేక్ ఇమామ్ సాహెబ్ యొక్క సరిహద్దు ఆస్తి. |

ప్రదేశం : విజయవాడ, తేది: 18.05.2023
అధీకృత అధికారి, (M/s PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్.)

# సింగరేణి కార్మికులకు పెరగనున్న వేతనాలు

**హైదరాబాద్, మే 21, ప్రభాతవార్త:** సింగరేణి కాలరీస్‌లో పనిచేస్తున్న కార్మికులకు వేతనాలు పెరగనున్నాయి. ఈ మేరకు దీనికి సంబధించి కోల్ ఇండియా లిమిటెడ్‌కు సింగరేణి యజమాన్యాలు, జాతీయ కార్మిక సంఘాల మధ్య 11వ వేతన ఒప్పందం కుదిరింది.

ఈ ఒప్పదం ఐదేళ్ల పాటు అమల్లో ఉంటుంది. వచ్చే జూన్ నెల నుండి కొత్త వేతనాలు అమల్లోకి రానున్నాయి.

పెరిగిన వేతనాల ప్రకారం కేటగిరి-1 ఉద్యోగులకు బేసిక్ పే 26,293 రూపాయల నుండి 39,690 రూపాయలకు పెరగనుంది. దీంతో పాటు, అలవెన్సులను 25 శాతానికి పెంచుతూ నిర్ణయం తీసుకుంటూ ఒప్పందంలో పేర్కొన్నాయి.

# సేవా వ్యవస్థకు ప్రతిరూపం వలంటీర్లు: మంత్రి పెద్దిరెడ్డి

## స్వంత ఖర్చుతో వలంటీర్లకు పుట్టింటి సత్కారం



వలంటీర్లకు పురస్కారాలందచేస్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

**పుంగనూరు,సదుం,మే 21 ప్రభాతవార్త ప్రతినిధి:** శతాబ్దాల ముందు శ్రీకృష్ణదేవరాయల కాలంలో ప్రజల బాగోగులకోసం సేవకుల వ్యవస్థ ఉండేదని, ఇదే క్రమంలో ఇపుడు యావత్భారతదేశంలోనే ఎక్కడా లేనివిధంగా సిఎం జగన్మోహన్‌రెడ్డి మానసపుత్రిక అయిన వాలింటర్ల అనబడే సేవకుల వ్యవస్థ రాష్ట్రప్రజల కోసం అకుంఠిత సేవాభావానికి ప్రతిరూపంగా నిలుస్తోందని,వారే సమాజానికి,ప్రభుత్వానికి దిశానిర్దేశకులని రాష్ట్ర ఇంధన,అటవీ, గనులశాఖల మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రశంసించారు.చిత్తూరుజిల్లాలోని పుంగనూరు నియోజకవర్గం సదుం మండలకేంద్రంలో ప్రజాసేవకులు వలంటీర్లకు వందనం కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక రాష్ట్రానికి పాలకుడుగా ఉంటే ప్రజలను పరిపాలించడానికి అధికారులతో,అధికార సిబ్బందితో సమానమైన వారినిసూచలనతో పాలనసాగించే వ్యవస్థ మున్నటి చంద్రబాబు పాలనవరకు ఉండేదన్నారు. చంద్రబాబు పాలనలో ఇంద్లక్షలు, ఇండ్లు, పలు పథకాలు అంతా దేశం నాయకుల జేబులలోనికి, వారి కార్యకర్తలకు అందాయన్నారు. మహనేత దివంగత వైఎస్సార్ పాలనలో రైతు రుణమాఫీలో రాష్ట్రంలో తెలుగుదేశం నాయకులందరికీ రుణాలు మాఫీ అయ్యాయని, అదేవిధంగా ఇపుడు రాష్ట్రంలో కుల,మత,వర్గ విభజన లేకుండా అమలవుతున్న సంక్షేమపథకాలలో పెద్దఎత్తున తెలుగుదేశంకు చెందిన వారున్నారని,ఐనా తాము వారికి కూడా పథకాలు అందజేస్తున్నామన్నారు. అయితే, ప్రభుత్వాధి నేతకు,ప్రజలకు మధ్యన ఒక మంచి వారధి ఉండాలనే సంకల్పంతో ప్రజల మధ్యనుంచే ప్రజల ద్వారా ఒకసేవకుడిని ఏర్పాటుచేసుకుని తద్వారా ప్రతి పంచాయతీ ప్రతి గ్రామంనుంచి ఎప్పటికపుడు ప్రజా బాగోగులు తెలుసుకున పాలన సాగించాలనే ఉద్దేశ్యంతో సిఎం జగన్మోహన్‌రెడ్డి వాలంటీర్ల వ్యవస్థకు శ్రీకారం చుట్టారన్నారు. అటువంటి ప్రజాసేవకులనబడే వాలంటీర్ల వ్యవస్థ ఇపుడు వానొచ్చినా,వరదొచ్చినా,ఎంతటి విపత్తు వచ్చినా ఆగకుండా ప్రజలకు సేవలందించేందుకు ధీరుల్లై ముందుకు నడుస్తున్నారన్నారు. ప్రపంచంలో ఎక్కడా,ఏదేశంలోనూ లేని విధంగా ఇంతటి మహోన్నత సేవా వ్యవస్థకు రూపకల్పన చేసిన ముఖ్యమంత్రికి తన వ్యక్తిగత ధన్యవాదాలు చెబుతున్నానని ఆయన అన్నారు. తన సుదీర్ఘ నాలుగుపదుల రాజకీయంలో ఎందరో ఘనాపాటీలను చూశానని,ఇలా ప్రజాసేవే పరమార్థంగా పాలన చేస్తున్న ముఖ్యమంత్రులలో దివంగత వైఎస్సార్ తరువాత తండ్రిని మించిన పాలకుడు జగన్మోహన్‌రెడ్డి అన్నారు. జిల్లావ్యాప్తంగా 8408 మంది ఉత్తమసేవకులు రూ.8.6కోట్లతో సేవావజ్ర,సేవారత్న పురస్కారాలు అందజేస్తున్నామన్నారు. కాగా పుంగనూరు నియోజకవర్గ పరిధిలో 1444 మందికి రూ.1.98కోట్ల నగదు పురస్కారాలు అందజేస్తున్నామన్నారు. వలంటీర్ల వ్యవస్థలో విశేషాంకిత భావంతో పనచేసే ప్రజల మన్ననలతో పాటూ ప్రభుత్వం గుర్తింపు సాధించిన వలంటీర్లకు సేవామిత్ర, సేవా రత్న అవార్డులతో పాటూ వారికి ప్రభుత్వ ప్రశంసాపత్రం,ప్రభుత్వ సత్కారం అందచేయడంతో పాటూ మంత్రి పెద్దిరెడ్డి తన స్వంత నిధులతో 1444 మంది వాలంటీర్లకు పుట్టింటి బహుమతిగా ఖరీదైన కొత్తదుస్తులను అందజేశారు. నాలుగు లక్షల కుటుంబాల నుంచి వలంటీర్లుగా నిరుద్యోగులకు ఉపాధికల్పించిన ఘనత సిఎం జగన్‌దేనన్నారు. పేదరికమే కొలబద్దగా తమ ప్రభుత్వం పేదలకు సాయం చేస్తోందని, పేదలే తమ ప్రభుత్వం పాలిటపెన్నిధులన్నారు. కార్యక్రమంలో తంబళ్లపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారక నాధరెడ్డి, రాష్ట్ర వైకాపా కార్యదర్శి పెద్దిరెడ్డి, ఎంపి రెడ్డప్ప,జడ్పీఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు,టిటిడి సభ్యులు పోకల అశోక్,రాష్ట్ర జానపద కళల అకాడమీ ఛైర్మన్ కొండవీటి, పీమంటే ఉడా ఛైర్మన్ వెంకటరెడ్డియాదవ్, పుంగనూరు,కుప్పం ఛైర్మన్లు అలీంబాషా, డాక్టర్ సుధీర్,జడ్పీసిఇఒ, ప్రభాకర్‌రెడ్డి, పుంగనూరు వైకాపా పరిశీలకుడు జింకాచలపతి,బైరెడ్డిపల్లి కృష్ణమూర్తి,వైకాపా నాయకులు ఫరీఫ్,జిల్లా వక్ఫ్‌బోర్డ్ ఛైర్మన్ అమ్ము,అంజుమన్ కమిటీ అధ్యక్షకార్యదర్శులు సలీం,ఇబ్రహీం, రాజేష్,హరి, ఇఫ్తికర్‌అహ్మద్‌లతో పాటూ పలువురు పాల్గొన్నారు.



## గోవిందరాజ ఆలయంలో శాస్త్రోక్తంగా కళాకర్షణ

**తిరుమల,మే 21ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం తిరుపతిలోని గోవిందరాజస్వామి ఆలయంలో మహాసంప్రోక్షణలో భాగంగా ఆదివారం కళాకర్షణ యాగశాలలో చేపట్టారు. రాత్రి 8గంటల నుంచి 10గంటల వరకు కళాకర్షణలో భాగంగా గర్భాలయంలోని దేవతామూర్తుల శక్తిని కుంభం(కలశం)లోకి ఆవాహన చేశారు. ఈ కుంభాలతోపాటు ఉత్సవమూర్తులను యాగశాలలోకి వేంచేపుచేశారు. ఆలయంలో ఏర్పాటుచేసిన యాగాలలో 37మంది ఋత్వికులు 19 హోమగుండాలలో హోమాలు నిర్వహించారు. అంతకుముందు ఆదివారం ఉదయం 8.30గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు యాగశాలలో హోమగుండాలను వెలిగించి పుణ్యాహవచనం, విశ్వక్సేనారాధన, పంచగవ్యారాధన, వాస్తుహోమం, రక్షాబంధనం, కలశస్థాపన వైదికకార్యక్రమాలు నిర్వహించారు. గోవిందరాజస్వామి ఆలయంలో మహాసంప్రోక్షణ కార్యక్రమాలు ఆదివారం ఆగమోక్తంగా జరిగాయి. ఈ కార్యక్రమంలోపెద్దజీయర్‌స్వామి,చిన్నజీయర్‌స్వామి, ప్రధాన అర్చకుడు శ్రీనివాసదీక్షితులు, ఆలయ డిప్యూటీ ఇఒశాంతి, ఎఇఒ రవికుమార్, సూపరింటెండెంట్‌లు నారాయణ, మోహన్‌రావు,ఆలయ ఇన్‌స్పెక్టర్లుధనంజయులు,రాధాకృష్ణ, అర్చకులు పాల్గొన్నారు.

## తప్పిపోయిన చిన్నారి ఆధ్యాకుమారి క్షేమం

### రాత్రికిరాత్రే తల్లిదండ్రులకు అప్పగింత



**తిరుమల,మే 21ప్రభాతవార్తప్రతినిధి:** బీహార్ రాష్ట్రం నుంచి నాలుగు కుటుంబాలు అఖిలాండ కోటిబ్రహ్మాండనాయకుడు దర్శనార్థమ్ రావడం, శనివారం మధ్యాహ్నం 3.30గంటల ప్రాంతంలో నాలుగేళ్ల బాలిక తప్పిపోయిన కేసులో పోలీసులు రాత్రికి రాత్రే బాలిక ఆచూకీ కనుగొన్నారు. బాలిక అదే ప్రాంతానికి చెందిన స్నేహితురాలి తల్లి దండ్రులతోకలసి శ్రీవారి దర్శనానికి వైకుంఠమ్-2లోని కంపార్టుమెంట్‌లో ఉండగా సిసికెమరాల పుటేజీ ఆధారంగా గుర్తించారు. ఫిర్యాదు అందిన వెంటనే తిరుమల పోలీసులు, టిటిడి విజిలెన్స్ బృందం నాలుగుటీమ్‌లుగావిడిపోయి గాలించారు. ఈ గాలింపుల్లో తిరుమలలోనే వైకుంఠమ్ 2క్యూకాంప్లెక్స్‌లో ఉండగా గుర్తించి బాలికను సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగించారు. పోలీసు, విజిలెన్స్‌సిబ్బంది పనితీరును ఆబాలిక తల్లిదండ్రులు అభినందించారు. బాలిక అదృశ్యం కేసును కొన్ని గంటల్లోనే ఛేదించారు.



## లడ్డూలు పక్కదారిపట్టించిందెవరు!?

### కాంట్రాక్టు కార్మికులపై వీడని అనుమానాలు

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:**ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం తరువాత అంతటి పవిత్రమైన లడ్డూప్రసాదాలు భక్తులకు విక్రయించేందుకు పోటునుంచి లడ్డూ వితరణశాలకు తరలించే సమయంలో ఏకంగా లడ్డూట్రేలను పక్కదారిపట్టించి లడ్డూలను మాయం చేసిన ఘటన తిరుమలలో సంచలనంగా మారింది. ఈ లడ్డూట్రేలను వితరణశాలలోని కౌంటర్లకు చేర్చాల్సిన కాంట్రాక్టుకార్మికులు ఏకంగా వాటిని పక్కకుతీసుకెళ్ళి అందులోని 500పైగా లడ్డూలు మాయం చేయడం వెనుక సూత్రధారులు ఎవరనేది అంతుచిక్కడంలేదు. నాలుగురోజుల క్రిందట ఈ ఘటన జరిగినా ఆదివారంసాయంత్రానికి కూడా కేసు దర్యాప్తు ఓ కొలిక్కిరాలేదనే సమాచారం వినిపిస్తోంది.తిరుమలలోని లడ్డూపోటులో రోజుకు3.50లక్షల వరకు లడ్డూలు తయారు చేస్తున్నారు. ఈ లడ్డూలన్నీ తయారైనవి తయారైనట్లే పక్కనే ఉన్న వితరణశాలకు పంపుతారు.ఇందుకోసం స్టీల్‌ట్రేలు వినియోగిస్తారు. ఒక్కోట్రేలో 50వరకు లడ్డూలు ఉంటాయి.ఒక్కోలడ్డూ ధర50రూపాయలుగా నిర్ణయించారు. ఇప్పుడుఏకంగా 10 వరకు లడ్డూట్రేలు మాయంకావడం వెనుక పోటులో పనిచేస్తున్న కార్మికుడితోబాటు మరో నలుగురు వరకు కాంట్రాక్టుకార్మికుల హస్తం ఉందనే కోణంలో విచారణ సాగుతోంది.లడ్డూపోటులో పనిచేస్తున్న వారే ఈ అక్రమాలకు పాల్పడ్డారనేది సమాచారం.లడ్డూపోటు నుంచి ట్రాలీలలో ట్రేలను తరలించి ఏఏ కౌంటర్‌కు చేర్చాలనేది చెబుతారు. ఈ కౌంటర్లకు తీసుకెళ్లి ట్రేలను అప్పగిం చాలి.అయితేనాలుగురోజుల క్రిందట 10ట్రేలు లడ్డూలు కౌంటర్లకు చేరలేదు.దాదాపు వెయ్యివరకు లడ్డూలు తనిఖీలులేకుండా శ్రీవారిలడ్డూపోటు నుంచి బయటకు చేరి నట్లు ప్రాథమికంగా తెలుస్తోంది. దీనిపై టిటిడి అధికారులు దర్యాప్తును రహస్యంగా సాగిస్తున్నారు.

## నెయ్యి తయారీ దిశగా టిటిడి అడుగులు!

### ఎస్వీగోశాలలో నెయ్యి ప్లాంట్ పనులు



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి నిత్యకైంకర్యాలు, నైవేద్యాల తయారీకి వినియోగించే ఆవు నెయ్యిని తిరుమల తిరుపతి దేవస్థానం సొంతంగా తయారీకి అడుగులేస్తోంది. ఇందుకోసం తిరుపతి లోని టిటిడి ఎస్వీ గోశాల ప్రాంగణంలో నెయ్యిప్లాంట్ పనులు మొదలుపెట్టింది. ప్రతిరోజూ ఏడు కొండలస్వామికి రుచిగా,శుచిగా స్వచ్ఛమైన ఆవునెయ్యితో తయారుచేసే రకరకాల పిండివంటలు స్వామివారికి నివేదిస్తారు. పాలు, వెన్న మొదలుకుని నెయ్యిపొం గలి, చక్కెరపొంగలి, పులిహోర,బెల్లపు దోసలు, దోసలు , ఇంకా వారాంతపుసేవల్లో రోజుకో రకం పిండి వంటకాలు తయారీచేసి స్వామివారికి నివేదిస్తారు. ఇలా ఇప్పటివరకు అన్ని రకాల ప్రసాదాల తయారీకి వినియోగించే కిలోల కొద్దీ నెయ్యిని కర్నాటక, తమిళనాడు, గుజరాత్,ఒరిస్సా రాష్ట్రాల నుంచి టెండర్‌ద్వారా ఏడాది పాటు ఆయా రాష్ట్రాల్లోని పాలడైరీల నుంచి తిరుమల తిరుపతి దేవస్థానం నెయ్యిని తెప్పించుకునేవారు. కొన్ని సమయాల్లో నెయ్యిట్యాంకర్లు సకాలంలో తిరుమలకు చేరుకునే వీలుకూడా ఉండేదికాదు. దీంతో తిరుమలలోని నెయ్యినిల్వ ఉంచుకునే ట్యాంకుల సామర్థ్యాన్ని 82.4 మెట్రిక్ టన్నుల నుంచి 180.4మెట్రిక్ టన్నుల సామర్థ్యానికి రెండు సంవత్సరాల క్రిందట పెంచారు. దీనివల్ల నెయ్యినిల్వలను ఆరురోజుల నుంచి 14రోజుల వరకు వినియోగించుకునేలా వుంది. స్వామివారి కైంకర్యాలకు, ప్రసాదాల తయారీకి రోజుకు 60కిలోల నెయ్యి అవసరమవుతుంది. ఈ నెయ్యిని ఇప్పుడు టిటిడినే సొంతంగా తయారుచేసుకునే స్థాయికి పనులు వేగవంతం చేసింది. టిటిడి గోశాలలోపూర్తిగా దేశవాళీ గోవుల నుంచి రోజువారీగా సేకరించే 3వేల లీటర్లపాలు ద్వారా నెయ్యిని తయారుచేయనున్నారు. ఎక్కడెక్కడ నుంచో ఇతరరాష్ట్రాలపాలడైరీల నుంచి నెయ్యిని కొనుగోలుచేయడం,ట్యాంకర్లద్వారా తిరుమలకు తీసుకురావడానికి అయ్యే ఖర్చునుకూడా టిటిడి తగ్గించుకునేందుకు చూస్తోంది. దేశవాళీ గోవుల నుంచి సేకరించిన పాల నుంచి తయారుచేసిన వెన్నను వినియోగిస్తున్న విషయం విదితమే. 2021 మేనెల నుంచి కొండలరాయుడికి పూర్తిగా గో ఆధారిత పంటల నైవేద్యాన్ని నివేదిస్తున్నారు. ఇంకా పూర్తిగా తిరుమల ఆలయంలో నైవేద్యాలను కూడా దేశవాళీ గోవుల నుంచి సేకరించిన నెయ్యిని వినియోగించే దిశగా టిటిడి సిద్ధమైంది. దేశవాళీ ఆవుపాల ద్వారా సొంతంగా పెరుగు దానినుంచి వెన్నసేకరించి నెయ్యిని తయారుచేస్తారు. 3వేల లీటర్ల పాలు సేకరిస్తే 60కిలోల నెయ్యి తయారు చేయవచ్చని అంచనా.

# అభివృద్ధి కార్యక్రమాల్లో కలిసి పనిచేస్తాం

### టిడిపి ఎంపి కేశినేని నాని కీలక ప్రకటన

### వైఎస్సార్సీ ఎంఎల్‌ఏ డాక్టర్ జగన్‌తో కలిసి పాల్గొన్న వైనం



తోటరావులపాడులో మంచినీటి పథకం ప్రారంభ కార్యక్రమంలో టీడీపీ ఎంపీ కేశినేని నాని, వైకాంగ్రెస్‌కు చెందిన నందిగామ ఎంఎల్ఏ డాక్టర్ జగన్

**విజయవాడ,మే21,ప్రభాతవార్తప్రతినిధి:** అభివృద్ధి కార్యక్రమాల విషయంలో అధికార వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులతో కలిసి పని చేస్తామని తెలుగుదేశం పార్టీకి చెందిన విజయవాడ లోక్ సభ నియోజకవర్గ సభ్యుడు(ఎంపీ) కేశినేని శ్రీనివాస (నాని) ప్రకటించారు. ఆయన చేసిన ఈ ప్రకటన తెలుగుదేశం పార్టీ వర్గాల్లో తీవ్ర సంచలనాన్ని సృష్టించాయి. ఆయన వ్యాఖలు పార్టీ కార్యక్రమాల్లో అడుగడుగున తనను అవమానిస్తున్న టీడీపీ నేతలకు,కార్యకర్తలకు చెంపదెబ్బలు కలిగించాయి. అభివృద్ధికి రాజకీయాలతో పనినేమిటని ఆయన ప్రశ్నించారు. ఎన్టీఆర్ జిల్లా నందిగామ నియోజకవర్గ పరిధిలో జరిగిన పలు అభివృద్ధి పనుల్లో ఆయన వైకాంగ్రెస్ పార్టీకి చెందిన స్థానిక ఎంఎల్ఏ డాక్టర్ మొండితోక జగన్మోహనరావు (డాక్టర్ జగన్)తో కలిసి పాల్గొన్నారు.తోటరావులపాడు గ్రామంలో ఏంపీ కేశినేని నాని రూ.47లక్షల ఎంపీ ల్యాడ్స్ వ్యయంతో నూతనంగా నిర్మించిన 60వేల లీటర్ల సామర్థ్యంగల మంచినీటి ఓవర్‌హెడ్ ట్యాంకును స్థానిక ఎంఎల్ఏ డాక్టర్ జగన్‌తో కలిసి ప్రారంభించారు..ఈ సందర్భంలో ఆయన మాట్లాడుతూ టీడీపీ, వైకాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు వేరైనా అభివృద్ధి విషయంలో కలిసి పనిచేస్తామని ప్రకటించారు.ప్రజా ప్రతినిధులంటే రాజకీయాలకతీతంగా పనిచేయాలన్నారు.రాజకీయాలు వేరు,అభివృద్ధి వేరన్నారు.నాలుగేళ్ళగా తాను గమనిస్తున్నానన్నారు.నందిగామ ఎంఎల్ఏ డాక్టర్ జగన్,ఆయన తమ్ముడు డాక్టర్ అరుణ్ ఏ చిన్న అభివృద్ధి కార్యక్రమైనా కలిసి పనిచేయడానికి ముందుకు వస్తున్నారన్నారు. నియోజకవర్గంలో వైఎస్సార్సీపీ ప్రజా ప్రతినిధులుగా కాక అందరి క్షేమానికి మొండితోక సోదరులు ఆలోచన చేస్తున్నారన్నారు.అభివృద్ధిపనులకు నిధులు అడుగుతున్నారు. మంచి పనులు చేస్తున్నారన్నారు.అభివృద్ధి, సంక్షేమానికి టీడీపీ,వైకాంగ్రెస్‌అనే తేడాలు ఉండకూడదన్నారు.ఎంఎల్ఏ డాక్టర్‌జగన్ మాట్లాడుతూ ఈ ప్రాంతాల్లో పుట్టాను,ఇక్కడ చదువుకున్నాను.ఇక్కడ ప్రజలకు సేవ అందించాలని,శ్వాసకోశ వ్యాధి నిపుణునిగా మంచి ప్రాక్టీస్ ఉన్నా,నియోజకవర్గం అభివృద్ధి కోసమే రాజకీయాల్లోకి వచ్చానన్నారు.తమ నాయకుడు జగన్ తమకు ఒక్కటే ఎప్పుడు చెబుతారన్నారు.ఎన్నికలకు రాజకీయాలు పరిమితం కావాలని, సంక్షేమ అన్ని వర్గాలకు అందాలన్నారు.అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి ఎంపీ ల్యాడ్ నిధులకోసం కేశినేనితో తాము మాట్లాడతామన్నారు.ఆయన ఎంతో ప్రేమతో సహకరిస్తున్నారన్నారు. టాటా ట్రస్టు ద్వారా ఆయన అందిస్తున్న సేవలు అభినందనీయన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఎల్ఏ,ఎంపీలను గ్రామ సర్పంచి ములకలపల్లి లక్ష్మీకృష్ణమోహన్ సత్కరించారు.ఎఎంసీ ఛైర్మన్ ఎండి మస్తాన్ ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఇక ఆయా అభివృద్ధి కార్యక్రమాల్లో కేశినేని నాని చేసిన కామెంట్స్,స్థానిక పార్లమెంటరీ నియోజకవర్గ టీడీపీ నాయకు తీవ్రషాక్ ఇచ్చాయి.నందిగామ నియోజకవర్గంలో మాజీ ఎంఎల్ఎ,టీడీపీ ఇన్‌చార్జి తంగిరాల సౌమ్యగాని పార్టీ కార్యక్రమాలకు నాని ఆహ్వానించడం మానేసారు.

వార్డు స్థాయి కార్యక్రమానికి సైతం నాని సోదరుడు కేశినేని చిన్నిని ఆహ్వానిస్తున్నారు. ఫ్లయర్ ల్లోగాని, ఫ్లెక్సీల్లోగాని కనీసం కేశినేని నాని ఫోటో మాట అటుంచి ఆయనపేరును ప్రస్తావించడంలేదు.చిన్ని ఫోటోనే ప్రదర్శిస్తున్నారు.మాజీ మంత్రి దేవినేని ఉమాను ఈ ఫ్లయర్లు,ఫ్లెక్సీల్లో హైలెట్ చేస్తున్నారు. ఇది విజయవాడ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని దాదాపు ఏడు నియోజకవర్గాలు స్పష్టంగా కన్పిస్తోంది.సీఎం జగన్‌తో పాటు అభివృద్ధి కార్యక్రమాల విషయంలో నందిగామ ఎంఎల్ఏ డాక్టర్ జగన్,ఆయన సోదరుడు ఎంఎల్సీ డాక్టర్ అరుణ్‌కుమార్‌లపై తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. ఇటు వంటి పరిస్థితుల్లో నియోజకవర్గంలో గతంలో కన్నా వైకాంగ్రెస్‌పార్టీ ఎంఎల్ఏ ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు చేస్తుందని వ్యాఖ్యానించడం సౌమ్య వర్గీయులకు తీవ్ర షాక్ లాంటిదే!.నాని నందిగామ చేసిన వ్యాఖ్యలు ఒక రకంగా ఆయనను పార్టీ కార్యక్రమాల చిన్నచూపు చూస్తున్న పార్లమెంటరీ నియోజకవర్గాల టీడీపీ నాయకుల్లో సంచలనం సృష్టించాయి.

# ఉద్యోగుల పదోన్నతిలో రిజర్వేషన్ కల్పించాలి

### బిసి ఉద్యోగుల ఐక్య పోరాటంతోనే సమస్యల పరిష్కారం

### తిరుపతి సభలో బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షుడు కృష్ణయ్య



**తిరుపతి,మే 21ప్రభాతవార్తప్రతినిధి:** ఉద్యోగులకు పదోన్నతి కల్పించడంలో రిజర్వేషన్లు పాటించాలని, వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో రాజ్యాంగ సవరణ బిల్లు ప్రవేశపెట్టాలని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షుడు,ఎమ్మెల్సీ ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఉద్యోగులు ఐకమత్యంగా ఉద్యమిస్తే సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. దేశజనాభాలో 56శాతం జనాభా వున్న బిసిలు కులాల పేరుమీద విడిపోవడంవల్ల న్యాయమైన డిమాండ్లు సాధించలేకపోతున్నారని తెలిపారు, తిరుపతిలోని ఎస్వీవిశ్వవిద్యాలయం సెనేట్‌హాల్‌లో ఆదివారం బిసి ఉద్యోగుల రాష్ట్ర మహాసభ జరిగింది. ఈ సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన కృష్ణయ్య మాట్లాడుతూ బిసిలు తెగించి పోరాటం చేయకపోతే బానిస బ్రతుకులు, భిక్షపు బ్రతుకులు బ్రతకవలసి వస్తుందని హెచ్చరించారు. 75సంవత్సరాల తరువాత రాజ్యాంగ బద్ధమైన హక్కులు కల్పించకపోతే ఇదేమి ప్రజాస్వామ్యమని ప్రశ్నించారు. బిసి ఉద్యోగులకు పదోన్నతుల్లో రిజర్వేషన్లు ప్రవేశపెట్టడానికి చట్టపరమైన,. రాజ్యాంగపరమైన, న్యాయపరమైన అవరోధాలు, అడ్డంకులు ఏమీ లేవన్నారు. కేంద్రస్థాయి ఉద్యోగాలలో 54లక్షలమంది ప్రభుత్వ ఉద్యోగులు ఉంటే బిసి ఉద్యోగులు కేవలం 7.50లక్షలమంది మాత్రమే ఉన్నారన్నారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో, ప్రభుత్వ రంగసంస్థల్లో , ఇతరరంగాల్లో బిసిలకు ప్రాతినిధ్యం లేదన్నారు. మండల్ కమిషన్ సిఫార్సు మేరకు కేంద్రప్రభుత్వ నియామకాల్లో 27శాతం బిసి రిజర్వేషన్లు ప్రవేశపెట్టి 28సంవత్సరాల తరువాత కూడా బిసి ఉద్యోగుల శాతం పెరగకపోవడం విచారకరమన్నారు. ప్రభుత్వశాఖల్లో ఖాళీగా వున్న 16లక్షల ఉద్యోగ ఖాళీలు భర్తీ చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం, తిరుపతి ఎంపి డాక్టర్ గురుమూర్తి, గుజ్జకృష్ణ, బేబిరాణివేఉల, భూపేష్‌సాగర్, తనూజ,ఉదయ్,బిసి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పావులూరి ముని బాలకుమార్ ,ప్రభుత్వశాఖల ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ కార్డుతో జరిగే మోసాల పట్ల తస్మాత్ జాగ్రత్త: ఎస్పీ మల్లికాగర్గ్



**ఒంగోలు క్రైమ్, మే 21, ప్రభాతవార్త:** ఆధార్ కార్డుతో జరిగే సైబర్ మోసాలు పట్ల తస్మాతన జాగ్రత్త అని ప్రకాశం జిల్లా ఎస్పీ మల్లికాగర్గ్ హెచ్చరించారు. మీ ఆధార్ వివరాలను తెలియని వ్యక్తులతో ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకోవద్దని సూచించారు. యూఐడీఏఐ వెబ్‌సైట్‌లో ఆధార్ బయోమెట్రిక్‌లను లాక్ చేసుకుంటే మీ వ్యక్తిగత సమాచారం భద్రంగా ఉంటుందన్నారు. డిజిటల్ యుగంలో ఆధార్ కార్డు మోసాలు జరుగుతున్నాయని, మీ జోక్యం లేకుండానే సైబర్ మోసగాళ్లు బ్యాంకు ఖాతాలకు లింక్ చేయబడిన మీ ఆధార్ వివరాలను వివిధ మార్గాల ద్వారా సేకరించి మీ వేలిముద్రలను క్లోనింగ్ చేసి వాటిని ఉపయోగించి మీ ఖాతాల్లో ఉన్న నగదును కాజేస్తుంటారని, కావున మీ ఆధార్‌బయోమెట్రిక్‌లను లాక్ చేయడం ద్వారా మీరు మీ ఆధార్‌ను సురక్షితం చేసుకోవచ్చని జిల్లా ఎస్పీ సూచించారు. ఆధార్ కార్డు వివరాలు, బయోమెట్రిక్స్ సైబర్ నేరస్తులకు చేతికి చిక్కకుండా పాటించాల్సిన నియమాలు మొబైల్ నెంబరు, ఈమెయిల్‌లోని ఆదార్ లింక్ చేయడం చాలా ముఖ్యం, అలా చేయడం వలన ఆధార్ వెరిఫికేషన్ కోసం ఆధార్‌తో లింక్ చేయబడిన మొబైల్ నెంబరుకు మాత్రమే ఓటీపీ వస్తుంది. ఓటిపి లేకుండా ఆధార్ వెరిఫై చేయ బడదు. ఈ విధంగా ఆధార్ దుర్వినియోగాన్ని నివారించవచ్చని, ఎవరికైనా ఆధార్ కార్డు ఫోటో కాపీని ఇవ్వాల్సిన అవసరం వస్తే మాస్కు చేసిన ఆధార్ కాపీని ఉపయోగించండి, మాస్కు చేసిన ఆధార్ పూర్తి ఆధార్ నెంబరును కలిగి ఉండదు. చివరి నాలుగు అంకెలు మాత్రమే కనిపిస్తాయి. పూర్తి ఆదార్ నెంబరును చూపనందున ఎవరు దానిని దుర్వినియోగం చేయలేదు. మాస్కు చేసిన ఆధార్ కాఫీని వెబ్‌సైట్‌లో డౌన్‌లోడ్ చేసుకోవచ్చన్నారు. లేదా ఎంఆధార్ యాప్ ద్వారా మీ ఆధార్ బయోమెట్రిక్‌లను లాక్ చేసి మీ వ్యక్తిగత సమాచారంను సురక్షితంగా ఉంచుకోవచ్చన్నారు. అనుమానంగా ఉన్న వెబ్ సైట్‌లలో ఎట్టి పరిస్థితుల్లో మీరు మీ ఆధార్ కార్డులను అప్‌లోడ్ చేయవద్దని, మీ డేటా వినియోగానికి సంబంధించిన సంస్థలపై అనుమానం ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, లేదా హెల్ప్ లైన్ నెంబరు 1930 కు కాల్ చేయాలని, లేదా నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ లో ఫిర్యాదు చేయాలని జిల్లా ఎస్పీ తెలిపారు.

# సరదాయే..కొంపముంచింది!

### ప్రాణాలు హరించేస్తున్న గోదావరి ఊబి


### జొన్నాడలో స్నానానికి దిగి ఇద్దరు యువకులు మృతి

**రాజమహేంద్రవరం బ్యూరో, మే21, ప్రభాతవార్త:** వరదలు వచ్చి గోదారమ్మ ఉగ్రరూపం దాల్చితే ఇంకేమైనా ఉందా ...ఆ ప్రమాదాలు జరిగే స్థాయి అంతా ఇంతా కాదు.. నష్టం వేరే లెవిల్‌లో ఉంటుంది.. పీక్ స్టేజికి చేరుతుంది. ఆ ఉగ్రరూపాన్ని ఎవరైనా తట్టుకోగలరా.. అది ఊహించడానికి కష్టసాధ్యం కూడా.. అయితే వరదలు వచ్చినప్పుడు అంతగా ప్రమాదాలు, ప్రాణనష్టం జరగలేదు సరే.. కానీ నీరు లేని సమయంలోనే ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోవడం విషాదకరమైన విషయం. వేసవిలో గోదావరి పరివాహక ప్రాంతాలలో ఇటువంటి ప్రమాదాలు అధికంగా చోటుచేసుకుంటున్నాయి. వేసవిలో ఆటవిడుపుగా ఆహ్లాదకరంగా ఉందని భావిస్తూ గోదావరి ఒడికి వెళ్లడం సహజమే. అయితే అక్కడితే ఆగితే పర్వాలేదు. కాని నీరు లేదు కదా .. ఎంతో లోతు ఉండదని భావిస్తే మాత్రం పప్పులో కాలేసినట్లే. సరదాకని దిగితే దొంగ ఊబుల్లో చిక్కుకుని ప్రాణాలను పోగొట్టుకోవాల్సిందే.చూడటానికి అడుగు లోతులో ప్రవహించే నీరు మాత్రమే అక్కడ కనిపిస్తుంది. కాని అందులో దిగితే మాత్రం దొంగ ఊబులు మట్టు పెట్టడానికి మాటు వేసుకుని మరీ ఎదురు చూస్తాయి. అయితే ఈ ప్రమాదకరమైన ఊబుల గురించి ఆ ప్రాంతంలో ఉండే స్థానికులు తప్ప ఇతర ప్రాంతాల నుంచి వచ్చే వారికి తెలియదు. అందుకనే ఎక్కువ ప్రమాదాలకు ఇతర ప్రాంతాలకు చెందిన వారే గురవుతున్నారు. అందుకనే ఇలాంటి ప్రమాదాలు జరుగుతాయని ముందుగానే సంబంధిత పోలీసులు, స్థానికులు గుర్తించి ఆ ప్రాంతంలో హెచ్చరిక బోర్డులను కూడా ఏర్పాటు చేస్తుంటారు. అయినా వాటిని సైతం లెక్కచేయకుండా గోదావరిలో దిగి ప్రాణాలు కొల్పోతున్నారు. తాజాగా ఆదివారం అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం జొన్నాడలో ఇద్దరు యువకులు ఆ విధంగానే ఈ గోదావరిలో దిగి ప్రాణాలు పోగొట్టుకున్నారు. ఈ మండలంలో అత్యధికంగా బడుగువాని లంక వద్ద ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఆ గ్రామానికి ఆనుకుని ఉండే సుమారు ఆరు కిలోమీటర్ల పరిధిలో అనేక పాయలు ఉన్నాయి. ఆలమూరు మండలంతో పాటు కడియం, మండపేట ప్రాంతాల నుంచి వేసవి కాలంలో ఈ గోదావరి సరదాలకు వస్తూ ఉంటారు. అనుకోకుండా ఈ దొంగ ఊబిలలో చిక్కుకుని ప్రాణాలు కొల్పోతున్నారు. అందుకనే ముందు జాగ్రత్తగా రెండు రోజుల క్రితం పలు రేవుల వద్ద పోలీసులు హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేసి అప్రమత్తం చేశారు. అయితే ఈసారి జొన్నాడలో ప్రమాదం జరగడంబాధాకరం. కొత్తపేటకు చెందిన గెద్దాడ కరణ్‌కుమార్ (22), అయినవిల్లి మండలం పెద్దపాలెంకు చెందిన మోటూరి త్రిలోక్ (18)లను గోదావరి ఊబులు ప్రాణాలుతీశాయి. ఆరుగురు యువకులు పుట్టిన రోజు వేడుకలు జరుపుకోవడానికి ఇక్కడకు వచ్చారు. అనంతరం ఆరుగురు స్నానానికి దిగారు. అందులో ఇద్దరు మృతి చెందారు. మిగిలిన నలుగురు సురక్షితంగా బయటపడ్డారు. కేవలం ఈ గోదావరి ప్రవాహంపై వారికి ఎలాంటి అవగాహన లేకపోవడం వల్లే ఇటువంటి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. పైగా ప్రమాదం జరిగిన ప్రాంతంలో ఇటీవలే ఇసుక తవ్వకాలు జరిగాయి. ఆ విషయం తెలియక వారు ప్రమాదానికి గురవుతున్నట్లు తెలుస్తోంది.



## ఏపి దళితులపై దాడులు తీవ్ర కలవరానికి గురిచేస్తున్నాయి:మంద కృష్ణ మాదిగ

**విజయవాడ,మే21, ప్రభాతవార్తప్రతినిధ:** ఏపీలో దళితులపై జరుగుతున్న దారుణాలు తీవ్ర కలవరం పెడుతున్నాయని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ వ్యాఖ్యానించారు.విజయివాడలో జగన్ పాలనలో దళితులపై దాడులు, ప్రభుత్వ వైఫల్యాలు అనే అంశంపై రౌండ్ టెబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంఆ కృష్ణ మాదిగ మాట్లాడుతూ దళితులు కేసులు పెట్టినా పోలీసులు పట్టించుకోవడం లేదన్నారు. దళితులు హత్యకు గురవుతున్నప్పటికి కేసులు నమోదు కావడం లేదన్నారు.దళితుల రక్షణ కోసమైనా జగన్ ప్రభుత్వాన్ని గద్దె దించాలన్నారు.వైకాంగ్రెస్ పార్టీ పాలనలో ఎస్సీ,ఎస్టీలకు గతంలో ఎన్నడు లేనంతంగా అన్యాయం జరుగుతుం దన్నారు. రాజ్యాంగ పరంగా లభించిన హక్కులకు పొందలేని పరిస్థితి ఉందంటూ ఆవేదన వ్యక్తం చేసారు.రాజ్యాంగ పరంగా లభించిన హక్కులను పొందలేని పరిస్థితి ఉందన్నారు.సీఎం జగన్ యుందుగా ఎస్సీలనే వంచిరాంటూ మండి పడ్డారు. జగన్ ప్రభుత్వంలో మాలలు,మాదిగలకు తీవ్ర అన్యాయం జరుగుతుం దన్నారు. నాలుగేళ్ల జగన్ పాలనలో 8వేల మంది ఎస్సీలపై దాడులు జరిగాయన్నారు .వైకాంగ్రెస్ పాలనలో ఎస్సీలు, 25 ఏళ్ళు వెనక్కు వెళ్ళారని వాపోయారు. ఎస్సీలంతా ఏకం కానంత వరకు సమస్యలు పరిష్కారం కావని చెప్పారు. ఈ రాష్ట్రాన్ని జగన్ పాలన నుంచి విముక్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు. టీడీపీ నేతలు వర్లరామయ్య ,నక్కా ఆనంద బాబు, కొలికపూడి శ్రీనివాసరావు తదితరులు ఈ కార్యక్రమంలో సీఎం జగన్‌పై విరుచుకుని పడ్డారు.



## నేడు టిపిసిసి విస్తృతస్థాయి సమావేశం

**హైదరాబాద్, మే 21, ప్రభాతవార్త:** టిపిసిసి విస్తృతస్థాయి సమావేశం సోమవారం జరగనుంది. మధ్యాహ్నం 3 గంటలకు గాంధీభవన్ ప్రకాశం హాల్‌లో టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావు ఠాక్రేతోపాటు సీనియర్ నేతలు పాల్గొంటున్నారు. ఈ సమావేశంలో తాజా రాజకీయ పరిణామాలు, భవిష్యత్తు కార్యాచరణపై చర్చ జరపనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం రాష్ట్ర పరిస్థితిలో పాటు దేశవ్యాప్తంగా నెలకొన్న పరిస్థితులు, అదే విధంగా కర్ణాటక ఫలితాలు, భవిష్యత్తులో చేయబోయే కార్యక్రమాలపై నేతలు విస్తృతంగా చర్చించనున్నారు. ప్రధానంగా బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు ప్రజలను ఏవిధంగా మోసం చేస్తున్నాయో అన్న అంశాలను చర్చించి, ప్రజల్లోకి ఏవిధంగా ముందుకువెళ్లాలన్న అంశాలను చర్చించనున్నారు.

## మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీకి కాంగ్రెస్ నేతల నివాళులు

**హైదరాబాద్, మే 21, ప్రభాతవార్త:** మాజీ ప్రధానమంత్రి రాజీవ్‌గాంధీ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ నేతలు ఘనంగా నివాళులు అర్పించారు. రాజీవ్‌గాంధీ వర్ధంతి సందర్భంగా సోమాజిగూడ చౌరస్తా వద్ద ఆయన విగ్రహానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎఐసిసి కార్యదర్శి రోహిత్‌చౌదరి, సీనియర్ నేతలు వి.హనుమంతరావు, నిరంజన్, సికింద్రాబాద్ డిసిసి అనిల్‌కుమార్, ఖైరతాబాద్ డిసిసి అధ్యక్షుడు రోహిన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ రాములునాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజీవ్‌గాంధీ దేశానికి అందించిన సేవలను కొనియాడారు. పంచాయతీరాజ్ ఎన్నికల్లో మహిళలకు రిజర్వేషన్లు ఇచ్చి మహిళా సాధికారతకు తోడ్పాటును అందించారన్నారు. అదేవిధంగా గాంధీ భవన్‌లో రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు.

## బిఆర్ఎస్ అంటే బందిపోట్ల రాష్ట్ర సమితి

### వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్, మే 21, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ అంటే బందిపోట్ల రాష్ట్ర సమితి అని ఊరికే అనలేదని వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శించారు. ఈ మేరకు ఆదివారం ట్వీట్ చేశారు. నడిరోడ్డుపై దళిత న్యాయవాది కారుఅద్దాలు పగలగొట్టి రక్తం కారేలా దాడిచేసే పంపిస్తామంటూ బెదిరించడం బందిపోట్లకే సాధ్యం అన్నారు. దళితబంధు అక్రమాలను ప్రశ్నించిన అడ్వకేట్ యుగంధర్ మీద బిఆర్ఎస్ గూండాల దాడిని ఆమె ఖండించారు. దళితులపై జరుగుతున్న అన్యాయంపై, దళితుల న్యాయమైన హక్కుల కోసం వైఎస్సార్‌టిపి పోరాటం చేస్తున్నదన్నారు. కెసిఆర్ సొంత రాజ్యాంగంలో ప్రతిపక్షాలకు పోరాడే హక్కులేదని, మీడియాకు ప్రశ్నించే స్వేచ్ఛ లేదన్నారు. ప్రజలకు న్యాయం లేదని, న్యాయవాదులకు రక్షణ లేదని, బిఆర్ఎస్ దాష్టీకాలకు అడ్డూఅదుపూ లేకుండా పోయిందన్నారు.

## క్వారీగుంతలో యువకుడు గల్లంతు.. గాలింపు చర్యలు ముమ్మరం



మహేశ్ (ఫైల్)

**ఘట్‌కేసర్, మే 21, ప్రభాతవార్త:** స్నేహితులతో సరదాగా ఈతకు వచ్చిన ఓ యువకుడు క్వారీగుంతలో మునిగి గల్లంతైన సంఘటన మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం చోటుచేసుకుంది. ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ వి.అశోక్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం..నేరెడ్‌మెట్ ఆర్‌టీసీకాలనీ వినాయక్‌నగర్‌కు చెందిన అంకిరెడ్డి మహేశ్ (23) మరో నలుగురు స్నేహితులతో కలిసి ఈత కోసం ఘట్‌కేసర్‌కు వచ్చారు. మధ్యాహ్నం 2 గంటలకు వారు ఔటర్‌రింగ్‌రోడ్ టోల్‌ప్లాజా సర్వీస్‌రోడ్ పక్కన ఉన్న క్వారీగుంతలోని నీటిలో ఈత కొట్టడానికి వచ్చారు. ఈక్రమంలో మహేశ్ నీటిలోకి దిగి మునిగిపోవడంతో అతని స్నేహితులు 100 డయల్‌కు సమాచారం ఇవ్వగా ఘట్‌కేసర్ సీఐ అశోక్‌రెడ్డి, ఎస్‌ఐలు అశోక్, నాగార్జున్‌రెడ్డి, సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. మహేశ్‌తో పాటు నేరెడ్‌మెట్ వినాయక్‌నగర్‌కు చెందిన ఎండి.సమీర్ (17), కె.నయన్‌రాజ్ (14), కె.రోహిత్ (15), సయ్యద్ జాఫర్ (22)లు క్వారీ గుంత వద్దకు ఈతకు వచ్చినట్లు సీఐ తెలిపారు. మధ్యాహ్నం 2:30 గంటలకు మహేశ్ నీటిలో గల్లంతైనట్లు అతని స్నేహితులు చెప్పడంతో ఘట్‌కేసర్ పోలీసులు ఫైర్‌సర్వీస్ సిబ్బంది, డిఆర్ఎఫ్, జిహెచ్ఎంసీ టీమ్‌ను ఘటనా స్థలానికి రప్పించి గల్లంతైన మహేశ్ కోసం నీటిలో గాలింపు చేపట్టారు. రాత్రి వరకు డిఆర్ఎఫ్ బృందం క్వారీగుంత నీటిలో గాలింపు చర్యలు చేపట్టినప్పటికి మహేశ్ ఆచూకి లభించకపోవడంతో తిరిగి సోమవారం ఉదయం గాలింపు జరుపనున్నట్లు తెలిపారు. మహేశ్ గల్లంతుపై అతని నలుగురి స్నేహితులను అదుపులోకి తీసుకొని పోలీసులు ప్రశ్నించారు. కాగా మహేశ్ కిరాణ దుకాణం నిర్వహించేవాడని ఈత రాకపోవడంతో నీటిలో మునిగిపోయినట్లు తెలిపారు. ఈ మేరకు యువకుడు మహేశ్ మిస్సింగ్‌పై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఘట్‌కేసర్ సీఐ అశోక్‌రెడ్డి తెలిపారు.

## డెలివరీ బాయ్‌పైకి దూసుకువచ్చిన 'డాబర్‌మెన్'

### దాంతో మూడో అంతస్తు నుంచి దూకాడు!

**హైదరాబాద్ (శేరిలింగంపల్లి), మే 21, ప్రభాతవార్త :** కుక్కలు మళ్లీ రెచ్చిపోతున్నాయి. పలు ప్రాంతాలలో కుక్కల దాడులతో జనం బెంబేలెత్తుతున్నారు. తాజాగా హైదరాబాద్ మణికొండలోని పంచవటి కాలనీలో దారుణం చోటుచేసుకుంది. డెలివరీ బాయ్‌పైకి పెంపుడు కుక్క దూసుకురావడంతో భయంతో మూడవ అంతస్తు నుంచి దూకేశాడు. దీంతో డెలివరీ బాయ్‌కు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే అతన్ని చికిత్సనిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటన రాయదుర్గం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పంచవటికాలనీలో సరుకులు డెలివరీ చేసేందుకు డెలివరీ బాయ్ మూడో అంతస్తుఎక్కగా, ఫ్లాట్‌లో ఉన్న డాబర్‌మెన్ జాతికి చెందిన కుక్క అకస్మాత్తుగా డెలివరీబాయ్‌పైకి కరిచేందుకు దూసుకువచ్చింది. దీంతో డెలివరీ బాయ్ భవనం మూడో అంతస్తు నుంచి కిందికి దూకాడని స్థానికులు తెలిపారు. అమెజాన్ డెలివరీ బాయ్ ఒక పరుపు ఆర్డర్ తీసుకుని డెలివరీకి వచ్చాడని, ఆ సమయంలో డోర్ తెరిచి ఉంచటంతో ఒక్కసారిగా డాబర్ మెన్ డాగ్ దూసుకొచ్చిందని, దీంతో భయంతో మూడో ఫ్లోర్ నుంచి దూకినట్లు తెలిపారు. ఈ ఘటన హైదరాబాద్ నగరంలో కలకలం రేపింది. అంతకుముందు కూడా ఈలాంటి ఘటనలు జరిగిన సందర్భాలు ఉన్నాయి. అయితే ఫ్లాట్లలో ఉన్న పెంపుడు కుక్కలు ఉన్న వారు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని పదేపదే సూచిస్తున్నప్పటికి యజమానులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటంతో ఈలాంటి సంఘటనలు జరుగుతున్నాయని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

## ఎన్‌టిఆర్ శత జయంతి వేడుకలు విజయవంతం కావాలి

### బిజెపి నాయకురాలు విజయశాంతి

**హైదరాబాద్, మే 21, ప్రభాతవార్త:** ఎన్‌టిఆర్ 100 సంవత్సరాల వేడుక సందర్భంగా విజయవంతం కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని బిజెపి నేత విజయశాంతి తెలిపారు. ఈ శతాబ్ది ఉత్సవాలకు తనను ఆహ్వానించిన వారందరికి మన: పూర్వక కృతజ్ఞతులు తెలియజేస్తున్నట్లు ఫేస్‌బుక్‌లో పోస్టు చేశారు. నన్ను ఎంతో గౌరవించి అమ్మా అని ఆదరాభిమానాలతో పిలుస్తూ, సమాజంపై కళాకారుల బాధ్యతను ప్రజాప్రయోజిత చిత్రాలతో మరింత ఉన్నత స్థాయిలో మీరు నిలబెట్టగలరని ఆశీర్వదిస్తూ అభినందించిన కళ సమాజం కోసం, పేదవారి ప్రయోజనం కోసం అని ఎన్‌టిఆర్ చెప్పిన, స్ఫూర్తినిచ్చిన ఆ భావం. ఎమ్జీఆర్, ఎన్‌టిఆర్ వంటి ఎందరో సినిమా నుంచి వచ్చిన నేతలు, భవిష్యత్తు తరాలకు నిజాయితీతో నేర్పిన విధానాలు, తప్పనిసరిగా సినిమా కళాకారులం నిత్యసత్యాలుగా నమ్మి తీరుతాం అన్నారు. మీరు నేర్పిన విలువల ప్రయోజనాలు నిలచే విధంగా ఎప్పటికీ, అంతేకాకుండా తెలుగు తల్లికి పుత్రశోకం, హితులారా ఇక సెలవు మహానేత కన్నుమూత అన్న రామన్న ఇక సెలవన్న, వంటి 1996 జనవరి 19 నాటి దినపత్రికల ప్రధాన శీర్షికలను మీ అభిమానులు, తెలుగు ప్రజలందరూ భావోద్వేగభరింతంగా ఇప్పటికీ గుర్తుగానే ఉంచుకుంటున్నారు. ఎప్పటికీ ఉంచుకుంటారని విజయశాంతి అన్నారు.

# యుగపురుషుడు ఎన్టీఆర్

## తన చిన్ననాటి జ్ఞాపకాలన్నీ నెల్లూరులోనే..

**నెల్లూరు మే 21 ప్రభాతవార్త-వైద్యం:** సినిరంగంలోనూ, రాజకీయం రంగంలోనూ తనదైన ముద్ర వేసుకుని కోట్లాది అభిమానులను సొంతం చేసుకున్న యుగపురుషుడు నందమూరి.తారకరామారావని తెలుగుదేశం పార్టీ మాజీ స్పీకర్ ప్రతిభాభారతి కొనియాడారు. ఆదివారం నగరంలోని రామ్మూర్తినగర్‌లో ఉన్న మహేశ్వరి పరమేశ్వరి కళ్యాణమండపంలో తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటు అధ్యక్షుడు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ షేక్.అబ్దుల్‌అజీజ్, రాష్ట్ర ఎన్టీఆర్ అభిమాన సంఘ నాయకుడు, మాజీ మంత్రి తాళ్ళపాక.రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలకు ప్రత్యేక అతిధిగా ప్రతిభాభారతి పాల్గొని మాట్లాడుతూ సోమిరెడ్డి.చంద్రమోహన్‌రెడ్డి ఈ ఉత్సవాలకు పిలవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. గతంలో తన చిన్నప్పుడు నాతండ్రి అదనపు జడ్జిగా, తరువాత జిల్లా జడ్జిగా అప్పుడు మీ స్వగ్రామం ఏది అని ఏవరైనా తనను అడిగితే నాది నెల్లూరు అని చెప్పేదానన్నారు. ఈ జిల్లా వారు, నెల్లూరు వారు ఎంతో ప్రేమాభినామాలు చూపిస్తారన్నారు. స్వతహాగా తమ సొంత ఊరు శ్రీకాకుళం జిల్లాలోని కావలి అని, అక్కడికి ఎప్పుడైనా మానాన్న మమ్మల్ని తీసుకువెళ్ళేటప్పుడు మీ ఊరు ఏదంటే నెల్లూరు అని చెప్పేదానన్నారు. నా చదువు ఇక్కడ సెంట్ జోసఫ్‌లో జరిగిందని, మేము ఆనాడు ఉన్న వెంకటగిరి రాజాగారి బంగ్లాలో ఉండేవారమని అనాటి చిన్ననాటి జ్ఞాపకాలను ఆమె గుర్తుచేశారు. అనంతరం ప్రతిభా భారతి, సోమిరెడ్డిలు మాట్లాడుతూ 9నెలల్లో పార్టీ పెట్టి అధికారాన్ని చేజిక్కించుకున్న ఘనత ఎన్టీఆర్‌దే నన్నారు. ఆయన ఏర్పాటు చేసిన పార్టీకి తాము ఒక పార్టీ కార్యకర్త, ఎమ్మెల్యే, మంత్రులుగా రామారావు కేబినెట్‌లో పనిచేయడం ఆనందంగా ఉందన్నారు. కాంగ్రెస్ హయాంలో మహిళలకు ఎలాంటి కార్యక్రమాలు చేపట్టలేదని, అయితే అధికారంలోకి వచ్చిన ఎన్టీఆర్ మహిళలకు ప్రత్యేకంగా అనేక కార్యక్రమాలను చేపట్టి అందులో ప్రధానంగా ఆస్తిలో సమానహక్కు, రాజకీయాల్లో మహిళలకు రిజర్వేషన్ కల్పించిన ఘనుడు ఆయనేనన్నారు. ప్రతి ఒక్కరికి కూడు, గుడ్డ, ఇల్లు ఉండాలనే నినాదంతో రామారావు ఆనాడు రాష్ట్రవ్యాప్తంగా రెండున్నర లక్షల ఇళ్ళను నిర్మించాడని వారు పేర్కొన్నారు. రూ.2లకే కిలో బియ్యాన్ని అందచేసి చరిత్రను తిరిగరాసి పేద తెలుగుప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయాడన్నారు. వృద్ధులు, వితంతువులు, వ్యవసాయ రైతులకు పింఛన్లను అందచేశాడన్నారు. నిరుపేదలైన బీసీ, ఎస్సీ, ఎస్టీల కోసం రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేసి ఎంతోమంది పేదలకు చదువు అందించిన ఎన్టీఆర్ శతజయంతిని జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. పేదలకు జనతా వస్త్రాలను సైతం అందచేశారని వారు తెలిపారు. మహిళల కోసం పది ఎకరాల్లో మహిళా ప్రాంగణాలను ఏర్పాడు ఉద్యోగాలు ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వారికి నీడనిచ్చారన్నారు. గతంలో తెలుగువాళ్ళని మదరాసీలు పిలువబడే వారని, ఎన్టీఆర్ అధికారంలోకి రావడంతోనే తెలుగువారికి ప్రత్యేక గుర్తింపు తీసుకురావడమే కాకుండా దేశం నలుమూలల తెలుగువారి కీర్తిని ఎగురవేసిన ఘనుడన్నారు. చంద్రబాబునాయుడు అధికారంలోని వచ్చిన తరువాత ఆ తెలుగువారి కీర్తిని ప్రపంచవ్యాప్తంగా చెప్పారని వివరించారు. గత కాంగ్రెస్ హయాంలో ముస్లింలకు ప్రత్యేకంగా పాఠశాలలు లేవని ఎన్టీఆర్‌తో ఎన్ఎండి.ఫరూక్ మాట్లాడి వారికి కూడా రెసిడెన్షియల్ స్కూల్స్‌ను పెట్టారన్నారు. ముస్లింల సంక్షేమం కోసం మాండలిక రాజ్యాంగాన్ని తీసుకొచ్చి వాటి బిల్లులను సైతం పాస్ చేశారన్నారు. రాష్ట్రంలో ఏవర్గం వారైనా అభ్యున్నతిలోకి రావాలంటే ప్రస్తుతం చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని అందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.



ఆదివారం నెల్లూరులో ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలను ప్రారంభిస్తున్న అభిమానులు, నాయకులు

## ఎపిలో టిడిపి, వైఎస్సార్సీలకు ప్రత్యామ్నాయం బిఆర్ఎస్సే

### 31మంది ఎంపిలు ఉండి కేంద్రం నుంచి ఏంసాధించింది?: బిఆర్ఎస్ ఎపి అధ్యక్షుడు డాక్టర్ తోట చంద్రశేఖర్

**గుంటూరు ప్రతినిధి, మే 21, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌లో వైసీపీ,టిడిపిలకు బిఆర్ఎస్సే ప్రత్యామ్నాయమని భారత రాష్ట్ర సమితి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ తోట చంద్రశేఖర్ అన్నారు.ఆంధ్ర ప్రజలను ఆరెండు పార్టీలు మోసగించాయని తోట చంద్రశేఖర్ విమర్శించారు. ఆదివారం గుంటూరు నగరంలోని ఆటోనగర్ ప్రాంతంలో నూతనంగా ఏర్పాటుచేసిన బిఆర్ఎస్ రాష్ట్ర కార్యాలయాన్ని డాక్టర్ తోట ప్రారంభించారు.పార్టీ జెండాను ఆవిష్కరించారు.పార్టీ కార్యాలయంలో పూజలు చేశారు. అనంతరం తోట మాట్లాడుతూ టిడిపి,వైసీపీ పార్టీలు రాష్ట్రాన్ని అధోగతి పాలు చేస్తున్నాయని ఆందోళన వ్యక్తంచేశారు. టిడిపి వైఫల్యాలతో విసుగెత్తిన ప్రజలకు మీరే ప్రత్యామ్నాయం లేక వైఎస్సార్సీకి ఓటు వేశారన్నారు.అభివృద్ధి శూన్యం,అప్పులు ఘనం అన్న చందంగా ఏపి పరిస్థితి దయనీయంగా మారిందని వాపోయారు.ఆకాల వర్షాలతో అతలాకుతలమైన రైతాంగానికి ప్రభుత్వం సాయమందించలేదని ఆవేదన వ్యక్తంచేశారు.31మంది ఎంపీలు ఉన్నప్పటికీ వైకాపా ప్రత్యేక హోదాపై కేంద్రాన్ని నిలదీసిన దాఖలాలు లేవన్నారు.విశాఖ ఉక్కు ప్రైవేటు పరం చేస్తుంటే 31మంది ఎంపిలు ఉండి ఏం మాట్లాడటం లేదన్నారు.మోదీ అంటే జగన్‌కు కేసుల భయమని, చంద్రబాబు మోడీతో పొత్తుకు ప్రయత్నాలు చేస్తున్నారని,కానీ సీఎం కేసిఆర్ మాత్రమే మోడీని ధీటుగా ఎదుర్కొంటున్నారని ఆయన్ను నిలదీసే సత్తా కేసిఆర్‌కు ఉందన్నారు.కేసీఆర్‌కు ఒక్క తెలంగాణ ,ఏపి,మహారాష్ట్రలకే కాదని దేశం మొత్తానికి నాయకత్వం వహిస్తారన్నారు. ఏపికి బిఆర్ఎస్ తరుపు ఏపికి చెందినవారే సీఎం అవుతారనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు.ప్రైవేటు పరం చేస్తున్న ప్రభుత్వ రంగ సంస్థలను కేసిఆర్ ప్రధాని కాగానే వాటిని తిరిగి వెనక్కి తీసుకుంటామని బహిరంగంగా ప్రకటించారని ఆయన గుర్తుచేశారు.దేశానికి నాయకత్వం వహించే సత్తా కేసిఆర్‌కు ఉందన్నారు.ఏపికి ప్రత్యేకహోదా విషయం ఏమైందని వైకాపాను ప్రశ్నించారు. విభజన చట్టంలో పేర్కొన్న అంశాలు ఏమయ్యాయని నిలదీశారు.

తెలంగాణలో రైతులకోసం ప్రవేశపెట్టిన రైతు భీమా,రైతు బంధు పథకాలు దేశవ్యాప్తంగా రైతుల ఆదరణను పొందాయి.ఒక్క గుంట భూమి ఉన్న రైతు సైతం మరణించిన వారంలో ఆ రైతు నామిని ఏకౌంట్‌లో రూ.5లక్షలు జమ అవుతాయి.దేశంలోనే సీనియర్ నేతగా చెప్పుకునే చంద్రబాబుకు ఏనాడైనా ఇలాంటి ఆలోచన తట్టిందా? ఒక కుటుంబంలో ఆ కుటుంబ పెద్ద మరణిస్తే ఎంత ఇబ్బందులు ఉంటాయో తెలుసు కాబట్టి కేసీఆర్ రైతు భీమా అమలు చేస్తున్నారు.రూ.5లక్షల ఆ కుటుంబానికి తక్షణ ఉపశమనంగా ఉంటాయి.సీఎం కేసిఆర్ నాయకత్వంలో తెలంగాణ మోడల్ అభివృద్ధిని ఏపి ప్రజలు కోరుకుంటున్నారు.

బిఆర్ఎస్ రాకతో టిడిపి,వైసీపీ రెండు పార్టీలకు ప్రజలు బుద్ది చెప్పడానికి సిద్దంగా ఉన్నారు.తెలంగాణ ప్రజల అనుభవంలో ఉన్న పథకాలను ఇప్పటికే దేశవ్యాప_ంగా అమలు చేస్తామని బిఆర్ఎస్ జాతీయ అధ్యక్షుడు, తెలంగాణ సీఎం కేసిఆర్ ప్రకటించారన్నారు. జిఎస్‌డిపి, తలసరి ఆదాయంలో దేశంలో తెలంగాణ ముందుందన్నారు.కానీ ఏపిమాత్రం ఎక్కడో ఉందన్నారు.

అన్ని కులాలు,అన్ని మతాలకు,అన్ని వర్గాల సంక్షేమాన్ని దృష్టిలోపెట్టుకొని కేసీఆర్ పథకాలు రూపొందించారు.



ఆదివారం గుంటూరు ఆటోనగర్‌లో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న తోట చంద్రశేఖర్

వాటిని అమలు చేసి తీరుతారు.ఈ నేపధ్యంలో విజ్ఞులైన ఏపి ప్రజలు అన్ని విధాలుగా ఆలోచించి మీకు మేలు చేసే బిఆర్ఎస్ పార్టీని ఎన్నుకోవాలని,ఆదరించాలని బిఆర్ఎస్ నూతన కార్యాలయం ప్రారంభం సందర్భంగా కోరుతున్నాను, విజ్ఞప్తి చేస్తున్నాను రానున్న కాలంలో బిఆర్ఎస్ ఏపి రాజకీయాల్లో కీలకపాత్ర పోషించనుందని స్పష్టంచేశారు. తెలంగాణ రాష్ట్ర 1956వరకు ప్రత్యేక రాష్ట్రంగా ఉందని,ఆ తర్వాత ఆంధ్ర,తెలంగాణలు కలిశాయని,ఆ యధాతధ స్థితి ప్రస్తుతం ఉందని,ఇందులో విడిపోవడం ఏమిలేదన్నారు.గతంలో హైదరాబాద్ రాష్ట్రంగా ఉండేదని,1948కి ముందు ప్రత్యేకదేశంగా ఉండేదని,అప్పుడు ధనిక దేశంగా ఉండేదన్నారు. హైదరాబాద్‌ను అంతర్జాతీయ నగరంగా రూపొందించడంలో కేసిఆర్,కేటిఆర్‌లు ఎంతో కృషిచేస్తున్నారని,కానీ ఏపిలో ఒక్క నగరం కూడా అభివృద్ధి చేయడం లేదన్నారు.ఏపికి సమర్థ నాయకత్వం లేకపోవడం వల్లనే అనేక సమస్యలు రాజ్యమేలుతున్నాయని ఆయన తెలిపారు.పార్టీలో చేరికలు పార్టీ రాష్ట్ర కార్యాలయం ప్రారంభం సందర్భంగా వివిధ పార్టీలకు చెందిన నాయకులు, యువకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## కర్ణాటక ఎన్నికలు మతతత్వ శక్తులకు గుణపాఠం

### తెలంగాణ ప్రజల పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు జస్టిస్ చంద్రకుమార్




సమావేశంలో మాట్లాడుతున్న జస్టిస్ చంద్రకుమార్ తదితరులు

**హైదరాబాద్, మే 21, ప్రభాతవార్త:** కర్ణాటక ఎన్నికలు మతతత్వ శక్తులకు పెద్దగుణపాఠం చెప్పాయని మాజీ న్యాయమూర్తి తెలంగాణ ప్రజల పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు జస్టిస్ చంద్రకుమార్ అన్నారు. ఈమేరకు ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో "కర్ణాటక ఎన్నికలు -పాఠాలు " అనే అంశంపై రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. దీనికి మాజీ ఐఏఎస్ అకునూరి మురళి, కాంగ్రెస్‌నేత కల్వకుంట్ల రమ్యారావుతోపాటు వివిధ పార్టీలు ,సంఘాల నాయకులు హాజరయ్యారు. ఈసందర్భంగా చంద్రకుమార్‌మాట్లాడుతూ మతతత్వం పేరుతో విద్వేశాన్ని రెచ్చగొడుతూ ఇతర మతస్తులను సమాజంలో తీవ్ర అశాంతి అభద్రత రెచ్చగొట్టి , పాలన కొనసాగించాలనే బిజెపి విధానాలను కర్ణాటక ఎన్నికలు పాతిపెట్టాయన్నారు. దేశంలో మోదీ ఆధ్వర్యంలోని బిజెపి ప్రభుత్వం బడాపెట్టుబడిదారులకు కొమ్ము కాస్తూ సామాన్యులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. మాజీ ఐఎస్ అకునూరి మురళి మాట్లాడుతూ కర్ణాటక ప్రజలు బిజెపికి ఎలాంటి బుద్దిచెప్పారో ..తెలంగాణలోనూ బిజెపికి, తెలంగాణ ప్రజలకు అన్ని విధాల వ్యతిరేకంగా మారిన బిఆర్ఎస్ ప్రభుత్వానికి కూడా అలాంటి బుద్దే చెప్పాలన్నారు. అవినీతిలో ఇటుబిఆర్ఎస్,అటు బిజెపి ఇద్దరూ పోటీపడుతున్నాయని పెట్టుబడీ దారులను బడా బాబులుగా మార్చే ప్రయత్నం చేస్తున్నాయన్నారు. కావున తెలంగాణ ప్రజలు బిఆర్ఎస్,బిజెపిలను ఓడించేందుకు సిద్ధ కావాలని మురళి పిలుపునిచ్చారు.

## తెలంగాణలో నేడు కానిస్టేబుల్ తత్సమాన పోస్టుల తుదిరాత పరీక్ష కీ విడుదల

**హైదరాబాద్, మే 21, ప్రభాతవార్త:** పోలీసు శాఖలో జరుగుతున్న కొలువుల భర్తీలో భాగంగా గత ఏప్రిల్ నెలలో జరిగిన సివిల్ ఇతర విభాగాలకు సంబంధించిన కాని స్టేబుల్ తత్సమాన పోస్టులు, డ్రైవర్లు, మెకానిక్‌లు, రవాణా విభాగంలో కానిస్టేబుళ్లు, అబ్కారీ శాఖలో డ్రైవర్ కం ఆపరేటర్ల తుది రాత పరీక్షలకు సంబంధించిన ప్రాథ మిక కీ సోమవారం విడుదల కానుంది. ఈ మేరకు పోలీసు నియామక మండలి ఆదివారం ఒక ప్రకటన విడుదల చేసింది. కాగా కీలో వున్న సమాచారం సోమవారం నుంచి పోలీసు శాఖ వెబ్‌సైట్‌లో అందుబాటులో వుంటుందని నియామక మండలి తెలిపింది. కీలో ఏదైనా అభ్యంతరాలు వుంటే ఈ నెల 24వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు తెలపాలని మండలి కోరింది. తెలంగాణ పోలీసు శాఖలో 15,644 కానిస్టేబుళ్ల పోస్టులు, రవాణా శాఖలో 63, అబ్కారీ శాఖలో 614 కానిస్టేబుల్ పో స్టులకు భర్తీలు జరగడం తెలిసిందే. ఇందుకు సంబంధించి గత ఏప్రిల్ నెలలో రెండు దఫాలుగా తుదిరాత పరీక్షలు నిర్వహించగా 60 శాతానికి పైగా అభ్యర్థులు అర్హత సాధించారు.

## నేడు తెలంగాణ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సమావేశం

**హైదరాబాద్, మే 21, ప్రభాతవార్త:** బిజెపి రాష్ట్ర కార్యవర్గ సమావేశం సోమవారం జరగనుంది. పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ అధ్యక్షతన జరగనుంది. ఈ సమావేశానికి రాష్ట్ర ఇంచార్జ్ శిప్రకాష్, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, పార్లమెంటరీ బోర్డు సభ్యులు, రాజ్యసభ సభ్యులు డా.లక్ష్మణ్, జాతీయ ఉపాధ్యక్షులు డికె అరుణ, రాష్ట్ర ఇంచార్జ్‌లు తరుణ్‌చుగ్, సునీల్ బన్సాల్, సహ ఇంచార్జ్ అరవింద్‌మీనన్‌లు పాల్గొన్నారు. వీరితో పాటు జాతీయ నాయకులు, కార్యవర్గ సభ్యులు, పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు, మాజీ పార్లమెంటు సభ్యులు, మాజీ శాసనసభ్యులు, జిల్లా అధ్యక్షులు, ఇంచార్జ్‌లు పాల్గొంటారు. ఈనెల 23, 24 తేదీలలో జిల్లా కార్యవర్గ సమావేశాలు, 25,26 తేదీలలో మండల కార్యవర్గ సమావేశాలు జరగనున్నాయి.

## ఆదివాసీ ప్రాంతాల్లోని పోరాటాన్ని అణచివేస్తోన్న కేంద్రం : ప్రొ. హరగోపాల్




**హైదరాబాద్ (చిక్కడపల్లి), మే 21, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం ఆదివాసీ ప్రాంతాలలో జరుగుతున్న పోరాటాన్ని దుర్మార్గంగా అణచివేస్తోందని ప్రొఫెసర్ హరగోపాల్ ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో దండకారణ్యం శత్రుదేశమా? ఆదివాసులపై వైమానిక దాడులు ఎందుకు చేస్తున్నారు అంశంపై చర్చా కార్యక్రమం జరిగింది. ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతఊూ ఆదివాసీ సమాజంలో ఉన్న విలువలు కార్పొరేట్ సమాజానికి రుచించవని, వనరుల దోపిడీ కోసం సైన్యాన్ని ఈ దేశ ప్రజలపై యుద్ధానికి ప్రభుత్వం బలవంతంగా పంపుతోందని, అదివాసులు చేస్తున్న పోరాటం వాళ్ల కోసం మాత్రమే కాదని, ఈ దేశ వనరుల విధ్వంసం కాకుండా ఉండటానికి పోరాడుతున్నారని అన్నారు. బిజెపి ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తే మను సంస్కృతి ఆధారంగా ఉన్న రాజ్యాంగాన్ని తీసుకురావాలని అనుకుంటోందని అన్నారు. ప్రొఫెసర్ సమ్మున్నత మాట్లాడుతూ ఆదివాసీలపై జరుగుతున్న దాడులను ఆపడానికి ఏమి చేస్తే బాగుంటుందన్నది ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. దీనికి అనుగుణమైన కార్యక్రమాన్ని రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు. 'రాజ్యాంగంలోని వైరుధ్యాలు- ఆదివాసులు అంశంపై జరిగిన సభలో అల్లం నారాయణ, పాశం యాదగిరి, ప్రొఫెసర్ సూరేపల్లి సుజాత, ప్రొఫెసర్ విశ్వేశ్వరరావు, ప్రొఫెసర్ అన్వర్ ఖాన్, జహీర్ ఆలీఖాన్, సీతక్క, కె.రామచంద్రమూర్తి, నారాయణరావు, విప్లవ్ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 'ఇక ఆకాశ యుద్ధం' పేరుతో ప్రచురించిన పుస్తకాన్ని ప్రొఫెసర్ హరగోపాల్ ఆవిష్కరించారు.

## క్షణికావేశంలో దారుణాలు.. పది రోజుల వ్యవధిలో ఐదు హత్యలు

### భార్యలను అన్యాయంగా చంపేసిన భర్తలు.. మూడు ఘటనల్లో భర్తలు కూడా ఆత్మహత్య

**హైదరాబాద్, మే 21, ప్రభాతవార్త:** జంట నగరాలు, శివార్లలో పది రోజుల వ్యవధిలో ఐదుగురు మహిళలు దారుణ హత్యకు గురయ్యారు. ఈ ఐదు ఘటనల్లో భర్తలే నిందితులు కావడం గమనార్హం. ఇందులో మూడు ఘటనలో భర్తలు కూడా ఆత్మహత్య చేసుకోవడంతో వారి పిల్లలు అనాథలయ్యారు. క్షణికావేశంలో జరిగిన ఈ దారుణాలు ఆయా కుటుంబాల్లో తీరని విషాదాన్ని నింపాయి. ఇందులో ఈ నెల 12వ తేదీన మొదట వనస్థలిపురంలో గల గౌతమి నగర్‌లో ఎస్‌పిఎఫ్ కానిస్టేబుల్ రాజ్‌కు మార్ తన భార్యను గొంతుకోసి హత్య చేశాడు. మరో మహిళతో రాజ్‌కుమార్ అక్రమ సంబంధం కలిగివున్న విషయాన్ని అతని భార్య నిలదీయగా అందుకు అతను ఆగ్ర హించడంతో పాటు విడాకులు ఇవ్వాలని కోరాడు. ఇందుకు అతని భార్య నిరాకరించడంతో కోపంతో భార్యను కత్తితో గొంతుకోసి చంపేశాడు. ఈ సందర్భంగా అడ్డువచ్చి న కుమారుడిని కూడా రాజ్‌కుమార్ హత్య చేసేందుకు యత్నించగా ఆ బాలుడు పారిపోయి ప్రాణాలు దక్కించుకున్నాడు. దీని తరువాత ఈ నెల 15వ తేదీన మద్యం మత్తులో వున్న సాదిక్ అలీ అనే వ్యక్తి తన భార్య మున్నీ బేగంను బండరాయితో తలపై మోది దారుణంగా చంపేశాడు. కూలీ పనులు చేసుకుంటూ రాత్రి వేళల్లో ఫ్లై ఓవర్ కింద నివసించే వీరి మధ్య చిన్నపాటి విషయంలో గొడవ జరగగా భర్త సాదిక్ మద్యం మత్తులో క్షణికావేశంలో దారుణానికి పాల్పడ్డాడు. కాగా ఈ నెల 16వ తేదీన ఎస్ఆర్ నగర్‌లో మద్యం మత్తులో వున్న జనార్ధన్ తన భార్యను తలపై ఇనుపరాడ్డుతో కొట్టి చంపేసి, ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దీని తరు వాత ఈ నెల 16వ తేదీనే రంగారెడ్డి జిల్లా కొందుర్గులో యాదయ్య అనే వ్యక్తి తన భార్య కవితకు కరెంట్ షాక్ ఇచ్చి ప్రాణాలు తీశాడు. దీనిని ప్రమాదంగా చిత్రీకరిం చేందుకు అతను ప్రయత్నించగా పోలీసులు గట్టిగా విచారించేసరికి నిజం ఒప్పుకున్నాడు. ఇక తాజాగా శనివారం నాడు శంకర్‌పల్లి జన్వాడలో ఆర్ఎంపి డాక్టర్ నాగరా జు తన భార్య సుధను కొబ్బరి బోండాం నరికే కత్తితో గొంతుకోసి చంపేశాడు. అనంతరం తాను కూడా పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. భార్యను హ త్య చేశాక తన ఇద్దరు కుమారులైన పసిబాలలను కత్తితో నరికి చంపేందుకు యత్నించగా వారు పారిపోవడంతో ప్రాణాలు దక్కించుకున్నారు.

# ఓటమితో ముగిసిన సన్‌రైజర్స్ జర్నీ

## ముంబయి ప్లే ఆఫ్స్ ఆశలు సేఫ్

### 8 వికెట్ల తేడాతో ముంబయి ఇండియన్స్ విక్టరీ




**ముంబయి:** ఐపిఎల్ 2023 సీజన్‌లో ముంబయి ఇండియన్స్‌తోజరిగిన మ్యాచ్‌లో ఓటమితో సన్‌రైజర్స్ ఇక సీజన్‌నుంచి నిష్క్రమిస్తోంది. ఛేదనలో ముంబయిజట్టు 201 పరుగులుచేసి విక్టరీ నమోదుచేసింది. పాయింట్ల పట్టికలో చివరిలోనే సన్‌రైజర్స్ నిలిచింది. ముంబయిలోని వాంఖడే స్టేడియం వేదికగా జరిగిన మ్యాచ్‌లోసన్‌రైజర్స్ హైదరాబాద్ నిర్దేశించిన 201 పరుగుల లక్ష్యాన్ని కామెరూన్‌గ్రేన్ 100 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచి జట్టు విజయానికి కీలకం అయ్యాడు. రెండు వికెట్లనష్టానికి 18 ఓవర్లలోనే ముంబయి ఇండియన్స్ లక్ష్యం ఛేదించింది. దాంతో సీజన్‌లో ఎనిమిదోసారి గెలిచి ప్లే ఆఫ్స్ ఆశలు సజీవంగా ఉంచుకోగలిగింది. లక్ష్యఛేదనలో ముంబయికి మంచి ఆరంభం లేదు. ఓపెనర్ ఇషాన్‌కిషన్ 14 పరుగులకే ఔట్ అయ్యాడు. మూడో నంబర్‌లో వచ్చిన కామెరూన్‌గ్రీన్ సంచలన ఇన్నింగ్స్ ఆడాడు. గ్రీన్ దూకుడుగా ఆడటంతో మరో ఎండ్‌లోని రోహిత్‌శర్మ 56 పరుగులుచేసి ధీమాగా హిట్టింగ్‌చేసాడు. ఇద్దరు రెండో వికెట్‌కి 128 పరుగులు భాగస్వామ్యం తెచ్చారు. క్రీజులో ఉన్నంతసేపూ ముంబయి టీమ్ ఓవర్‌కి కనీసం పదినుంచి 11 పరుగులు రాబట్టింది. టీమ్ స్కోరు 148 వద్ద రోహిత్ ఔట్ కాగా అనంతరం వచ్చిన సూర్యకుమార్‌యాదవ్ 25పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. ఆ తర్వాత కామెరూన్‌గ్రీన్ సెంచరీతో గెలుపు లాంఛనాన్ని మరో 12 బంతులు మిగిలి ఉండగానే పూర్తిచేసాడు.అంతకుముందు సన్‌రైజర్స్ హైదరాబాద్ టీమ్ ఓపెనర్లు మయాంక్ అగర్వాల్ 83 పరుగులుచేసాడు. వివ్రాంత్‌శర్మ 69 పరుగులుచేసి అర్ధసెంచరీలతో అందుకున్నాడు. దాంతో టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్‌చేసిన హైదరాబాద్ ఐదు వికెట్లనష్టానికి 200 పరుగులుచేసింది. ముంబయి టీమ్ బౌలర్లలో ఆకాశ్ నాలుగువికెట్లు తీస్తే క్రిస్ జోర్డాన్‌కి ఒక వికెట్ దక్కింది.



# వైఫల్యాలనుంచే అనుభవాల పాఠాలు!

## వచ్చే సీజన్‌కు సన్‌రైజర్స్‌లో భారీ మార్పులు?

**హైదరాబాద్:** ఐపిఎల్ 2023 సీజన్‌లో సన్‌రైజర్స్ అత్యంత దారుణంగా దెబ్బతిన్నది. 14 మ్యాచ్‌ల్లో 4 విజయాలుమాత్రమే నమోదుచేసి పాయింట్ల పట్టికలో చివరిస్థానంలో నిలిచింది. గత ఏడాది అయితే 14 మ్యాచ్‌ల్లో ఆరు గెలిచి ఎనిమిదోస్థానంలోనిలిచిన హైదరాబాద్ ఈసారి మరీ ఘోరంగా విఫలం అయింది. గతసీజన్‌లోనే జట్టు ఆటగాళ్లనుంచి కోచ్‌వరకూ అందరినీ మార్పులు చేసింది. కెప్టెన్ కేన్ విలియమ్సన్‌పైనే వేటువేసింది. ఇపుడు భారీ ధరకు అంటే 13.25 కోట్ల ధరకు కొన్న హ్యారీబ్రూక్, వంటి వారిని కొనుగోలుచేసి చేతులు కాల్చుకుంది. కెప్టెన్ ఎయిడెన్ మార్‌క్రమ్, రాహుల్‌త్రిపాఠి, గ్లెన్‌పిలిప్స్, ఉమ్రాన్ మాలిక్, నటరాజన్‌లు దారుణంగా విఫలం అయ్యారు. విదేశీ ప్లేయర్లతోపాటు భారత స్టార్ ఆటగాళ్లకూడా సన్‌రైజర్స్‌కొంపముంచారు. మూడు ఇన్నింగ్స్‌లో డకౌట్ అయిన హ్యారీబ్రూక్ ఆరు ఇన్నింగ్స్‌లో సింగిల్ డిజిట్‌కే పరిమితం అయ్యాడు. ఈ క్రమంలోనే హ్యారిబ్రూక్‌ను వచ్చే సీజన్‌కు వదిలేయక తప్పదు. ఆతడితోపాటే ఫజలక్ ఫరూకీ, గ్లెన్‌ఫిలిప్స్, అకీల హోస్సేన్, మార్కోజాన్సెన్, సన్వీర్‌సింగ్, సమర్థ్‌వ్యాస్, ఉపేంద్రసింగ్ యాదవ్‌లను కూడా రిలీజ్‌చేస్తుందని అంచనా. మయాంక్ అగర్వాల్‌కు సైతం వచ్చే సీజన్‌కు వదులుకోవచ్చని ఫ్యాన్స్ చెపుతున్నారు. ప్లేయర్లతోపాటు సపోర్టింగ్ స్టాఫ్‌ను కూడా మారుస్తారు. కోచింగ్ అనాలోచిత నిర్ణయాలే ఈ సారి మ్యాచ్‌వైఫల్యానికి కారణం అయిందని అంచనావేసారు. ప్రతి మ్యాచ్‌కు జట్టును మారుస్తూ ఆటగాళ్లలో ఆందోళన పెంచారన్న అపవాదు ఉంది. దీనితో వచ్చే సీజన్‌కు భారీ మార్పులతోనే ఆరెంజ్ ఆర్మీ సిద్ధం అవుతుందని అంచనా.

# తెలుగు సినిమాల్లో విలన్‌గా నటిస్తా!

## ఢిల్లీ కెప్టెన్ డేవిడ్ వార్నర్



న్యూఢిల్లీ: ఆస్ట్రేలియా క్రికెటర్ ఢిల్లీకేపిటల్స్ కెప్టెన్ డేవిడ్ వార్నర్‌కు తెలుగు సినిమాలంటే ఎంతో ఇష్టం. వార్నర్ చేసిన స్వాప్ విడియోలు అభిమానులను ఎంతో ఆకట్టుకున్నాయి. తగ్గేదేలే అంటూ వార్నర్‌చూపించిన పుష్పమేనరిజం అందరినీ కట్టిపడేసింది. బుట్టబొమ్మపాటకు తన భార్యతో కలిసి వార్నర్ వేసిన స్టెప్పులను ఫ్యాన్స్ ఇప్పటికీ మరిచిపోరు. సన్‌రైజర్స్‌కు దూరం అయినా వార్నర్‌మాత్రం ఇప్పటికీ తెలుగుసినిమాలకు తెలుగు ప్రజలకు దూరంకాలేదు. తనకు తెలుగు సినిమాల్లో నటించాలని ఉందని వార్నర్ చెప్పాడు. తనకు విలన్‌గా నటించాలని ఉందన్నాడు. మహేశ్‌బాబు, అల్లుఅర్జున్, రష్మిక మందన్నాతో కలిసి పనిచేయాలనేది నాకల. ఆమె అల్లుఅర్జున్‌తోకలిసి పుష్పలో నటించింది అని గౌరవ్‌కపూర్‌నిర్వహించిన బ్రేక్‌ఫాస్ట్ విత్ చాంపియన్స్ కార్యక్రమంలో వార్నర్ తన మనసులోని మాటచెప్పాడు. విలన్‌పాత్రలోనే చేయాలిన ఉందని, ఎందుకంటే అది నానేచర్ అని వర్నార్ అన్నాడు. కొవిడ్ లాక్‌డౌన్‌సమయంలో టిక్‌టాక్ విడియోలుచేసానన్నాడు. బాలివుడ్‌లోమూడు పాటలకే చేసాను. బాలివుడ్‌లో షీలాకీ జవాని, టాలివుడ్‌లో బుట్టబొమ్మ పాటకు చేసిన విడియోలకు మెగా రెస్పాన్స్ వచ్చిందన్నాడు. 2014లో సన్‌రైజర్స్ జట్టులో చేరిన డేవిడ్ వార్నర్ 2021 వరకూ ఫ్రాంచైజీతోపాటే నడిచాడు. 2016లో సన్‌రైజర్స్‌కు తొలి ఐపిఎల్ టైటిల్ అందించాడు. కానీ 2021 సీజన్ల ఫామ్‌లేకపోవడంతో ఇబ్బంది పడ్డాడు. ఆ సీజన్‌లోసన్‌రైజర్స్ యాజమాన్యం ఆతడిని కెప్టెన్సీనుంచి తప్పించడంతోపాటు తుదిజట్టునుంచి కూడా తప్పించింది. ఆ తర్వాత వేలానికి రిలీజ్‌చేస్తే 2022 సీజన్‌కుముందునిర్వహించిన వేలంలో ఢిల్లీకేపిటల్స్ వార్నర్‌ను కొనుగోలుచేసింది.

# ఐపిఎల్‌సీజన్‌లో ముగిసిన రాజస్థాన్ ప్రయాణం!



**జైపూర్:** ఐపిఎల్ 2023 సీజన్‌నుంచి రాజస్థాన్ రాయల్స్ ఎలిమినేట్ అయ్యింది. సన్‌రైజర్స్‌పై ముంబయి ఇండియన్స్ విక్టరీతో రాజస్థాన్ అధికారికంగా లీగ్‌నుంచి నిష్క్రమించింది. జట్టునుండా స్టార్‌ప్లేయర్లు, కెరీర్‌టాప్‌ఫామ్‌లో ఉన్న ఆటగాళ్లు ఉన్నా ఏం ప్రయోజనం లేకుండాపోయింది. ఫేవరేట్ జట్లలో ఒకటిగా ఉన్నా లీగ్‌మధ్యలో ఓటమి ఎదుర్కొని తగిన మూల్యం చెల్లించింది. యశస్విజైస్వాల్, జోస్ బట్లర్, హెట్మెయిర్, కెప్టెన్ సంజూశాంసన్, ట్రెంట్ బౌల్ట్, ఆశ్విన్ చాహల్, సందీప్‌శర్మ ఇలా జట్టులో ప్రతి ఒక్కరూ మ్యాచ్ విన్నర్లే. అయినా కొన్ని వ్యూహాత్మక తప్పిదాలతో హిట్‌కావాల్సిన జట్టు బోల్తాపడింది. రాజస్థాన్ విచారకరపరిస్థితుల్లో లీగ్‌నుంచి నిష్క్రమించడంతో ఆజట్టు ఫ్యాన్స్ తట్టుకోలేకపోతున్నారు. జైస్వాల్ 14 మ్యాచ్‌ల్లో 625 పరుగులుచేసాడు. చాహల్ 14 మ్యాచ్‌ల్లో 21 వికెట్లుతీసిన రికార్డులు ఉన్నాయి. సన్‌రైజర్స్ చేతిలో ముంబయి ఓడినా, గుజరాత్‌చేతిలో ఆర్సీబీ ఓడినా రాజస్థాన్‌కు ప్లే ఆఫ్స్ ఛాన్స్ ఉండేది. ఎస్‌ఆర్‌హెచ్‌పై ముంబయి గెలుపుతో ఆర్సీబీ మ్యాచ్‌వరకూ ఉత్కంఠగా ఎదురుచూడకుండా రాజస్థాన్ భవిష్యత్తు తేలిపోయింది. ఆ జట్టుప్రస్తుత సీజన్‌లో 14 మ్యాచ్‌లు ఆడి ఆరోస్థానంతోముగిచింది.

# చిన్నారి సెంటిమెంట్‌కు స్విగ్గీ ఫిదా

**చెన్నై:** ఐపిఎల్ జట్లు అన్నింటిలో చెన్నై సూపర్‌కింగ్‌కు ప్రత్యేకమైన ఫ్యాన్‌ఫోలోయింగ్ ఉంటుంది. భారత్‌కు రెండుప్రపంచకప్‌లు తెచ్చిన ధోనీ సారధిగా ఉన్న కారణం ఒకటైతే ఐపిఎల్‌లో నాలుగు టైటిళ్లు గెలిచిన జట్టుకు కెప్టెన్‌గా కొనసాగడం మరోటి. ఐపిఎల్ 2023లో ధోనీ చివరిసీజన్ అని ప్రచారంజరిగినా మరోసారి టైటిల్‌పై జట్టుకన్నేసిన సిఎస్‌కె ఇప్పటికే ప్లే ఆఫ్స్‌కు చేరింది. ఈక్రమంలోనే జట్టును అభిమానించే ఓ చిన్నారి గురించి నెట్టింట వైరల్ అయింది. భావనఅనే ఓ నెటిజన్ తన చిన్నారి మేనకోడలు గురించి ట్వీట్‌చేసారు. నా మేనకోడలు సిఎస్కేకు పెద్ద ఫ్యాన్.చెన్నై టీమ్‌కు మద్దతుగాప్రతిసారి మ్యాచ్‌సమయంలో తన ఆటబొమ్మల్లో పసుపురంగులో ఉన్నవాటిని పక్కనపెట్టి టివిలో మ్యాచ్‌చూస్తుంది.

తను అలాచేయడంవల్ల సిఎస్కే గెలుస్తుందని సెంటిమెంట్‌గా పీలవుతుందని ట్వీట్‌చేసారు. చిన్నారిగురించి ఆమెచేసిన ట్వీట్ నెట్టింట వైరల్ అయింది. అదిచైసిన ప్రముఖ ఫుడ్ డెలివరీ యాప్ స్విగ్గీకి చెందిన ఇన్‌స్టామార్ట్ సేవలసంస్థ చిన్నారికి గిఫ్ట్ పంపించింది. పసుపురంగులో ఉన్న ఆహారపదార్థాలను ఆచిన్నారికి బహుమతిగా పంపించినట్లు ట్వీట్‌చేసింది. ఈ ట్వీట్‌చూసిన నెటిజన్లు స్విగ్గీ ఇన్‌స్టామార్ట్ మిగిలిన జట్ల జెర్సీ రంగుల్లో ఉన్న ఉత్పత్తులుకూడా తమకు గిఫ్ట్‌లుగా పంపించాలని జోకులు పేల్చారు.



# ఈరోజు గుజరాతీఫుడ్.. తెలుగు అధికారభాష!

## ఆసక్తిరేకెత్తించిన అశ్విన్ ట్వీట్

**అహ్మదాబాద్:** టీమిండియా సీనియర్‌క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్‌సోషల్‌మీడియాలో చాలా యాక్టివ్. సందర్భానుసారం ట్వీట్లతో ఫ్యాన్స్‌కు జోష్ ఇస్తాడు. తాజాగా ఆతడు చేసిన ట్వీట్ వైరల్ అయింది. నిజానికి ఈసీజన్‌లో ఒక్క ప్లేఆఫ్స్ బెర్త్‌కోసం మూడు జట్లు పోటీలో ఉన్నాయి. తొలిమూడుస్థానాల్లో గుజరాత్, చెన్నై, లక్నోలు ఉంటే నాలుగోస్థానం ఎవరిదనేది తేలాల్సి ఉంది. ఆర్సీబీ14, ముంబయి 14 పాయింట్లు, రాజస్థాన్ 14 పాయింట్లతోపోటీపడినా రాజస్థాన్ నిష్క్రమించింది. రాజస్థాన్‌తన మ్యాచ్‌ల కోటా కూడా పోర్తిచేసుకుంది. ఆర్సీబీ మ్యాచ్‌కు వర్షం అడ్డంకిగా మారుతుండటంతో రాజస్థాన్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ తన సహచరులకోసం చేసిన ట్వీట్ నెట్టింట వైరల్ అయింది. ఇవాళ గుజరాత్ ఆహారం మనకందరికీ ఇష్టమైన ఫుడ్. తెలుగు మన జట్టు అధికారిక భాష కావాలని జట్టు సహచరులకు చెపుతునాన అంటూ టీమ్ సభ్యులతో దిగిన ఫోటోను అశ్విన్‌షేర్‌చేసాడు. దీనితో నెటిజన్లు కామెంట్లు వెల్లువలా పోస్టు చేసారు. జోరూట్‌ఫోటోను పెడుతూ ఆతడు కన్విన్స్‌అయిపోయాడన్నారు. మా సన్‌రైజర్స్ హైదరాబాద్ గురించి తెలిసినట్లు లేదు. కలలు కంటున్నారు. ఏదిఏమైనా సన్‌రైజర్స్‌కే మా సపోర్టు. అశ్విన్ టైమింగ్ అంటే నాకు చాలా ఇష్టం. బౌలింగ్, మన్కడింగ్, ట్వీటింగ్ ఇలా ఏదైనా సరే భావోద్వేగంతో చేస్తాడు. జైరాయల్స్. రాజస్థాన్ రాయల్స్ పూర్తిగాఎస్సార్‌హెచ్,జీటీలపై ఆశలు పెట్టుకున్నట్లుంది అంటూ పోస్టులు వైరల్‌చేసారు.



E-book today at www.marutisuzuki.com or visit your nearest Maruti Suzuki dealership. | Maruti Suzuki vehicles are now available under CSD & CPC* | For bulk order, mail at: nishant.vijayvergia@maruti.co.in.

**AUTHORISED DEALERS: CENTRAL ANDHRA: VISHNU CARS PVT. LTD.:** (NELLORE) CALL: 9100776888. **NOVELTY REDDY & REDDY:** (BHIMAWARAM) CALL: 9948814222. **MITHRA AUTO:** CALL: 8297174444. **SANTOSH:** CALL: 9209094999. **VARUN:** CALL: 9885260333. **BHARGAVI:** (NELLORE) CALL: 9848074447. **JAYALAKSHMI:** (GUNTUR) CALL: 7093522444, (ONGOLE) CALL: 9618599433. **REDDY & REDDY MOTORS:** (ELURU) CALL: 9133377574. **E-OUTLETS: VARUN:** (GUDIWADA) CALL: 9885260333, (JAGGIAHPET) CALL: 9885260333, (NUZVID) CALL: 9885260333. **MITHRA AUTO:** (MACHILIPATNAM) CALL: 8886063493. **JAYALAKSHMI:** (CHIRALA) CALL: 9100980063, (TENALI) CALL: 9100790152, (NARASARAOPET) CALL: 9959963538. **BHARGAVI:** (KAVALI) CALL: 7658923339, (GUDUR) CALL: 7658923339. **REDDY & REDDY:** (JANGAREDDY GUDAM) CALL: 9912911455, (TANUKU) CALL: 9553514455.

*Offer includes Consumer offer, Retail support, exchange bonus and ISL/ Corporate offer (wherever applicable) on Celerio (Petrol- all variants except AGS). *Terms and conditions apply. The terms and conditions are subject to change without any prior notice. Creative visualization. Accessories and features shown in the pictures may not be part of the standard equipment and may vary according to the variant. Images used are for illustration purposes only. Colors shown may vary from actual body colors due to printing on paper. Black Glass Shade on the vehicle is due to the lighting effect. ##As certified by Test Agency Under Rule 115 (G) of CMVR 1989. ^Claim supported by independent research agency-JATO Dynamics Limited and is applicable in the petrol category. For more details, please contact your nearest ARENA dealership. Offer may vary from variant to variant. Maruti Suzuki India Limited reserves the right to discontinue offers without notice. Above offer is valid till 31st May 2023.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14